# పుష్ప చింతామణి

## సకలార్థ సిద్ధికి పూజాపుష్పాలు



తెలుగు అనువాదం: డా|| కె. ప్రభాకర వర్ధన్

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

# పుష్ప చింతామణి

## సకలార్థసిద్ధికి పూజాపుష్పాలు

సంస్కృత మూలం

సంపాదకులు

డా॥ జయమంత మిశ్రా

తెలుగు అనువాదం

డా॥ కె. ప్రభాకర వర్ధన్

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

2003

**PUSHPA CHINTAMANI**

Efficacy of Flowers in Worship

Edited By
Dr. Jayamanta Misra

Telugu Translation by
Dr. K. Prabhakara Vardhan

© All Rights Reserved

T.T.D. Religious Publications Series No. 260

First Edition : 2003

Reprint : 2008

Copies : 5000

Published by
Sri K.V. Ramanachary, IAS
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 507.

Printed at
On behalf of T.T. Devasthanams
Printed at Keerthi Offset

# ముందుమాట

వైదిక ధర్మంలో దేవతార్చనయందు పుష్పాలు ప్రధాన స్థానాన్ని పొందాయి. అంతేకాక శుభాశుభ కార్యక్రమాలలోను పూలు ఉపయోగింపబడడం సర్వ సాధారణ విషయం. అందువల్లే పూలు లేని పూజ వ్యర్థం అని చెప్పబడింది. సౌకుమార్యం, సౌవర్ణ్యం, సౌగంధ్యం (సుకుమారం, సుగంధం, సువర్ణం) కలిగినటువంటి వస్తువు పుష్పం. ఈ గుణాలు కలిగిన అపురూప వస్తువు ప్రకృతిలో ఇంకొక్కటి కన్పించదు.

ప్రకృతిమాత ఏడాది పొడవునా మనకు ఎన్నెన్నో పుష్పాలను కానుకగా ప్రసాదిస్తూ ఉంది. మనం చేయవలసినది ప్రకృతి ఇచ్చిన పుష్పాలను ఓర్పుగా నేర్పుగా సేకరించడం వాటిని భగవంతునికి భక్తి ప్రపత్తులతో సమర్పించడం మాత్రమే. ఈ పుష్పాంజలితో భగవంతుడు సంతృప్తి చెందడమే కాక ఇష్టార్థాలను ప్రసాదిస్తాడు.

ఒక్కొక్క కుసుమం ఒక్కొక్క దేవునికి ప్రీతిపాత్రమయినది. కనుక ఆయా దేవతలకు నిర్దేశింపబడిన ఆయా పుష్పాలతోనే పూజ జరపాలని శాస్త్ర నిర్దేశం. భగవంతునకు పువ్వులతో, అర్చన చేసేముందు కొన్ని విషయాల్ని ఆకళింపు చేసుకొనవలసి వుంటుంది. ఏ పుష్పాలతో ఏ దేవుని పూజించాలి. ఏ దేవతకు ఏ పుష్పాలు సమర్పిస్తే బాగుంటుంది. ఏ దైవానికి ఏ పుష్పాలు సమర్పించగూడదు, అనే అంశాలని గమనించి అర్చనను నిర్వహించుకొన్నట్లయితే సులువుగా ఆ ఆరాధన ఫలప్రదమవుతుంది.

పరమశివునికి మారేడు దళాలు అంటే పరమప్రీతి. అలాగే విష్ణువు తులసీ ప్రియుడు. కాని ప్రమథగణాధిపతి అయిన విఘ్నేశ్వరుని తులసితో పూజించరాదు. ఇలా ఆయా పూజల్లో ఎన్నెన్నో పూజావిధులు

నిర్దేశింపబడినాయి. మరి ఇలాంటి విశేషాలను తెలుసుకొని ఆ యా పుష్పాలను ఉపయోగించి పూజలు నిర్వహించుకోవడానికి అనువుగా దీనిని భక్తులకోసం తిరుమల తిరుపతి దేవస్థాన ధార్మిక ప్రచురణగా అందిస్తున్నాం.

సంస్కృతంలో వున్న పుష్పచింతామణి సంకలన గ్రంథానికి సంపాదకత్వం వహించిన జయమంత మిశ్రా రచనకు తెలుగు అనువాదమీ గ్రంథం.

ఇందలి విషయాలను చక్కగా అవగాహన చేసికొని ఆయా పూజలను చక్కగా నిర్వహించుకొనుటలో ఈ గ్రంథాన్ని సద్వినియోగపరచుకోగలరని మా ఆకాంక్ష!

కార్యనిర్వహణాధికారి
తి.తి.దేవస్థానములు
తిరుపతి

* * *

# తొలిపలుకు

'పుష్పాయుర్వేద' అన్వేషణలో ''పుష్పచింతామణి'' యను సంస్కృత గ్రంథము దేవనాగరిలిపి యొక్క జిరాక్స్ ప్రతి సుమారు 10 సంవత్సరముల క్రిందట విజయవాడ వాస్తవ్యులు సుప్రసిద్ధవైద్యులు శ్రీ పమ్మిసత్యనారాయణ శాస్త్రి ఇంజనీయరుగారి ద్వారా నాకు లభించినది. పుష్పముల ద్వారా రోగములను నివారించు పద్ధతులు అందుగలవేమోనని ఆశించితిని. కాని పరిశీలించిన పిమ్మట అది వైద్యమునకు సంబంధించినదికాదని, దేవతా పూజలకు సంబంధించిన పుష్పములను గురించిన అంశములే అందు చర్చించబడినవని తెలిసినది.

'పుష్పైర్దేవాః ప్రసీదంతి' పుష్పముల ద్వారా దేవతలు సంతృప్తిచెంది మానవులకు కోరిన వరములిత్తురని పెద్దలందురు. 'పుష్పవైద్యం' లో పువ్వులను అరగించుటయేగాక ఆరాధించుటగూడ చేరును. 'త్రివర్గసాధనం పుష్పం - పుష్టి-శ్రీ-స్వర్గమోక్షదమ్' పుష్పములు త్రివర్గసాధనములు. పుష్టిని తుష్టిని సంపదలను మరియు మోక్షమును ప్రసాదించునని చెప్పబడినది.

పువ్వులను హస్తములతోగాని, యితర అంగములతో గాని స్పృశించుట, పరిమళములను నాసికద్వారా నాఘ్రణించుట, నేత్రములతో వివిధములైన పుష్పకాంతులను దర్శించుట, దేవతారాధనకుపయోగింపబడిన పుష్పములను శిరస్సున ధరించుట, అభిషేకింపబడిన పుష్పసారములను తీర్థముగా సేవించుట మున్నగు ప్రక్రియలు, రోగనివారణకు దోహదమొసంగును.

ఆయుర్వేద ఆవిష్కర్తలు రోగనివారణకు త్రివిధములైన పద్ధతులను తెలిపియున్నారు.

1. యుక్తివ్యపాశ్రయ చికిత్స - వైద్యుడు తన బుద్ధికుశలతతో వివిధ ఔషధులను యోజించి రోగమును నివారించును.

2. దైవవ్యపాశ్రయచికిత్స - దేవతార్చన స్తోత్ర ఉపాసన పద్ధతుల ద్వారా రోగములను జయించుట.

3. సత్త్వారజయము - ఇంద్రియ నిగ్రహము, ప్రాణాయామము, ధ్యానము మున్నగు యోగపద్ధతుల ద్వారా రోగముల నిర్జించుట.

ప్రస్తుతము మీ గ్రంథము పైన పేర్కొనబడిన దైవవ్యపాశ్రయచికిత్సకు సంబంధించినదై అర్చకులకు పాఠ్య పుస్తకముగా నుపకరించునను ఉద్దేశముతో దీనిని తెనుగులో కనువదించుట జరిగినది. సంస్కృత భాషా జ్ఞానము నాకు తగినంత లేని కారణముచే పండితుల సహకారమును పొందవలసివచ్చినది. బజనపల్లి శ్రీవేంకటేశ్వరపాలెంలోని సంస్కృతప్రాచ్యకళాశాలలో భాషోపన్యాసకులుగా పనిచేసి రిటైరయిన బ్ర.శ్రీ. మామిడేల సీతారామశాస్త్రిగారు గ్రంథమును పరిశీలించి ముఖ్యమైన కొన్ని సవరణలను చేసిరి. వారికి కృతజ్ఞతాంజలులు. రెండవవారు మిత్రులు నాగరకర్నూలు వాస్తవ్యులు అదే పాలెం కళాశాలలో భాషోపన్యాసకులుగా విశ్రాంతి పొందిన సుప్రసిద్ధ కవులు, బహుగ్రంథ రచయితలు శ్రీ కపిలవాయలింగమూర్తిగారు యీ గ్రంథమునామూలాగ్రముగా చదివి శోధించుటయేగాక శుద్ధప్రతిని తయారు చేయించి యిచ్చిరి. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

అర్చనా సాహిత్యమున రత్నమువంటి యిట్టిగ్రంథమును రచించిన గ్రంథకర్తకును బహుశ్రమతో లైబ్రరీయందలి వివిధ వ్రాత ప్రతులను పరిశోధించి పరిష్కరించి సంపాదకత్వము వహించిన డా॥ జయమంగళమిశ్రా గారికి గ్రంథమును ప్రచురించిన మహాఘనత వహించిన మహారాజావారి నేపాల్ ప్రభుత్వ పురాతత్త్వశాఖాధిపతులకు సంబంధిత సభ్యులకు నా కృతజ్ఞతలు. ఇట్టి అమూల్య పుస్తకమును సంపాదించి నాకు ప్రతిని అందించిన మాన్య మిత్రులు వైద్యశ్రీ పమ్మి సత్యనారాయణశాస్త్రిగారికి ధన్యవాదములు.

14-12-1997

**కె.పి. వర్ధన్.**
అనువాదకర్త

# పుష్పచింతామణి

## (సారాంశము)

"పుష్పచింతామణి" లేక "పూజాపుష్పాలు" ఇది విభిన్నములైన తంత్ర, పురాణ, మహాభారత, మహాకాల సంహితలు, పుష్పమాల మున్నగువాని నుండి సంగ్రహించి, గ్రంధింపబడినది. ఈ గ్రంథములోగల నాలుగు అధ్యాయములను సంక్షిప్తముగా దిగువ వివరించడమైనది.

మొదట అధ్యాయము: ఇది ముఖ్యముగా శివారాధనకు యోగ్యమైన పుష్పములను గురించి వివరించును. మొదట పుష్పముల మహిమను గురించి వ్రాయుచు, పుష్పములు దేవతలకు ప్రీతికరమైనవనియు, మానవుని త్రివర్గ సాధనమునకు హేతుభూతమైనవని పేర్కొనబడినది. దేవతలకు ప్రత్యేకముగా మహాశివుని ఆరాధనలో వినియోగింపదగిన సామాన్య పూజాతులను తెలిపి పిమ్మట విశిష్ట పుష్పములను పేర్కొని ఆయామాసములలో అర్చించుటవలన గలుగు సామాన్య మరియు విశిష్ట ఫలములను గురించి చెప్పబడినది. అటు పిమ్మట చేసపూజయందు శివారాధనయందు నిషిద్దములైన పుష్పముల పేళ్ళు తెలుపబడినవి. బిల్వము, శమీ, భృంగరాజ వాసాతమాళ ఉత్తరేణి, ఉమ్మెంత, జిల్లేడు, తుమ్మ, గన్నేరు, కుంకుమపువ్వు, కలువలు, శివారాధనయందు ప్రశస్తమైనవి. చైత్ర, వైశాఖ, కార్తీక, మాఘ మాసము లందు యే పూలతో అర్చించిన ఎట్టి మహత్తరమైన ఫలములు గలుగునో సూచించ బడినవి.

రెండవ అధ్యాయము: ఇందు విష్ణువు పూజకు సంబంధమైన పుష్పములను గురించిన వివరణ గలదు. సామాన్యము విశిష్టములు మరియు శుభప్రదములను త్రివిధములైన పుష్పములను గురించి చర్చించి వానిద్వారా శ్రీ మహావిష్ణువుని పూజించుట వలన గలుగు శుభములను తెలిపియున్నారు. విష్ణుపూజకు మల్లెపూలు, విశేషముగా ప్రశంసింపబడినవి. 'సర్వాసాం పుష్పజాతీనాం జాతీపుష్పమహోత్తమమ్' వామనపురాణము ననుసరించి విష్ణుపూజయందు నిషేధింపబడిన పుష్పములు తెలుపబడినవి.

ఆ విధముననే భవిష్యపురాణముననుసరించి సూర్యారాధనకై వినియోగింప దగిన పుష్పములను పేర్కొని నిషిద్ధమైనవానిని వివరించుట జరిగినది. విష్ణుమూర్తి

పూజయందు అక్షతలు ఉమెంతపూలు నెప్పుడును సమర్పించగూడదని చెప్పబడినది. ఆ విధముగానే తులసి వినాయకునకును, ధూర్వ (గరిక) దుర్గకును, గ్రంధి తగరము మరియు బిల్వదళములు సూర్యునకును, కుంద (మల్లి) శివునకును అర్పించగూడదని చెప్పబడినది. అధ్యాయాంతమున నవగ్రహములకు ప్రియమైన పుష్పములను పేర్కొని అటుపిమ్మట శ్రాద్ధకర్మయందు విహితములు నిషిద్ధములైన పుష్పములను గురించి వివరించబడినది.

మూడవ అధ్యాయము: ఈ అధ్యాయమునందును సాధారణ విశిష్ట మరియు శుభప్రదమైన మూడు తరగతుల పుష్పాలు దుర్గాదేవి పూజయందు వినియోగింప వలసినదిగా చెప్పబడినది. రైషిక, సాధారణ మరియు వనమాల మున్నగు మూడు విధములైన పుష్పాహారముల చర్చతో సంవత్సరకాలం ఏ యే ఋతువులు మాసములలో ఎట్టి విశిష్ట పుష్పములు సమర్పించిన ప్రాప్తించు ఫలములను గురించిన పెక్కు ఆకర్షణీయాంశములను గురించిన వివరములందు చోటు జేసుకొనినవి. ఈ అధ్యాయము దేవిపూజకు నిషిద్ధములైన పుష్పములను గురించిన వ్యాఖ్యతో సమాప్తమగును.

చివరి అధ్యాయమునందును సింహాసన విద్యా, దక్షిణ కాళి, నీలసరస్వతి, మరియు త్రిపురసుందరి ఆరాధనలో సామాన్య, ప్రత్యేక విశిష్ట శుభప్రదమైన పుష్పము లేవియో నిషిద్ధము లేవియో వర్ణించబడినవి. నైమిత్తిక పూజనుగురించి అదనపు వృత్తాంతమునందించు సందర్భమున దుర్గాదేవిని వైశాఖమాసము నందు పుష్కలముగా వకుల పుష్పములచేతను, జ్యేష్ఠములో నాగకేసరము, ఆషాఢములో కరవీరములతోడను, శ్రావణములో చంపకమరియు తామరలతోను, భాద్రపద, అశ్విని, కార్తీక, మార్గశిర పౌష్య, మాఘ, ఫాల్గుణ మరియు చైత్రమాసములందు క్రమముగా లొద్దుగ, బంధూక, అగస్త్య, బిల్వపత్రము, దూర్వాకుంద, మాధవీ మరియు అశోక పుష్పములతో పూజింపవలసినదిగా విధింపబడినది. శక్తియామల తంత్ర ఆధారముగా సావిత్రి భవాని దుర్గ సరస్వతీ మున్నగు దేవతలకు తృప్తినిచ్చు పుష్పములను గురించి చెప్పబడినది. పిమ్మట భైరవి సున్దవీతావా మున్నగు శక్తి పూజలయందు విహిత నిషిద్ధ పుష్పములను గురించి తెలుపునపుడు తులసీ దళములెప్పుడును సమర్పించగూడదని గంభీరముగా హెచ్చరించుతూ ఆ గ్రంథము సమాప్తమగును.

# సంపాదకుని ఉపోద్ఘాతము

పుష్పచింతామణి లేక అరాధనలో పుష్పాలు యనునవి అమృత రత్నమువలె నున్న యీ పుస్తకము పాఠకలోకమునకందించుచుండుట మిక్కిలి ముదావహము. అర్చనలో వినియోగింపవలసిన పుష్పములను గురించిన వివరములు గల గ్రంథములేని చిరకాలపుకొరతను తీర్చుట యీ గ్రంథము యొక్క ఉద్దేశ్యము. చింతామణి రత్నము పొందిన వానికి ఎల్ల కోరికలను అవి తీర్చునటులే యీ పుష్పచింతామణి గూడ యీ విషయములు ఆసక్తిగలవారి అవసరము లన్నియు తీర్చగలదు.

ప్రస్తుత సంపాదకత్వము నేపాలు దేశములోని ఖట్మాండు నగరమున వీరగ్రంథాలయమందు భద్రపరచబడిన హస్తలిఖిత ప్రతిపై అధారితమైయున్నది. అచట పుష్పచింతామణి యొక్క హస్తలిఖితప్రతులు అరున్నవి. వానిలో మూడు మాత్రము సంపూర్ణముగా నున్నవి. ఒకటి దేవనాగర లిపిలో నున్నది. మరి మిగిలినవి నేపాలి లిపిలో నున్నవి. అసంపూర్ణముగా నున్నవిగూడ నేపాలిలిపిలోనే యున్నవి. దేవనాగరిలిపిలోనున్న నం. 966 హస్తలిఖిత ప్రతిలేఖకుని అజాగ్రత్తవల్లను మరియు అజ్ఞానముచేతను పూర్తిగా తప్పులతో నిండియున్నవి. ఇతరమైన నేపాలి లిపిలో వ్రాయబడిన రెండు సంపూర్ణ హస్తలిఖిత ప్రతులు నెం.392 మరియు 456 యించుమించు శుద్ధముగానున్నవి. కాపీప్రతులను వ్రాసివారి అజాగ్రత్త సంపాదకుని శ్రమను యినుమడింపజేసినది. ఈ హస్తలిఖితప్రతులనాధారము చేసుకొని ప్రస్తుత సంపాదకత్వము పూర్తిచేయబడినది. ఈ హస్త లిఖిత ప్రతులన్నింటిలోను మేలైనప్రతి (MSS No. 456) నేపాలు రాజ్యమునేలిన మల్లవంశపాలకులలో సుప్రసిద్ధుడైన రాజాసుమతిజితమిత్రమల్లు (క్రీ.శ. 1663-1696)నిచే రపితుడగువానిచే కాపీ చేయబడెను. ఆ రాజా ఆస్థానములో భగిరామ ప్రధానిగా సం.810 (1690 క్రీ.శ.)లో నుండెను. మరొకహస్తలిఖిత ప్రతి (నెం. 39) దైవజ్ఞకులానందునిచే నేపాలి భాషలో సవ్యాఖ్యానముగా లిఖింపబడినది. ఉపాధ్యాయకు నేపాలి శకము 849 (1729 క్రీ.శ.)లోనొసంగబడెను. మూడవది దైవజ్ఞధానునిచే నేపాలిశకము 872 (క్రీ.శ. 1762)లో లిఖింపబడెను. ప్రస్తుత సంపాదకత్వము పైతెలిపిన మూడు హస్తలిఖిత ప్రతులనాధారము చేసుకొని చేయబడినది.

వివిధతంత్రములు, పురాణములు, మహాభారతము, మహాకాల సంహిత, పుష్పమాల మున్నగు వానినుండి సంబంధితమైన అంశములన్నింటిని సంగ్రహించి

ష ్రచింతామణి గ్రంథము కూర్చబడినది. హిందూధర్మములోని నాలుగు
ప ములవలె యీ పుస్తకములోను నాలుగు ప్రకాశములున్నవి. ప్రమాణముగా
స్వరింపబడిన తంత్రములలో గౌతమీయ తంత్రము జ్ఞానమాలా తంత్రము, మంధాన భైరవ తంత్రము, ముండమాలా తంత్రము, యామళ తంత్రము, వామకేశ్వర తంత్రము, మరియు హాహారావ తంత్రములు ముఖ్యమైనవి. ఇందు దాహరింపబడిన పురాణములలో కలికి, దేవి, నరసింహ, నారదీయ, భవిష్య, మత్స్య, లింగ, వామన, విష్ణు, శివ మరియు స్కంద పురాణములు ముఖ్యమైనవి. అభిప్రాయ భేదములను చర్చించునపుడు అచటచట ఆచార చింతామణి, మను, శతతప, హరితగ్రంథ రచయతలను మరియు కొందరిని ప్రామాణికులుగా నుదహరించును.

ప్రత్యేక దేవతల నర్చించునపుడు సామాన్య పుష్పములు ప్రథమమున పేర్కొనబడినవి. పిమ్మట విశిష్ట పుష్పములను విశిష్టదేవతలకభీష్టమైన వానిని గురించి పొందుపరచడమైనవి. కొన్ని పుష్పాలు ప్రత్యేకంగా కొందరు దేవతలకు మిక్కిలి ప్రీతిపాత్రంగా నున్నవని యిందు చదువుటకెంతో కుతూహలదాయకముగా నున్నవి. కొన్ని పుష్పాలచే కొందరు దేవతలను పూజింప గూడదనియు, వానిని నిషిద్ధ పుష్పాలుగా వర్ణింపనైనది. ఈ పుష్పములను గురించిన కూర్పు, వివాదములు, చర్చలు యీ పుస్తకమునందు నిత్య నైమిత్తిక, కామ్య దేవతల అర్చనల ననుసరించి చేయబడినవి. పూజలో విధించిన నియమములను పాటించుట వలన గలుగు సత్ఫలితములు, ఉల్లంఘించుటవలన దాపురించు కీడును గురించియు యిందుల్లేఖింపబడినది.

ప్రథమ ప్రకాశములో పుష్ప మాహాత్మ్యమును గురించి సామాన్యముగాను ''శివరహస్యము'' ననుసరించి వివరింపబడినది. మానవజీవితము యొక్క సర్వోత్కృష్ట గమ్యము (చతుర్వర్గము) పుష్పముల ద్వారా సాధింపవచ్చునని తెలుపబడి యున్నది. ''త్రివర్గసాధనం పుష్పం పుష్టి-శ్రీ-స్వర్గమోక్షదమ్'' మొదటి అధ్యాయము నందు పుష్పముల సామాన్య మరియు విశిష్ట వివరణములను గురించియు, వివిధ మాసములలో అయా దేవతలకు అయా పుష్పములు సమర్పించుట ద్వారా సిద్ధించు తరతమ ఫలములను గురించి వర్ణింపబడినది. శివపూజా సంబంధముగా వివరములను తెలుసుకొనుటకభిలషించు జిజ్ఞాసులకు మొదటి అధ్యాయము పెక్కు విషయములను లభింపజేయును.

రెండవ అధ్యాయము విష్ణువు పూజలో వినియోగించవలసిన పుష్పములను గురించి వర్ణించును. నరసింహపురాణము, విష్ణు పురాణముల ననుసరించి మొదటి అధ్యాయమునందు చర్చింపబడిన అంశముల ప్రణాళిక పద్ధతిలోనే వివరించును. విష్ణుపూజలో జాజీ, మల్లివిశేషముగా ప్రశంసింపబడిన పుష్పము.

''సర్వాసాం పుష్పజాతీనాం జాతీపుష్పమిహోత్తమమ్'' వామనపురాణము ననుసరించి విష్ణువునర్చించుటకు విహితమైనవేవియో నిషిద్ధములేవియో పిమ్మట వర్ణింపబడినవి.

ఆ విధముననే భవిష్యపురాణమునుసరించి సూర్యారాధనకై వినియోగపదగిన సామాన్య, ప్రత్యేక పుష్పములు మరియు మిక్కిలి ప్రశస్తమైనని శుభప్రదమైనవానిని గురించియు తెలుపబడినది. ఈ సంబంధముగా (MM) రుద్రాధరుని పుష్పమాల విష్ణువును అక్షతల చేతను గణేశుని తులసిచేతను, దుర్గాదేవిని దూర్వ (గరిక) చేతను, సూర్యుని బిల్వదళముచేతను పూజింపగూడదని తెలుపుచున్నది.

''నాక్షతైరర్చయేద్విష్ణుం న తులస్యావినాయకమ్।
న దూర్వయా యజేద్ దుర్గాంబబిల్వపత్రైదివాకరమ్॥

అధ్యాయాంతమున నవగ్రహములకు ప్రీతికరమైనవియు మరియు శ్రాద్ధకర్మలయందు వినియోగింపనర్హమైన పుష్పములను గురించి వర్ణింపబడినది.

మూడవ అధ్యాయమునందు దేవీ మరియు భవిష్యపురాణము నందు ఉదాహరించిన అంశముల నాధారముగా జేసికొని దుర్గాదేవి పూజలో వినియోగింపదగిన సామాన్య, ప్రత్యేక, శుభప్రదమైన త్రివిధ పుష్పములను గురించి వర్ణింపబడినది. మహాకాలసంహిత ననుసరించి రైషిక, సాధారణ మరియు వనమాలయను త్రివిధ పుష్పమాలలను గురించి వర్ణించి యీ పుష్పములతో పూజించిన ప్రాప్తించు పుణ్యఫలమును గురించి వివరింపబడినది.

అదేవిధముగా చివరి అధ్యాయమునందును సింహాసం విద్య, దక్షిణకాళి, నీలసరస్వతి మరియు త్రిపురసుందరి ఆరాధనలు సామాన్య, ప్రత్యేక విశిష్ట శుభప్రదమైన పుష్పములేవియో నిషిద్ధములేవియో అనేక తంత్రముల నాధారముచేసుకొని వర్ణింపబడినది. త్రిపురసుందరి పూజలో నెప్పుడును తులసీ దళములు అర్పింపగూడదని వరాహ తంత్రము చెప్పుచున్నది.

"త్రిపురాపూజనే వర్జ్యాతులసీ సర్వథా బుధైః 4,44

భీర్గ్రంథాలయమునందు యించుమించు పుష్పచింతామణియందు ప్రస్తావింపబడిన విషయవమున్న గలిగిన యితర గ్రంథవములో పుష్పవమాల, పుష్పరహస్య, పుష్పవమాహాత్మ్య, పుష్ప నిరూపణ, పుష్పవమాలాస్తవ, పుష్పనిధి మరియు పుష్పరత్నాకరము మున్నగు గ్రంథములు గలవు.

(MM) రుద్రధరుని పుష్పమాల అన్నిటికంటెను ప్రాచీనమైనది. అది సూర్యుడు, పార్వతి, విష్ణువు మరియు పితరుల ఆరాధనలో వినియోగింపదగిన శుభప్రదమైన పుష్పములనుగురించియు మరియు ఇతర దేవతలను తాజాగా అప్పుడే కోసిన పుష్పములను లేదా క్రిందటి దినమున కోయబడి వాడిన పుష్పములను సమర్పించుటవలన గలుగు శుభాశుభ ఫలవమును గురించి వర్ణించును. విద్యానందనాధునిచే రచింపబడిన "పుష్ప రహస్యము" 'రహస్యకల్లోలిని' యందలి ఒక భాగము అందు అయా విశిష్ట దేవతలకు అయా విశిష్టమైన పూలచే అల్లబడిన విశిష్టమైన పూవమాలల నర్పించుట వలన గలుగు పుణ్యమును గురించి రమణీయముగా వర్ణింపబడినది. అందు అయా మాసమునందు నిర్దిష్ట తిథియందు నిర్దిష్ట దేవతకు నిర్దిష్టమైన విశిష్ట పుష్పములను అర్పించవలెనని చెప్పబడియున్నది.

అదే విధముగా 'పుష్పమాహాత్మ్యము' నందును నిత్య, నైమిత్తిక, కామ్య కర్మలందు వినియోగించుటకు విహితమైన నిషిద్ధములైన పుష్పములను గురించిన వర్ణన గలదు. "సౌభాగ్యరత్నాకరము" నందుగల పుష్పనిరూపణ ప్రకరణతల గూడ పైదెలిపిన అంశములను గురించియే వర్ణించుచున్నది.

అసంపూర్ణముగానున్న "పుష్పమాలాస్తవము" నందేదియు నూతనమైన అంశములేదు.

ఈ విషయముపై మిక్కిలి చిన్నదైన "పుష్పనిధి"యను పొత్తము నాలుగు పత్రములను కలిగియున్నది. అదియు సంక్షిప్తముగా పై విషయములనే తెలుపుచున్నది. క్రొత్తవిషయమేదియులేదు.

నవామిసింఘ చే రచింపబడిన "పుష్పరత్నాకరము" ఎనిమిది అధ్యాయము (పటలము)లు గలిగియున్నది. మొదటి అధ్యాయములో సామాన్య పుష్పములను గురించిన ప్రస్తావనగలదు. రెండవదానిలో నిషిద్ధపుష్పాలను గురించిగలదు. మూడవ

అధ్యాయములో గణేశునికి, శివునికి అర్చనలో సమర్పించదగిన పుష్పములును, నాలుగవదానిలో విష్ణువునకు ఆరాధనలో వినియోగింపదగిన పుష్పములను గురించిన వర్ణన గలదు. అయిదవ అధ్యాయములో ఆదిత్యాది నవగ్రహా రాధనయందును, శ్రాద్ధ, పితృకర్మలందును వినియోగింపదగు పుష్పములను గురించి వర్ణింపబడినది. అవ్విధముగనే ఆరవ అధ్యాయమునందు భవాని, దుర్గా, గాయత్రి మరియు సరస్వతీ దేవతల పూజలయందు వినియోగింపదగిన పుష్పములను గురించిన విషయం చెప్పబడియున్నది. ఏడవదియగు చివరి అధ్యాయమును దక్షిణామ్నాయమ మరియు ఉత్తరామ్నాయమునననుసరించి వివిధ పుష్పముల గురించిన విషయములు క్రమముగా ప్రస్తావింపబడినది.

బీగ్ లైబ్రరీలో యీ విషయముపై నుపలబ్ధమగు హస్తలిఖిత ప్రతుల నన్నింటిని పరిశీలించిన మీదట "పుష్పచింతామణి" మాత్రమే ఆరాధనాపుష్పములను గురించిన ఆసక్తికరమైన పెక్కు అంశములను వివిధ దృక్కోణములనుండి పరిశీలించి గ్రంథించినట్టు నేను గమనించుచున్నాను.

పురాణమునందువలెనే యీగ్రంథమునందు కొన్ని ప్రాచీన భాషారూపాలు చోటుచేసుకొన్నవి. హిమవంతసుతే(1,22), నిర్భిత్వా (1,32), శిరోపరి (2,39), భావతే (2,43), దుర్గాయామచరో భవేత్(3,13,24), ప్రజో భిస్తు (3, 26-29,31), ఆయుర్ధమ్ (4,6), త్రిలోకం పశగమ్ (4,8,3), మున్నగునవని అవి ఉన్నవి ఉన్నట్లే ఇవ్వబడినవి. పాదటీక (Footnotes) లో వానిశుద్ధరూపాలు చూపబడినవి. సందర్భాన్ని బట్టి భిన్నపాఠాలు పాదటిప్పణిలలో యివ్వబడినవి. హస్తలిఖిత ప్రతులలోవేనియందును శ్లోకముల సంఖ్య వ్రాయబడలేదు. ప్రతి అధ్యాయములోని శ్లోకములకు సంఖ్యయివ్వబడినది.

ఈ పుస్తకప్రయోజనము ఇనుమడించుటకై రెండు పట్టికలు చివరిలో జతపరచబడినవి. ఒకటి యిందుద్ధరింపబడిన పుస్తకముల పట్టిక రెండవది యీ గ్రంథములోనుదాహరింపబడిన పుష్పముల పేర్లు హిందీ మరియు ఆంగ్లములో వాని అర్థ సహితముగ నన్నుయీ పుస్తకమును పరిష్కరించి సంపాదీకరించుటకు స్ఫూర్తిని మరియు సలహాను ప్రసాదించిన భారత సహాయ సంస్థ కట్మాండు నేపాల్ (Indian Aid Mission, Kathmundu, Nepal) విద్యా విషయసభ్యులు శ్రీ ఛందాగ గారికినేను మిక్కిలి కృతజ్ఞుడను. ఖట్మాండు బీరగ్రంథాలయము

లోని లైబ్రరియన్ మరియు తోటి స్టాఫ్ సభ్యులు యీ హస్తలిఖిత ప్రతిని సంపాదించుటకు కాపీ చేసుకొనుటలో సహకరించినందులకు ధన్యవాదములు. ఈ గ్రంథముయొక్క ముద్రణాప్రతిని, ఉపోద్ఘాతమును, పరిశీలించి ఉపయోగకరమైన సలహాలందించిన మద్రాసు విశ్వవిద్యాలయ సంస్కృతవిభాగ ఆచార్యులు, ఖాట్మండులోని నేపాలు జాతీయ పురావస్తుశాఖ పత్రహస్తలిఖిత భాండాగార (Member of Academic Committee, Nepal, National Archives) సంఘ సభ్యులునగు డా॥ వి. రాఘవన్ గారికి గూడ నేను హార్దికవందనములను సమర్పించుకొనుచున్నాను.

జే. మిశ్రా

# పుష్ప చింతామణిః

## అథ ప్రథమ ప్రకాశః

**శ్లో॥ కామదం కామదం నత్వావిత్వా మతిమతాంగతమ్**
**పుష్ప చింతామణి కుర్వే వాంఛితార్థ విశేతనమ్.** 1

తా॥ కోరిన కోరికలిచ్చుటకై కాముని దహించిన శివుని నమస్కరించి బుద్ధిమంతుల యభిమతము ననుసరించి కోరిన కోరికల కాలవాలమైన పుష్ప చింతామణి యను నీ గ్రంథమును రచించుచున్నాను.

*వ॥ తత్రాదౌ సామాన్యతః పుష్పమాహాత్మ్యం లిఖ్యతే తదుక్తం శివరహస్యే*

తా॥ అందు మొదట పుష్ప మహాత్మ్యము వ్రాయబడుచున్నది. అది శివ రహస్య ఖండమునందు చెప్పబడినది.

**శ్లో॥ పుష్పైర్దేవాః ప్రసీదంతి పుష్పేదేవాశ్చ సంస్థితాః,**
**కించాతి బహునోక్తేన పుష్పుష్పోక్తి మతంద్రికామ్.** 2

**శ్లో॥ పరంజ్యోతిః పుష్పగతం పుష్పైణైవ ప్రసీదతి,**
**త్రివర్గ సాధనం పుష్పం పుష్టిశ్రీ స్వర్గమోక్షదమ్.** 3

తా॥ పుష్పములతో దేవతలు ప్రసన్నులగుదురు. వారు పుష్పములందు నివసింతురు. ఎక్కువగా చెప్పుటెందులకు? పుష్పములందు చైతన్యము స్థితమై యున్నది.

పుష్పములందున్న పరమాత్మ పుష్పములచేతనే ప్రసన్నుడగును. కావున పుష్పము త్రివర్గ సాధనము, పుష్టిని, సిరిని, స్వర్గమును, మోక్షమును ఇచ్చునది.

**శ్లో॥ పుష్పమూలే వసేద్బ్రహ్మ పుష్పమధ్యేచ కేశవః**
**పుష్పాగ్రేచ మహాదేవః సర్వదేవాస్థితా దలే.** 4

తా॥ పుష్పం మొదట బ్రహ్మ, పుష్ప మధ్యమునందు కేశవుడు, పుష్పము కొనయందు మహాదేవుడు నివసింతురు. దళమునందు సర్వదేవతలు వుందురు.

## అథ సామాన్యతః పుష్ప వివరణమ్
### (శివపురాణే)

పిదప సామాన్యముగా పూవుల వివరణము శివపురాణము నందు చెప్పబడినది.

**శ్లో॥ దేవానాం శుక్ల పుష్పంతు దుర్గంధం దానవాస్తథా**
**కర్కశం లోహితం చైవ రాక్షసాణాం ప్రకీర్తితమ్.** 5

తా॥ దేవతలకు తెల్లని పుష్పము, దానవులకు దుర్గంధంతో కూడిన పుష్పము, రాక్షసులకు కరుకై ఎఱ్ఱనిదైన పుష్పము యోగ్యముగానుండును.

**శ్లో॥ ఉద్ధృతం వాప్య వేలాయాం పుష్పంత్వన్యేన పుష్పితమ్.**
**తత్పుష్పంతు పితృణాం స్యాత్ సత్యందేవి బ్రవీమ్యహమ్.** 6

తా॥ ఓ దేవీ! వేళగాని వేళయందు గ్రహింపబడినవి ఇతరులచేత పుష్పింప జేయబడినవి. అనగా దోహదాదులు కావచ్చును. పితృదేవతలకు ప్రియమైనవని చెప్పబడినది.

*వ॥ అథసామాన్యతః పుష్పదాన ఫలమ్ భవిష్య పురాణే.* - భవిష్యపురాణే

ఇక భవిష్యపురాణము ననుసరించి సామాన్యంగా పుష్పదానముయొక్క ఫలము చెప్పబడుచున్నది.

**శ్లో॥ తపశ్శీల గుణోపేత పాత్రే వేదస్య పారగే,**
**దశదత్వా సువర్ణాని తత్ఫలం కుసుమేషుతత్.** 7

తా॥ తపము, శీలము మరియు సద్గుణములు గల వేదపారంగతుడైన బ్రాహ్మణునకు పది బంగారుమాడలు దానము చేసిన ఫలము పుష్పదానము వలన కలుగును.

## శివధర్మసంగ్రహే

ఇక శివధర్మ సంగ్రహము నుండి

**శ్లో॥ దశసౌగంధికం పుష్పం నిర్గంధియది భామిని,**
**శతసాహస్ర కామాలా అనంతం లింగపూజనే.** 8

తా॥ ఓ పార్వతీ! పది సుగంధ పుష్పములతో- ఒక వేళ పరిమళము లేనివైననుగాని, శివలింగమును పూజించిన యెడల శతసహస్ర మాలలతో పూజించినట్టి యనంత పుణ్యఫలము లభించును.

శ్లో॥ నిర్గంధ కుసుమస్యాపి విధిఃఖ్యాతో ద్విజోత్తమాః.
శోభనైర్దివ్య గంధాఢ్యైః శృణుతత్రతు యత్ఫలమ్. 9

తా॥ పరిమళములేని లేదా పరిమళముగల పుష్పముల చేత పూజించుట వలన గునట్టి ఫలితమును బ్రాహ్మణోత్తములచే చెప్పబడిన దానిని వినుము.

శ్లో॥ ఏకపుష్ప ప్రదానేన లింగేషు ప్రతిమాసువా
అశీతి కల్పకోటీనాం దుర్గతింన నరో వ్రజేత్. 10

తా॥ శివలింగమునకుగాని లేదా శివప్రతిమకుగాని ఒక పుష్పము సమర్పించిన నకు ఎనుబది కల్పముల కోట్లవరకును దుర్గతి కలుగదు.

శ్లో॥ యస్య వృక్షస్య పుష్పాణి పత్రాణిచ ఫలానిచ
మహాదేవాయ యుక్తాని సోఽపిగచ్ఛేత్ పరాంగతిమ్. 11

తా॥ ఏ వృక్షములయొక్క (ఎవని వృక్షముయొక్క) పత్రి, పుష్పములు మరియు ములు మహాదేవునకు సమర్పింపబడుచుండునో ఆ వృక్షములు గూడ (అతడు డు) పరమ గతిని పొందుచుండును.

శ్లో॥ స్వయముత్పాద్య పుష్పాణి యః స్వయం పూజయేచ్ఛివమ్
తానిసాక్షాత్ ప్రగృహ్ణాతి భక్తితః సతతం శివః 12

తా॥ ఎవడు తాను పెంచి పోషించి పూయించిన చెట్లపూలతో శివుని భక్తిమీర జించునో అట్టివాడు సాక్షాత్తుగా శివసాన్నిధ్యమును శాశ్వతముగా పొందును.

శ్లో॥ ప్రత్యేక ముక్త పుష్పాణాం దశ సౌవర్ణికం ఫలమ్.
సన్నిబద్ధేషుతేష్వేవ ద్విగుణం ఫలమిష్యతే. 13

తా॥ పూజార్థమై ప్రత్యేకముగా వివరింపబడిన విడి పూవులకు పది బంగారు డల ఫలము కలుగును. వానిని మాలగా కూర్చి యర్పించినచో నా ఫలము ంపగును.

సువర్ణ పరిమాణ మాహ - భారతే
మహాభారతమున సువర్ణ పరిమాణము చెప్పబడినది.

శ్లో॥ పంచ కృష్ణల కోమాషః సువర్ణస్తేమ షోడశ

| | |
|---|---|
| తా॥ 5 గురిగింజల ఎత్తు | 1 మాష. |
| 16 మాషలు | 1 సువర్ణము. |

వి॥ కృష్ణలకోగుంజా, తేనసహస్ర పుష్పదానే, దశసహస్ర సువర్ణదాన ఫలమ్. స్ర పుష్పాణాం మాలా దానే వింశతి సహస్ర సువర్ణ దాన ఫలావాప్తిరిత్యర్థః.

తా॥ అనగా వేయి పూవులు దానము చేసినచో పదివేల సువర్ణములు దానము చేసిన ఫలము లభించగా వేయి పుష్పముల మాల దానము చేసిన యెడల ఇరువది వేల సువర్ణములు దానము చేసిన ఫలమును దానకర్త పొందునని యర్థము.

## శివరహస్యే

*(శివరహస్య ఖండమునందు.)*

**శ్లో॥ పుష్పైః పంచభిరప్యత్ర పూజయిత్వా మహేశ్వరమ్,**
**దశానామశ్వ మేధానాం ఫలం ప్రాప్నోతి పూరుషః.** 14

తా॥ ఏ మానవుడైదు పుష్పములతోనైనను మహేశ్వరుని పూజించునో అట్టివానికి పది యశ్వమేధముల ఫలము లభించును.

**శ్లో॥ అష్టభిర్వాశివం పుష్పైరభ్యర్చ్యవిధినా నరః**
**ప్రయాతి శాంకరం ధామం కింపునర్యైః సహస్రశః.** 15

తా॥ లేదా ఏ నరుడు ఎనిమిది పుష్పములతో నైనను పరమశివుని విధ్యుక్తముగా పూజించునో అతడు కైలాసమున కేగును. ఇక వేయి పూవులతో పూజించిన ఫలము చెప్పనేల?

**శ్లో॥ అధ శివార్చనే పుష్ప నిర్ణయః తచ్చద్వి విధమ్**
**విహితం నిషిద్ధం చేతి తదుక్తమ్ శివరహస్యే.**

తా॥ ఇక శివపూజయొక్క పుష్పనిర్ణయము చెప్పబడును. అది విహితము, నిషిద్ధమని రెండు విధములు. శివరహస్యమున నది చెప్పబడినది.

**శ్లో॥ కాని చిద్విహితా నీహ నిషిద్ధానిచకానిచిత్,**
**పుష్పాణీతి విశేషః నిషిద్ధ విహితమితి కేచిత్.** 16

తా॥ ఈ పుష్పములందు కొన్ని శివపూజకు తగినవై మరికొన్ని తగనివై యుండును.

*వ॥ తత్రాదౌ శివే విహితాని నిరూప్యంతే - శివధర్మే*

తా॥ అందు మొదట శివునకు తగిన పుష్పములు నిరూపింపబడుచున్నవి. శివధర్మము నందు నుండి--

**శ్లో॥ పుష్పైరరణ్యా సంభూతైః పత్రైర్వాగిరి సంభవైః**
**అపర్యుషిత నిశ్ఛిద్రైః ప్రోక్షితైర్జంతు వర్జితైః** 17
**ఆత్మారామోద్భవైర్వాపి భక్త్యా సంపూజయేచ్ఛివమ్.**

తా॥ అడవులందుగాని లేదా కొండలపైగాని చిగురించిన పత్రి మరియు పూవులు వాడిపోనివి, రంధ్రములు పడనివి మరియు కీటకాదులతో కొరుకబడనట్టివి. లేదా తమతోటలో పూచిన వానితోనైన శివుని భక్తిశ్రద్ధలతో పూజింపవలెను.

వి॥ ఆత్మా రామోద్భవైరితి ఆత్మైవారామ ఉపవనమ్
తస్మా దుద్భవై ర్మానసపుష్పై రితికేచిత్.

తా॥ ఆత్మా రామోద్భవమనగా ఆత్మారామమనగా ఆత్మయనెడు తోటయందు వికసించిన మానస పుష్పమని కొందరు చెప్పుదురు.

*వి॥ తన్న ఏతత్ పుష్పవివేచన ప్రకరణ విరోధాత్ పరకీయా రామోద్భవైర్నిషిధ దర్శనాచ్చ తదుక్తం నారదీయ రాక్షసి శపథే.*[1]

తా॥ అదికాదు – యిది యీ పుష్ప వివేచన ప్రకరణమునకు విరోధము కనుక. ఇతరుల ఉద్యానములందు పూచినవి నిషిద్ధములని చెప్పబడెను. కనుక నారదీయ రాక్షసి శపథమున ఇట్లు చెప్పబడినది.

**శ్లో॥ పారక్యారామజాతైస్తు కుసుమై రర్చయేత్ సురాన్.**
**తేన పాపేన లిప్యామి – యద్యేత దన్ృతం వదే.**[2] 18

తా॥ ఇతరుల ఉద్యానములందు పూచిన పూవుల చేత దేవతలను పూజించిన యెడల ఏ పాపమంటునో అసత్యమునకు ఆ పాపం అంటును.

*వి॥ అతఏ వారామోద్భవైః స్వకీయోపవనోద్భ వైరిత్యర్థః, తదభావే*
*చౌర్యమ ప్యదోషః*
*దేవతార్థంచ కుసుమయస్తే యంమనురబ్రవీత్ – ఇత్యభి దానాత్కించ.*

తా॥ అందువలన ఆరామోద్భవ మనగా తమ యుద్యానవనమందు పూచిన వనియే అర్థము. అవి దొరకనిచో – మనువు దేవతార్చనకు పూవులు దొంగిలించుట దోషమని చెప్పెనుకాని దేవతాపూజకొరకు చేసెడు పూవుల దొంగతనము దోషము కాదు. ఎలననగా –

**శ్లో॥ నిత్యదేవార్చనే పుష్ప వదోషః క్రయ చౌర్య యోః**
**ప్రార్థితేవ ప్రసూనేవ పర్వం తన్నిష్ఫలంభవేత్.** 19

---

*1. రాక్షసి శపథే – ఇతి పుస్తకే – ఇదం ఇదానీం నోపలభ్యతే.*

*2. వదేత్ – ఇతి మాతృకాను – శ్లోకోఽయం వేంకటేశ్వర యంత్రాల యాత్ ప్రకాశిత నారదీయ పురాణే ఉత్తర ఖండే 27తమోఽధ్యాయే.*

తా॥ నిత్య దేవతార్చన కొరకై పుష్పములు వెల ఇచ్చికొనుట, దొంగిలించుట దోషముకాదు. ఇతరులను యాచించి తెచ్చుటవలన అంతయు నిష్ఫలమగును?

*వి॥ అత్ర శివపూజాయాం స్వకీయారామోద్భవ పుష్పం వన్యపుష్పాభావే గ్రాహ్యం వా*
*శబ్దగ్రహణాత్ వన్యపుష్ప ప్రాశస్త్య శ్రవణాచ్చ తదుక్తం శివగీతాయాం.*

తా॥ ఇచట శివపూజకు అరణ్య పుష్పములు లభింపనపుడే ఆత్మారామోద్భవ పుష్పములు గ్రహించవలెనని తెలియదగును. అనగా శివపూజ యందరణ్య పుష్పములకే ప్రాముఖ్యము. అరణ్య పుష్పములనుటవలన దాని ప్రాశస్త్యము శివగీత యందిటుల చెప్పబడినది.

**శ్లో॥ వన్యేషు యా దృశీప్రీతిర్వర్తతే పరమేశితుః,**
**ఉత్తమేష్వపి నాస్త్యేవ తాదృశీగ్రామ జేష్వపి. 20**

తా॥ అరణ్య పుష్పములందు పరమేశ్వరున కెంత ప్రీతికలదో అట్టి ప్రీతి గ్రామోద్యానములందుగల శ్రేష్ఠమైన పుష్పములపై లేదు.

ఉత్తరోత్తరేఽపి -

శ్రీ ఉమోవాచ - శ్రీ ఉమాదేవి ఇట్లనెను.

**శ్లో॥ యత్ త్వయా కథితం సర్వ, మర్చనం పూజనం తథా,**
**పుష్పాణాంచ విధానంతు, ఏ తదా ఖ్యాతు మర్హసి. 21**

తా॥ ఓ దేవా! ఇంతవరకు నీచే యే పుష్ప లక్షణము పూజా విధానము చెప్పబడినదో అది యంతయు వివరించుటకు నీవే తగుదువు.

శ్రీ ఈశ్వర ఉవాచ - ఈశ్వరుడిట్లు చెప్పెను.

**శ్లో॥ హిమవంతసుతే[1] సత్యం పుష్పాణాంచ యశస్విని,**
**యానిమే దేవిరోచంతే కథయామి విశేషతః. 22**

తా॥ హిమవంతుని కూతురువైన ఓ పార్వతీ! పూవులయందు యేవి ప్రశస్తమై నాకిష్టము లగునో వాని విశేషము చెప్పెదను వినుము.

**శ్లో॥ కరవీరో బకశ్చైవ, అర్క ఉన్మత్త కస్తథా,**
**పాటలా బృహతీ చైవ - తద్వైవగిరి కర్ణికా. 23**

---

1. 'నగాధిపసుతే' అనుపాఠం యుక్తం.

తా॥ గన్నేరు, పొగడ, జిల్లేడు ఉమ్మెత్త, కలిగొట్టు, పెద్ద ములక (నేల ములక) తెల్లదింటెన

**శ్లో॥ అశోకం శంఖ పుష్పాణి, మందారశ్చా పరాజితా,**
**శమీపుష్పాణి వాన్యాని కుబ్జకశ్శిఖినీ తథా. 24**

తా॥ అశోకము, శంఖ (కట్లతీగ పూలు) మందారము, విష్ణుక్రాంత, జమ్మి ఇంకను గులాబి (గొజ్జగి) నెమ్మి - నెమిలి జుట్టు పూలు.

**శ్లో॥ అపామార్గస్తథా పద్మం జాతీపుష్పం పరోకనమ్,**
**పంచకోశీర తగరం తథావై నాగకేసరం. 25**

తా॥ ఉత్తరేణి అటులే తామర, జాజి, కోకనదమ్ = చెంగలువ, సంఫెంగ, ఉశీరమ్ = వట్టివేరు, తగరమ్ = నందివర్ధనము, నాగకేసరము.

**శ్లో॥ పున్నాగం కింకిరాతంచ - ద్రోణ పుష్పంతథా శుభమ్,**
**శింశపో ఒదుంబరంచైవ - జయా మల్లీ తథైవచ. 26**

తా॥ పొన్న, పచ్చగోరింట, తుమ్మి, శింశుపమ్ = విరిగి, మేడి, ఉదుంబరమ్ = కడప, జయ = జయంతి, నెల్లి, మల్లె

**శ్లో॥ పుష్పాణి యజ్ఞ వృక్షస్య - బిల్వపత్రం తథాశుభమ్,**
**కుసుంభస్యచ పుష్పాణి - తథావై కుంకుమస్య చ. 27**

తా॥ మోదుగు, మారేడు దళములు, కుసుమపూవు, కుంకుమపూవు.

**శ్లో॥ నీలంచ కుసుమం చైవ తథారక్తోత్పలానిచ,**
**సురభీణిచ సర్వాణి స్థల జాన్యంబు జానిచ. 28**

తా॥ నీలిపూలు, ఎర్రకలువలు, ఇంకను పరిమళముగల వన పుష్పములు, జలపుష్పములన్నియు నా పూజకు శుభప్రదములే.

**శ్లో॥ గృహ్ణామి శిరసాదేవి, యోమే భక్త్యా ప్రయచ్ఛతి.**

తా॥ ఓ దేవి భక్తులేమి నాకు భక్తితో సమర్పింతురో వాని నన్నిటిని తలవంచి స్వీకరింతును.

శ్రీ ఉమోవాచ - ఉమాదేవి ఇట్లనెను.[1]

---

1. భర్తుః

శ్లో॥ **కేషుకేషుచ పుష్పేషు – ప్రభో కర్తుః స్పృహాతవ,**
**మాసికానితు పుష్పాణి శుభాని కథ యస్వమే.** 29

తా॥ ఓ ప్రభూ! మీరింకను ఏయే పుష్పములపై మక్కువ పడదురు. ఏయే మాసములం దేయే పుష్పములతో మిమ్ము పూజించిన శుభము కలుగునో నాకు చెప్పుడు.

శ్రీ ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడిట్లు చెప్పెను.

శ్లో॥ **పృష్టోఽహం యత్త్వయాదేవీ మమకౌతూహలం హితత్,**
**కథయామి ప్రయత్నేన లోకానాం హితకామ్యయా.** 30

తా॥ ఓ దేవీ! నీ వడిగిన విషయము నాకును ఉత్సాహమైనదే. కనుక లోకహితమునకై దానిని ప్రయత్నపడి చెప్పెదను వినుము.

శ్లో॥ **ఆషాఢస్యతు మాసస్య స్నాత్వాకృష్ణ చతుర్దశీ,**
**సకృచ్చ గుగ్గిలందగ్ధ్వా దత్వాపుష్ప సకుండికామ్.** 31

శ్లో॥ **నిర్భిత్వా[1] బ్రహ్మ లోకేషుతేఽపియాంతి పరాంగతిమ్.** 32

తా॥ ఎవడు ఆషాడమాసమున కృష్ణచతుర్థశినాడు స్నానముచేసి శుచియై కొద్దిగానైన గుగ్గిలముతో ధూపమువేసి తొడిమలతోడి మాలతో కూడిన పుష్పములతో నన్నర్చించునో వాడు బ్రహ్మలోకము దాటి పరమపదమును పొందును.

శ్లో॥ **శ్రావణస్య తుమాసస్య ఏకాహారేణ యోజనః,**
**అర్చయేత్ కరవీరేణ గోసహస్ర ఫలం లభేత్.** 33

తా॥ ఎవడు శ్రావణ మాసమున ఏకభుక్తముతో నుండి గన్నేరు పూలతో నన్నర్చించునో వానికి వేయి గోదానముల ఫలము లభించును.

శ్లో॥ **భాద్రపదస్య మాసస్య అపామార్గేణ యోర్చయేత్,**
**హంసధ్వజే నయుక్తేన విమానేన సగచ్ఛతి.** 34

తా॥ భాద్రపదమునందెవడుత్తరేణి పూలతోనన్ను పూజించునో వాడు హంస ధ్వజముతో కూడిన విమానమున పుణ్యపదమునకు వెళ్లును.

శ్లో॥ **అశ్వయుజస్య మాసస్య అర్కపుష్పైస్తు యోచయేత్,**
**మయూరధ్వజ యుక్తేన విమానేన సగచ్ఛతి.** 35

[1] నిర్భిద్య ఇతియుక్తమ్

తా॥ ఆశ్వీజమాసముననెవడు నన్ను జిల్లేడు పూలతో పూజించినో వాడు మయూర ధ్వజముతో కూడిన విమానమున వెల్లును.

**శ్లో॥ కార్తీకస్య తుమాసస్య క్షీరేణస్నాపయేన్మమ,**
**అర్చయేజ్జాతి పుష్పైస్తు శివం పశ్యన్నిరంజనమ్.** 36

తా॥ కార్తీకమాసమున నెవడు నన్ను పాలతో నభిషేకించి జాజి పూవులతో పూజించునో వాడు నిరంజనమైన శివపదమును దర్శించును.

**శ్లో॥ మార్గశీర్షస్య మాసస్య బుకేనార్చ యతేపునః,**
**సత్రై లోక్యమతిక్రమ్య యత్రాహం తత్ర గచ్ఛతి.** 37

తా॥ మార్గశిర మాసమందెవడు పొగడ పూలతో నన్ను పూజించునో వాడు ముల్లోకములు దాటి ఎచటనే నుందునో యచటికేతెంచును.

**శ్లో॥ పౌష్యస్యైవతు మాసస్య - ధుత్తూ రేణ తుయోర్చయేత్,**
**తుష్ఠేన సమయాదేవీ లభతే పరమం పదమ్.** 38

తా॥ ఓ దేవీ! పుష్యమాసమందెవడు నన్నుమ్మెత్త పూలతో తృప్తిగా పూజించునో అట్టివాడు పరమ పదమును పొందును.

**శ్లో॥ మాఘస్యైవతుయోదేవి హరంబిల్వేన అర్చయేత్,**
**బాలార్క శశియుక్తేన - విమానేన సగచ్ఛతి.** 39

తా॥ ఓ దేవీ! మాఘ మాసమందెవడు హరుని బిల్వదళములతో నర్చించునో వాడు లేతసూర్యుడు, చంద్రుడుగల విమానమున వెళ్ళును.

**శ్లో॥ ఫాల్గుణస్య తుమాసస్య గంధతోయేన స్నాపయేత్,**
**అర్చయేత్ ద్రోణ పుష్పేణ - ఇంద్రస్యార్ధా సనం లభేత్.** 40

తా॥ ఫాల్గుణ మాసమందెవడు నన్ను సుగంధ జలముతో నభిషేకించుచు తుమ్మిపూలతో పూజించునో వానికింద్రుని యొక్క అర్ధసింహాసనము లభించును.

**శ్లో॥ చైత్రే చైవ తతో మాసి - నృత్య గీతేన శంకరమ్,**
**యోర్చయేద్దర్భ పుష్పేణ లభేద్బహు సువర్ణకమ్.** 41

తా॥ చైత్ర మాసమందెవడు శంకరుని నృత్యగీతములతో సేవించుచు దర్భపూలతో పూజించునో వానికనేక సువర్ణములు లభించును.

**శ్లో॥ వైశాఖస్య చమాసస్య ఘృతేన స్నాపయేత్సదా,**
**అర్చయేచ్ఛుక్ల మందారై రశ్వమేధ ఫలం లభేత్.** 42

తా॥ వైశాఖ మాసమందెవడు నన్ను నేతితో నభిషేకించుచు తెల్లని మందారములతో పూజించునో వాని కశ్వమేధ ఫలము లభించును.

**శ్లో॥ జ్యేష్ఠమాసి తతోదధ్నా స్నాపయేత్సతతం నరః,**
**అర్చయేత్ పద్మపుష్పైణ సోఽపిగచ్ఛేత్ పరాంగతిమ్.** 43

తా॥ జ్యేష్ఠమాసమున ఏ నరుడు నన్ను నిరంతరము పెరుగుతో నభిషేకించుచు తామర పూవులతో పూజించునో వాడు గూడ పరమగతిని పొందును.

*వ॥ అథపుష్ప విశేషాణాం ఫలాని - శివధర్మే*

ఇక విశేష పుష్పములతో పూజించు ఫలము శివ ధర్మమున నిట్లు చెప్పబడినది.

**శ్లో॥ అర్కస్య పుష్పమేకంచ యః శివాయ నివేదయేత్,**
**దశదత్వాసువర్ణాని యత్ఫలం తదవాప్నుయాత్.** 44

తా॥ ఎవడు దిన దినము శివునొక జిల్లేడు పూవుతో పూజించునో అట్టి వానికి పది సువర్ణ ముద్రికలు దానము జేసిన ఫలము గలుగును.

**శ్లో॥ ఏవం పుష్ప విశేషేణ ఫలంత దధి కంభవేత్,**
**జ్ఞేయం పుష్పాంతరజ్ఞేన యథాస్మాత్తం నిబోధమే.** 45

తా॥ ఇదే విధముగ పుష్పములయొక్క గుణాధిక్యతను బట్టి వాని ఫలము గలుగును. వివిధ పుష్పములలో గల భేదమును దాని విశేషములను తెలిసికొనుము.

**శ్లో॥ అర్క పుష్ప సహస్రేభ్యః కరవీరం విశిష్యతే,**
**కరవీర సహస్రేభ్యో బిల్వపత్రం విశిష్యతే.** 46

తా॥ ఓ దేవీ! వేయి జిల్లేడు పూవులకంటె ఒక గన్నేరు ఉత్తమము. వేయి గన్నేరు పూవులకంటె ఒక మారేడు దళముత్తమము.

**శ్లో॥ బిల్వపత్ర సహస్రేభ్యః పద్మపుష్పం విశిష్యతే,**
**పద్మపుష్ప సహస్రేభ్యో - బు కపుష్పం విశిష్యతే.** 47

తా॥ వేయి మారేడు దళములకంటె ఒక తామరపూవు ఉత్తమము. వేయి తామరలకంటె ఒక పొగడపూవు మేలు.

**శ్లో॥ బు కపుష్ప సహస్రేభ్యః ఏకం దుత్తూరకం వరమ్,**
**దుత్తూరక సహస్రేభ్యో బృహత్పుష్పం విశిష్యతే.** 48

తా॥ వేయి పొగడపూవులకంటె ఒక ఉమ్మెత్తపూవు శ్రేష్ఠమైనది. వేయి ఉమ్మెత్తల కంటె ఒక ములకపూవు మేలైనది.

**శ్లో॥ బృహత్పుష్ప సహస్రేభ్యో - ద్రోణపుష్పం విశిష్యతే,**
**ద్రోణ పుష్ప సహస్రేభ్యః అపామార్గం విశిష్యతే.** 49

తా॥ వేయి ములక పూవులకంటె ఒక తుమ్మి పూవుత్తమము. వేయి తుమ్మి పూవులకంటే ఒక ఉత్తరేణు పూవు మేలు.

**శ్లో॥ అపామార్గ సహస్రేభ్యః కుశపుష్పం విశిష్యతే,**
**కుశ పుష్ప సహస్రేభ్యః శమీపుష్పం విశిష్యతే.** 50

తా॥ వేయి ఉత్తరేణు పూలకంటె ఒక దర్భ పుష్ప మధికము. వేయి దర్భపుష్పముల కంటె ఒక జమ్మి పూవు శ్రేష్ఠము.

**శ్లో॥ శమీపుష్ప సహస్రేభ్యః శ్రీమన్నీలోత్పలం వరమ్,**
**సర్వేషామేవ పుష్పాణాం ప్రబలంనీల ముత్పలమ్.** 51

తా॥ వేయి జమ్మిపూలకంటె లక్ష్మీప్రదమైన ఒక నల్లకలువ గొప్పది. పూవులన్నిటి యందు నల్లకలువ మిక్కిలి గొప్పది.

**శ్లో॥ నీలోత్పల సహస్రేణ యోమాలాం సంప్రయచ్ఛతి,**
**శివాయవిధి వత్కృత్వా తస్య పుణ్యాఫలం శృణు.** 52

తా॥ శివునకెవడు విధి విధానమున వేయి నల్లకలువలతో మాలను సమకూర్చి సమర్పించునో వానికి కలుగు పుణ్యాఫలమును వినుము.

**శ్లో॥ కల్పకోటి సహస్రాణి కల్పకోటి శతానిచ,**
**వసేచ్ఛివ పురేనిత్యం శివతుల్య పరాక్రమః.** 53

తా॥ అతడు శివునితో సమానమైన పరాక్రమము గలవాడై వందలకోట్ల కల్పములు, వేలకోట్ల కల్పములు నిత్యము కైలాసమున నివసించును.

**శ్లో॥ శేషాణాం పుష్ప జాతీనాం యత్ ఫలం పరికీర్తితమ్,**
**సతత్ఫలామపారేణ శివలోకే మహీయతే.** 54

తా॥ మిగిలిన పుష్పజాతులచే పూజించువారు అయా పుష్పజాతుల కెట్టి ఫలములు చెప్పబడినవో అయా ఫలానుసారముగా శివలోకమున కాపురముందురు.

**శ్లో॥ శమీపుష్పం బృహత్యాశ్చ కుసుమం తుల్య ముచ్యతే.**
**కరవీర సమాజీయా జాతీవిజయ పాటలాః.** 55

తా॥ జమ్మిపూవు వాకుడు ములక పూవునకు సమానమని చెప్పబడినది. మల్లె, మద్ది, కలిగొట్టు గన్నేరుకు సమమని తెలియవలెను.

**శ్లో॥ శ్వేతమందార కుసుమం సిత పద్మేన తత్సమమ్,**
**నాగచంపక పున్నాగాః ధుత్తూరక సమాః స్మృతాః.**

తా॥ తెల్లమందారము /తెల్లజిల్లేడు, తెల్లతామరకు సమమని, పొన్న, సంపెంగ – సురపొన్నయివి దత్తూరమునకు సమమని తలచబడినవి.

*తథా శివధర్మ సంగ్రహే – అటులే శివధర్మ సంగ్రహమునందు.*

**శ్లో॥ నాస్తి పాపసమం శత్రుర్నచ ధర్మ సమస్సఖా,**
**న చరుద్రాత్ పరాదేవా నపుష్పం కనకాదపి.** 56

తా॥ పాపమునకు సమమైన శత్రువు, ధర్మమునకు సమమైన మిత్రుడు, రుద్రునికి సమమైన పరదైవము లేరు. అట్టులే సంపెంగకు సమమైన పుష్పము లేదు.

*శివధర్మే – శివధర్మమునందు*

**శ్లో॥ మాలాభిర్వా సుగంధాభిర్యో లింగం పూజయేన్నరః,**
**సవేదికా విశేషేణ సోఽనంత ఫలమశ్నుతే.** 57

తా॥ ఏ నరుడు మాలచేతగాని లేదా పరిమళ పుష్పములచేతగాని శివలింగమును విశేష విధిచే పూజించునో, అట్టివాడినంత ఫలమనుభవించును.

**శ్లో॥ బిల్వపత్రై రఖం డైశ్చ, సకృల్లింగం ప్రపూజయేత్,**
**సర్వపాప వినిర్ముక్తః శివలోకే మహీ యతే.** 58

తా॥ ఎవడు ఒకసారియైనను అఖండమైన మారేడు దళములతో శివుని భక్తిగలవాడై పూజించునో వాడు సమస్తమైన పాపములనుండి విడివడి శివలోకమును పొందును.

**శ్లో॥ దత్తూరకైశ్చ యోలింగం సకృత్పూ జయతేనరః,**
**సగోలక్షఫలం ప్రాప్య – లభతే పరమం పదమ్..** 59

తా॥ ఏ మానవుడొకసారియైనను భక్తిశ్రద్ధలతో దత్తూరమున శివలింగమును పూజించునో యతడు లక్షగోవులను దానము చేసిన ఫలమును పొందినవాడై ఉత్తమగతిని చెందును.

**శ్లో॥ బృహతీ కుసుమైర్భక్త్యాయోలింగం సకృదర్చయేత్,**
**గృహమయుత దానస్య ఫలంప్రాప్య శివంవ్రజేత్.** 60

తా॥ ఎవడు భక్తితో శివలింగమును ఒక తూరి ములక పూలతో పూజించునో వాడు పదివేల గోవులు దానము జేసిన ఫలము లభించి శివుని చేరును.

**శ్లో॥ మల్లికోత్పల పద్మాని జాతీపున్నాగ చంపకమ్,**
**అశోకశ్వేత మందార కర్ణికార ఖకానిచ. 61**

తా॥ మల్లెలు, కలువలు, తామరలు, జాజి, పొన్న, సంపెంగ, అశోకము, తెల్లని మందారము (తెల్ల జిల్లేడు కూడ) కొండగోగు పొగడ.

మతాంతరమున - అశోక = నరమామిడి, శ్వేత = చేమంతి, మందార = జాడిద, కర్ణికార = రేల,

**శ్లో॥ కరవీరార్క మందార శమీత గరకేసరాః,**
**కుశాపామార్గ కుముద - కదంబ ద్రోణ జైరవి. 62**

తా॥ గన్నేరు, జిల్లేడు, పారిజాతము, జమ్మి, గ్రంధి తగరము, నాగకేసరము, దర్భ, ఉత్తరేణు, కలువ, కడిమి, తుమ్మి.

**శ్లో॥ పుష్పైర్యేతైర్యయ థాలాభం యోనరః పూజ యేచ్ఛివమ్,**
**సయత్పుణ్య మవాప్నోతి - తదేకాగ్ర మనాఃశృణు. 63**

తా॥ ఈ పుష్పజాతులలో లభించిన వానిని తెచ్చి యెవడు శివుని పూజించు చుండునో అతడెట్టి పుణ్యమును పొందునో చెప్పెదను ఏకాగ్రచిత్తమున వినుము.

**శ్లో॥ సూర్యకోటి ప్రతీకాశై ర్విమానైః సర్వకామదైః,**
**పుష్పమాలా పరిక్షిప్తైర్గీతవాదిత్రనిస్వనైః. 64**

తా॥ అన్ని కోరికలిచ్చునది, పూలదండలతో నిండినది కోటి సూర్యులతో సమానమైన కాంతి గలిగినది యను విమానమందు గీతములు వాద్యములయొక్క ధ్వనులతో -

**శ్లో॥ తంత్రైర్మధుర వాద్యైశ్చ స్వచ్ఛందం గగనాలయే,**
**రుద్రకన్యా సమాకీర్ణైః దేవదానవ దుర్లభైః. 65**

తా॥ మధురమైన వాద్యములు మ్రోగుచుండగా దేవతలకును దానవులకును దుర్లభమైనట్టి రుద్రకన్యలతో చుట్టబడినవాడై తన ఇష్టానుసారముగా నాకాశమున నెగురుచు -

**శ్లో॥ ఉద్ధూయమానశ్చమరైః ష్టూయమానస్సురా సురైః,**
**పగచ్ఛతి పురందివ్యం యత్రవారుచితం భవేత్. 66**

తా॥ చామరములచే వీవబడుచు దేవతలచేత దానవులచేత పొగడబడుచు ఎక్కడ తనకు తగియుండునో ఆ దివ్యమైన పురమునకు అతడు వెళ్ళును.

**శ్లో॥ యైస్సర్వాపిహ కుసుమైజలస్థలరుహైః శివమ్,**
**సంపూజ్య ప్రోక్షితైర్భక్త్యా శివలోకే మహీయతే.** 67

తా॥ ఎవడు మెట్టనగాని, నీటిలోగాని పుట్టిన పూలతో శివుని భక్తితో ప్రోక్షించి పూజించునో వాడు శివలోకమును పొందును.

**శ్లో॥ శివస్యోపరియః కుర్యాత్ సుఘనం పుష్పమండనమ్,**
**శోభితం పుష్పస్రగ్దామై రాపీఠాంతం ప్రలంబిభిః.** 68

తా॥ ఎవడు శివునిపై గొప్పగా పుష్పాలంకారమును రచించునో పాదపీఠము వరకు వ్రేలాడునట్లు నిడుపైన దండలతో నెవడు శివలింగము నలంకరించునో - అతడు.

**శ్లో॥ అత్యాశ్చర్యైర్గృహయానై ర్దివ్య పుష్పోప శోభితైః,**
**సర్వైఃపరిచితైః శ్రీమానాస్తే శివపురేసుఖీ.** 69

తా॥ దివ్యమైన పుష్పములతో నలంకరింపబడిన అత్యాశ్చర్యకరమగు దివ్యమైన విమానము నెక్కి శివపురమునకు వెళ్లి సమస్తమైన పరిచితులతో సుఖముగా నుండును.

**శ్లో॥ అనేకాకార సంయుక్తం యః శివేకుసుమం గృహమ్,**
**కుర్వీత పర్వకాలేషు విచిత్ర కుసుమోజ్జ్వలమ్.** 70

తా॥ ఎవడు పర్వకాలములందు శివునకు పుష్పములతో విచిత్రమైన ఉజ్జ్వల గృహములు వివిధాకారములుగా నిర్మించునో లేదా శివాలయముల నటులలంకరించు చుండునో-

**శ్లో॥ సపుష్పకవిమానేన సవాస్ర పరివారితః,**
**దివ్యస్త్రీ, సుఖ సంభోగ క్రీడారతి సమన్వితః.** 71

తా॥ అతడు వేయిమంది పరివారముతో పుష్పక విమానమున సంచరించుచు దివ్య స్త్రీలయొక్కసుఖ సంభోగములతో కూడియుండును. (ఈ నాడీ పుష్పాలంకరణ యొక కళగా గూడ రాణించుచున్నది.)

**శ్లో॥ అక్షయం మోదతేకాల మతిరస్కృత శాసనః,**
**శివాది సర్వలోకేషు యత్రేష్టం తత్రయాతి సః.** 72

తా॥ మరియు అతడు అక్షయమైన యనంతకాలమువరకు తిరుగులేని యధికారముగలవాడై కైలాసాది సమస్తలోకము లందెచటికి నిష్టమున్న నచటికి పోవుచుండును.

## శివధర్మ సంగ్రహే

(శివధర్మ సంగ్రహమునందు)

**శ్లో॥ సకృద్దత్తే ఋతేదేవి గోసహస్ర ఫలం లభేత్,**
**పక్షేణ యోగీభవతి మాసేనతు దివంవ్రజేత్.** 73

తా॥ ఓ దేవీ! ఎవరు దినదినము ఒకపొగడపూవుతో శివలింగమును పూజించునో వానికి వేయి గోవులను దానముచేసిన ఫలము లభించును. దిన దిన మొక పొగడ పూవుతో పక్షము దినములు శివుని పూజించిన వాడు యోగి యగును. నెల దినములు పూజించిన వాడు స్వర్గ సుఖములందును. అనగా నిక యెల్లకాలము పూజించు వారి పుణ్యఫలమేమని యనవలెననుట.

**శ్లో॥ మాస ద్వయేన చాప్నోతి - క్రతూనాం ఫలముత్తమమ్,**
**త్రిభిర్మాసైః ప్రపద్యేత బ్రహ్మలోక మనుత్తమమ్.** 74

తా॥ రెండు నెలలు పూజించిన యెడల యజ్ఞము చేసిన ఫలము కలుగును. మూడు నెలలు పూజించిన యెడల నుత్తమమగు బ్రహ్మలోకమును పొందును.

**శ్లో॥ చతుర్భిః సిద్ధి మాప్నోతి యోగసిద్ధించ పంచభిః,**
**షణ్మాసేన నరోయాతి రుద్రలోకం న సంశయః.** 75

తా॥ నాలుగు నెలలు పూజించిన వానికి కార్యసిద్ధి కలుగును. ఐదు నెలలు పూజించిన యెడల యోగసిద్ధి కలుగును. ఆరునెలలు పూజించినవాడు నిస్సంశయముగా రుద్రలోకమునకు వెళ్లును.

**శ్లో॥ రుద్రాకృతి ధరో భూత్వా చంద్రార్థ కృతశేఖరః,**
**ప్రయాతి వృషయానేన ద్వితీయ ఇవ శూల ధృత్.** 76

తా॥ ఆరు మాసములటుల దీక్షతో శివునర్చించిన వాడు రుద్రరూపమును పొంది తలపై అర్ధ చంద్రుని ధరించి వృషభము నెక్కి రెండవ శివునివలె సంచరించుచుండును.

*వ॥ అథశివే విహిత పత్రాణి - లింగపురాణే*

తా॥ ఇక శివునకు ప్రియమైన పత్రములను గురించి లింగపురాణమున నిటుల చెప్పబడినది.

**శ్లో॥ బిల్వపత్రం శమీపత్రం, భృంగరాజస్య పత్రకమ్,**
**అటరూషస్య పత్రంచ, పత్రం కింశుక చేలితమ్.** 77

తా॥ మారేడు, జమ్మి, గుంటగలగర - అద్దసరము మరియు అశోకపత్రములు లేక వాని పట్ట -

**శ్లో॥ తమాలస్య చపత్రంచ, దేవపత్రిక సంభవమ్,**
**ఉన్మత్త శ్వేత కృష్ణంచ పత్రంచ కమలస్యచ. 78**

తా॥ తమాలము, చీకటి చెట్టు, ఉలిమిడి, కానుగు, నేలయుసిరి, మాచిపత్రి నల్లఉమ్మెంత, తెల్ల ఉమ్మెంత, తామర ఆకు.

**శ్లో॥ గంగాపత్రిక పత్రంచ - పత్రం కల్హార కస్యచ,**
**జలకల్హారి కాపత్రం - పత్రం వాహేమ రూపకమ్. 79**

తా॥ గంగాపత్రి (నిద్రభంగి) నీటికలువ - మెట్టకలువ ఆకులు లేదా సంపెంగ పత్రి.

**శ్లో॥ శతపత్రం సదా ప్రోక్తం గంధారం ఖక పత్రకమ్,**
**పత్రమౌ దుంబరం చైవ - గ్రామశిఖ్యాశ్చ పత్రకమ్. 80**

తా॥ శతపత్రం = తామర, గంధారమ్ = చందనము, పొగడ, మేడి. గ్రామ శిఖ్య.

**శ్లో॥ ద్రోణా పామార్గ పత్రంచ, పత్రంచ ఖదిరస్యచ,**
**యేషాం పత్రైః శివే పూజా తేషాం పుష్పైశ్చ సర్వదా. 81**

తా॥ తుమ్మి, ఉత్తరేణి, చంద్ర అనువాని ఆకులు మరియు పూవులతో శివుని పూజింపవచ్చును. అనగా పైవాని పుష్పములు లభింపనపుడు పత్రినైనను ఉపయోగింప వచ్చుననుట.

**శ్లో॥ రసాలకిం శుకాశోక దూర్వాయాశ్చ పురాల్తైః,**
**స్యాదే తైశ్చ సదాపూజా అభావేన సదాశివే. 82**

తా॥ పైని చెప్పబడినపూలుగాని, పత్రిగాని లభింపనపుడు మామిడి - మోదుగు - అశోకము, లేతగరిక, పురాలకు అనువానితో కూడ శివుని పూజింపవచ్చును.

*వ॥ అధ పుష్ప దాన ప్రకారః జ్ఞానమాలాయామ్.*

తా॥ ఇక పుష్పదాన విధానమును గురించి జ్ఞానమాల యందిట్లు చెప్పబడినది.

**శ్లో॥ పత్రం వాయదివాపుష్పం ఫలంవేష్ప మధోముఖమ్,**
**దుఃఖ దంతత్సమాఖ్యాతం యధోత్పన్నం నివేదయేత్. 83**

తా॥ పుష్పమునుగాని ఫలమునుగాని దైవమునకు నివేదించునపుడు దాని ముఖము బోరగిలబడరాదు. అటు బోరగిలబడునట్లు చేసిన నివేదనము కర్తకు దుఃఖమును కలిగించునే కాని సత్ఫలదాయకముగాదు.

తధా - అటులే.

**శ్లో॥ అదోముఖార్పణం నేష్టం, పుష్పాంజలి విధానతత్.**

*వ॥ అంజలిదానేఽ దోషముఖతా నదోషాయేత్యర్థః -*

తా॥ దోసిలితో పుష్పములనుగాని, పత్రినిగాని, ఫలములనుగాని నివేదించునపుడు బోరగిలబడినను దోషముగాదు.

అధకాలాః - శివధర్మే శివధర్మమునందు శివార్చనకు నియమింపబడిన సమయము లేవనగా--

**శ్లో॥ కనకాది[1] కదంబాని రాత్రౌ దేయాని శంకరే.** 84

తా॥ ఉమ్మెంత పూలుగాని, కడిమిపూలుగాని శివునకు రాత్రివేళ సమర్పింపవలెను.

**శ్లో॥ దివాశేషాది పుష్పాణి అర్ధరాత్రే[2] చమల్లికా,**
**ప్రహరం తిష్ఠ తేజాతీ కరవీర మహర్నిశమ్.** 85

తా॥ మిగిలిన పూలతో పగటియందును, మల్లితో రాత్రియందును, జాజితో మూడవ జామునందును, గన్నేరుతో నెల్లవేళలందును శంకరుని పూజించవలెను.

*వ॥ రాత్రౌదేయాని - త్రోట నీయానీతిసాగరః*

తా॥ రాత్రౌ దేయాని యనగా కోయదగినవని సాగరుని యభిప్రాయము.

*వ॥ రాత్రౌదేయాని పూజనీయానీత్యా చారచింతామణికారః*

తా॥ రాత్రౌదేయాని యనగా పూజింపదగినవని యాచారచింతామణికారుని యభిప్రాయము.

*అధకామ్యే - శివధర్మ సంగ్రహే - పిమ్మట కామ్యములను గురించి శివధర్మ సంగ్రహమునందు.*

నందికేశ్వర ఉవాచ - నందికేశ్వరుడిటుల చెప్పెను.

---

*1. కనకాని - ఇతి క॥ ఖ॥ పుస్తకయోః*

2. అర్ధరాత్రౌ - ఇతిమాతృకాను

శ్లో॥ అకామాభ్యర్చితం లింగమే తదుక్తం ఫలంమయా,
కామానాభ్యర్చ మానస్తు శృణుతస్యాపి యత్ఫలమ్. 86

తా॥ కోరికలు లేకుండ శివుని పూజించిన వాడు పొందదగిన ఫలితములను గురించి చెప్పితిని. ఇకపైన కోరికలతో శివుని యారాధించువాడు పొందదగిన ఫలములను గురించి వినుము.

శ్లో॥ బకేన వరదోదేవః కరవీరైర్ధ నప్రదః,
అర్కేణ శ్రియమా ప్నోతి - మోక్షం దుత్తూరకేణతు. 87

తా॥ పొగడ పూలతో పూజించిన ఈశ్వరుడు వరములిచ్చును. గన్నేరుతో పూజించిన ధనమిచ్చును. జిల్లేడుతో పూజించినసంపదలు, ఉమ్మెత్తపూల పూజించిన మోక్షమును పొందును.

శ్లో॥ నీలోత్పలైర్ఛ పే ద్భోగో యోఽర్చయేల్లింగ ముత్తమమ్,
రక్తాబ్జైః ప్రాప్నుయాద్రాజ్యం పుండరీకైశ్చ చక్రిణమ్. 88

తా॥ నల్లకలువతో శ్రద్ధతో శివలింగమును పూజించినవాడు సుఖమును పొందును. ఎర్రతామరలతో పూజించిన రాజ్యము, తెల్లతామరలతో పూజించిన చక్రవర్తిత్వము ప్రాప్తించును.

శ్లో॥ చంపకైః సర్వకామావి పున్నాగైర్నాగ కేసరైః,
ఈప్సితాన్ లభతే కామాన్ తథాకేసర దామకైః 89

తా॥ సంపెంగ విరజాజి నాగకేసరములతో పూజించిన యెడల సమస్తమైన కోరికలు పొందును. అదే విధముగా కేసరిపుష్పములతో పూజించిన యీప్సితార్థములు లభించును.

శ్లో॥ మంత్రసిద్ధి మవాప్నోతి యోర్చయేత్ గంధపుష్పకైః,
యోఽర్చయేత్ పరమేశానం సితార్కేణ తథైవచ. 90

తా॥ పరమేశ్వరుని గంధపుష్పము, అశోకము, ఊడుగు, ఎరిగి మరియు సిత్కారము, తెల్లజిల్లేడుతో పూజించినవానికి మంత్రసిద్ధి కలుగును.

శ్లో॥ సర్వాన్ కామానవాప్నోతి యోఽర్చయేత్ గంధపుష్పకైః,
కుబ్జకైర్వి పులోలాభః సౌభాగ్యాయచ వారుణీ. 91

తా॥ సుగంధ భరితమైన పుష్పములతో పూజించిన వానికి సమస్తమైన కోరికలు నెరవేరును. రోజా పుష్పములతో పూజించిన పుష్కలమైన లాభమును, వారుణీ–పెద్ద దంతి ప్రత్తిపూలతో పూజించిన సౌభాగ్యము ప్రాప్తించును.

శ్లో॥ కన్యాకామస్తు జాతీభిర్యోఽర్చయే త్పరమేశ్వరమ్,
లభతే చోత్తమాం కన్యాం షణ్మాసేన నసంశయః. 92

తా॥ కోరిన కన్యను పొందుట కొరకు పరమేశ్వరుని సన్నజాజి పూలతో పూజించిన వానికి ఆరుమాసములలో నుత్తమ గుణవతి యగు కన్య లభించును. ఇందుకు సంశయము లేదు.

శ్లో॥ మల్లికాజ్ఞా నకర్మార్థ మర్చయంతో మహేశ్వరమ్,
లభంతే పరమం జ్ఞానం సంసార భయనాశనం. 93

తా॥ జ్ఞాన ప్రాప్తికై పరమేశ్వరుని మల్లెపూలతో పూజించిన వాడు సంసార భయమును తొలగించునట్టి పరమాత్మ జ్ఞానము పొందును.

శ్లో॥ పుత్రకామాయ కుంశైస్తు అర్చయేచ్ఛుద్ధమానసః,
లభతే బహు పుత్రత్వం, ధనంకీర్తిం చిరాయుషమ్. 94

తా॥ పుత్రులు కావలెనని కోరువాడు పవిత్రమైన మనస్సుగల వాడై మొల్లపూలతో శివుని పూజించినచో దీర్ఘాయుష్మంతులు మరియు ధనవంతులైన పుత్రులను పొందును.

శ్లో॥ అరోగ్యం కుశపుష్పైస్తు - అశోకైః ప్రియసంగమ్,
కర్ణికారైః ధనం విద్యా ద్వశ్యార్థే ద్రోణ పుష్పకమ్. 95

తా॥ దర్భపూలతో నారోగ్యము, అశోక పుష్పములతో ప్రియురాలి సంగమము, రేలపూవులతో ధనము తుమ్మిపూలతో వశీకరణ సిద్ధి ప్రాప్తించును.

శ్లో॥ కదంబైనార్చయే ల్లింగం సతతం నియతవ్రతః,
శత్రూణాంవశకామాయ నిత్యమేవ ప్రదాపయేత్. 96

తా॥ శత్రువులను జయించ నిచ్ఛగలవాడు నియమవ్రతుడై ప్రతి దినము శివలింగమును కడిమిపూవులతో పూజించవలెను.

శ్లో॥ నశ్యంతి వ్యాధ యస్తస్య యోఽర్చయేదతి ముక్తకైః,
సింధు వారస్య పుష్పైణ బద్ధోముచ్యేత బంధనాత్. 97

తా॥ బండి గురివెంద పూలతో పూజించిన వానియొక్క వ్యాధులన్నీ నశించును. వావిలి పూవులతో పూజించిన ఎడల బద్ధుడైనవాడు బంధవిముక్తుడగును.

శ్లో॥ అంకటాసితపర్ణాని నిర్గంధ కుసుమానిచ,
తాని శత్రు వినాశాయ - దేవదేవాయ కల్పయేత్. 98

తా॥ శత్రునాశమును కోరువాడు నల్లని ఆకుల తోడను వాసనలేని పూలతోడను శివ లింగ ను పూజించవలెను.

శ్లో॥ పీతకానితు పుష్పర్భే పుష్పాణి విజయాయచ,
నిత్యమేవతు యోదద్యాత్ సతత్కామమ వాప్నుయాత్. 99

తా॥ పుష్టిని విజయమును ఆకాక్షించువాడు ప్రతిదినము కేసరి పుష్పములతో శివుని పూజించినచో వాడు శరీర దార్ఢ్యమును జయమును పొందును.

శ్లో॥ జలజాని తు పుష్పాణి వశ్యార్థేతు ప్రకల్పయేత్,
నీలరక్తాని యాన్యేవ తానివశ్య కరాణితు. 100

తా॥ వశీకరణమును కోరువాడు తెల్లతామరలతో పూజించవలెను. నల్లనివి లేదా ఎర్రనివి కూడ వశీకరణమున కుపయోగింపవచ్చు.

శ్లో॥ సర్వకామ ప్రదంబిల్వం దారిద్ర్యస్య విమోచనమ్,
బిల్వపత్రాత్ పరంనాస్తి యేనతుష్యతి శంకరః 101

తా॥ బిల్వదళము దారిద్ర్యమును పారద్రోలి సమస్త కోరికలను ప్రసాదించును. శంకరుని తృప్తి పరచుటలో బిల్వమున కంటెను మించినది లేదు.

శ్లో॥ విజయార్థే దమనకం యోజయోన్నియమస్థితః,
దమనార్థీరిపూన్ యస్తు అర్చయేద్వృషభధ్వజమ్. 102

తా॥ విజయమును కోరువాడు నిత్యము దవనముతో వృషభధ్వజుని నియమ నిష్ఠలతో పూజింపవలెను. అట్టివానిచే నిశ్చయముగా శత్రువులు జయింపబడుదురు.

శ్లో॥ సుఖం మరువకేణైవ జంబూటైః సర్వకామ దః,
తిలకో ధన కామాయ గోకామాయ చవంకులీ. 103

తా॥ మరువముతో పూజించినసుఖము కలుగును. జంబూటము=నేరేడు ఆకుతో పూజించిన అన్నికోరికలు తీరును. ధనము కోరువాడు లొద్దుగపూలతోను గోసంపద కోరువాడు పొగడపూలతోను పూజించవలెను.

శ్లో॥ సౌఖ్య దశ్చాపితగరః కింకిరాతశ్చ కామదః,
ఆరోగ్యంచ ధనం చైవ ఫలినీ కామదాస్మృతా. 104

తా॥ సౌఖ్యము కొరకు శివుని గ్రంధి తగరముతోను, అభీష్ట సిద్ధికై గోరింట పూలతోను పూజించవలెను. ఆరోగ్య సౌభాగ్యములను ఫలిని గోరింట ప్రసాదించునని చెప్పబడినది.

శ్లో॥ శాలః ప్రియకరశ్చైవ కిం శుకాదాయురాప్నుయాత్,
హస్త్యశ్వ పశుకామాస్తు - కుటజినార్చ యేచ్ఛివమ్. 105

తా॥ మద్ది పూలతో పూజించిన కోరికలు నెరవేరును. మోదుగు బూరుగు పూలతో పూజించిన ఆయుష్యమును వృద్ధి చేయును. ఏనుగులను గుఱ్ఱములను కోరువాడు శివుని కొడిశ పూలతో పూజించవలెను.

**శ్లో॥ కర్పూరం దమకం దద్యాచ్ఛత్రూ ణాంచ వినాశనే,**
**నశ్యంతి శత్రవః శీఘ్రం దేవదేవస్య పూజనాత్.** 106

తా॥ గందకచూరములు దమనముతో పూజించిన అతి శీఘ్రముగా శత్రు సంహార మగును.

**శ్లో॥ శ్యామాచారోగ్య దానిత్యం జపాపుష్పంత థైవచ,**
**కురంట కస్య వశ్యార్థే నిత్యం లింగం ప్రపూజయేత్.** 107

తా॥ ఆరోగ్యము పొందుట కొరకు దాసానిపూలు మరియు గరికపూలతో పూజించవలెను. వశీకరణము కోరువాడు పచ్చగోరింట పూలతో శివలింగమును ప్రతి దినము పూజించవలెను.

**శ్లో॥ విద్వేషయూధి కాయోజ్యా దేవదేవే మహేశ్వరే,**
**కేతకీ శత్రు నాశాయ, క్రుద్ధో లింగం తుయోఒర్చయేత్.** 108

తా॥ విద్వేషమునకు మహేశ్వరుని అడవి మొల్ల పూలతోను శత్రు వినాశారము క్రోధము కలుగుటకు మొగిలిపూలతోను పూజించవలెను.

**శ్లో॥ సర్వకామ ప్రదాప్పాద్యా[1] వ్యాఘ్రుదేవి ప్రకీర్తితా,**
**జ్యోత్స్నా కరీతథైవేహ నిత్యమేవతు కామదా.** 109

తా॥ ఓ దేవీ! పాకుడు పూలతో శివుని పూజించిన వానికి సమస్తమైన కోరికలు నెరవేరునని ప్రసిద్ధి. అటులే పొట్లపూలతో పూజించిన వాని కోరికలు గూడ నెరవేరును.

**శ్లో॥ వాసకేనార్చయేద్దేవం, బలమాయుశ్చ వర్ధతే,**
**యుంటికా సుఖదానిత్యం యధాచాప్సర పంచకం.** 110

తా॥ అడ్డసరము పూలతో పూజించిన బలము ఆయుష్యము వృద్ధి చెందును. తెల్లగోరంట పూలతో పూజించిన నిత్య సుఖము నిచ్చును. ఆ విధముగనే అప్సర మరియు సంపెంగతో గూడ పూజించినను నిత్య సుఖము సిద్ధించును.

**శ్లో॥ డింభకం వ్యాధినాశార్థ మశ్వకర్ణం తథైవచ,**
**జయంతీ జయ కామాయ శ్వేతాచగిరి కర్ణికా.** 111

---

1. ప్రాప్యా - ఇతిమాతృకాను

తా॥ వ్యాధి నివారణార్థము డింభకము (లొద్దుగ) దుందిలము మరియు అశ్వకర్ణము తెల్లమద్ది (మద్ది), పూలతో పూజించవలెను. జయమును కోరువాడు జయంతి (పెద్ద దూలగొండి), సోమెంద - తెల్లవావిలి మరియు శ్వేతగిరి కర్ణిక; తెల్లదింటెన - విష్ణుకాంత పూలతో పూజించవలెను.

శ్లో॥ విద్వేషోచ్చాటనార్థాయ, నింబపుష్పైణ చార్చయేత్,
భండీచా కర్ణికీ యోజ్యా మదంతీచ జయాభవేత్. 112

తా॥ శత్రువు పొగరణచుటకు, ఉచ్చాటనకు వేపపూతతో అర్చించవలెను. సమ్మోహనమునకు మంజిష్ఠ పుష్పము, విజయార్థ ముమ్మెంత పూవులు అర్చనలో వినియోగించవలెను.

శ్లో॥ ఋషి పుష్పైరుద్ర జటీహంతి సర్వానుపద్రవాన్,
శణపుష్పం చయత్ ప్రోక్తం కోకిలాక్షం తదైవచ. 113

తా॥ ఋషి పుష్పి (అగస్త్య అనగా అవిసె); రుద్రజటీ (రుద్రజడ, గగ్గెరపత్తి); సర్వోపద్రవముల నశింపజేయును. వృణ పుష్పం (జనుపపూలు); కోకిలాక్షం (గొలిమిడి పూల) తో శివుని పూజించినను సర్వోపద్రవములు నశింపజేయును.

శ్లో॥ సర్వశుక్లాతుశాం త్యర్థే సర్వపీతంతు పౌష్టికమ్,
కృష్ణ మైవాభి చారేచ, దేవదేవాయ కల్పయేత్. 114

తా॥ అన్ని విధముల శాంతి కర్మలకు తెల్లని పువ్వులతోను, శారీరక, మానసిక తుష్టి పుష్టులు కలుగుట కొరకు పసుపు పచ్చని పుష్పముల తోడను - అభిచార కర్మలకు నల్లని పూలతోడను శివుని పూజింపవలెను.

శ్లో॥ పత్రం పుష్పం ఫలంతోయం, తృణం మైవత థామునే,
ప్రత్యహంశం భవేద్యాన్నాసౌ దుర్గతి మాప్నుయాత్. 115

తా॥ ఓ మునీశ్వరా! ప్రతి దినము శివునకు పత్రముగాని, పుష్పముగాని, ఫలమునుగాని చివరకు జలమునుగాని గడ్డిపరకనుగాని భక్తిశ్రద్ధలతో సమర్పించినవారు ఎన్ని జన్మ లెత్తినను కష్టముల పాలుగారు.

## అథ నిషిద్ధాని శివధర్మే

*(పిమ్మట నిషిద్ధములు శివధర్మములో ఈ క్రింది విధముగా తెలుపబడినది)*

శ్లో॥ కేతకీ చాతిముక్తంచ, కుందం యూథీ మదంతికా,
శిరీష సర్జబంధూకం కుసుమాని వివర్జయేత్. 116

తా॥ మొగిలి - మాధవి - మల్లి - అడవిమల్లి, సన్నజాజి, మదంతిక(ఉమ్మెంత), దిరిసెన - సాల - మంకెన - అనువాని పుష్పములను శివార్చనలో విసర్జింపవలెను.

**శ్లో॥ వాకుచీపత్రి కుసుమం కరటేంద్ర. సముద్భవమ్.**
**వైభీతికాని పుష్పాణి - పత్రాణి వ విసర్జయేత్.** 117

తా॥ బావంచి ఆకులు పూలు - కానుగ పూలు - తాండ్ర యొక్క ఆకులు పూలు గూడ శివార్చనలో విసర్జించవలెను.

## కార్తిక మాహాత్మ్యే

(కార్తికమాహాత్మ్యము నందు)

**శ్లో॥ జపా[1] కుంద శిరీషైశ్చ యూథికా మాలతీ తథా.**
**కేతకీభవ పుష్పైశ్చ - నైవార్చ్యః శంకరస్సదా.** 118

తా॥ దాసాని - మల్లె - దిరిసెన - అడవిమల్లె - సన్నజాజి - మొగిలి పూలతో శంకరుని ఎప్పుడును పూజింపగూడదు.

*వ॥ సదేతి నిత్య పూజాయామిత్యర్థః కామ్యేనిషిద్ధ నామాపి విధాన శ్రవణాత్ - కుందంతు వర్షవ్యాపి శివపూజాయాం మాఘమాసి విహితమితి - ఇత్యాచార చింతామణిః -*

తా॥ నిత్య పూజలో నిషేధింపబడిన పుష్పవములను శివార్చన కుపయోగింపకూడదు. కనుక సదా యనగా నిత్యపూజయని యర్థము. కామ్యముతో గూడిన పూజలందు నిషేధింపబడిన పుష్పములను శివార్చన కుపయోగించవచ్చునని పెద్దల మాట. కుంద= వసంతకాలపు మల్లె సంవత్సరమున మాఘమాసము నందర్హమైనదిగా నుండును అని ఆచార చింతామణిలో చెప్పబడెను.

## లింగపురాణే

(లింగపురాణమునందు చెప్పబడిన విషయమేమనగా)

**శ్లో॥ సర్వబంధూక పుష్పాణి - కేంద్రాయుధి మదంతికా,**
**కేతకీజాతి పుష్పంచ - శ్వేతా చైవా పరాజితా.** 119

తా॥ ఎర్రమద్ది, మందార, విషముష్టి, అడవిమొల్ల, ఉమ్మెంత, మొగిలి మల్లె మరియు తెల్లని విష్ణుకాంత.

---

*1. జవా - ఐతిమాతృకాను*

**శ్లో॥ ప్రోషితా రక్తశ్వేతాచ - తథా ఖండిక పుష్పకైః,**
**ష్వర్ణామగర్భా దాపశ్చై ర్ప్రభీతి కుసుమేవవ. 120**

తా॥ పోషితా (గులాబీలు); ఎర్రనివి - తెల్లనివి, తెల్లదింటెన, మంజిష్ఠ, దిరిసెన, రుద్రాక్ష, తాని అను చెట్లయొక్కపూలు.

**శ్లో॥ పూజయిత్వా తథా పుష్పైరేభిశ్చైవ నరసదా,**
**అవీచి నరకేపాపం పచేదేవం నసంశయః. 121**

తా॥ పైని చెప్పబడిన పూవులతో శివుని పూజించి అభిషేకించినను అవీచియను నరకము పాపము నశించుననుటలో సంశయము లేదు.

**శ్లో॥ కపిత్థం కేతకిపుష్పం మాందివీకాష్ట పాటలా,**
**నింబపుష్పం కరంజంచ - ధాతకీ పుష్పమేవచ. 122**

తా॥ వెలగ, మొగిలి, మాందిని, (మాకందీయమను శాకము; గంజాయి), కాష్టపాటల (తెల్లకలిగొట్టు), వేప, కానుగ, ఆరె పూవులు.

**శ్లో॥ శిరీషగుంజలా పుష్పమతిముక్తంచ వర్జయేత్, 122½**

తా॥ దిరిసెన, గురివెంద, పూలగురివెంద పూలను విడిచిపెట్టవలెను.

వ॥ కింతు పరమ భక్తానామిహ విహితా విహిత విచారోనాస్తి తదుక్తం పుష్పాధ్యాయే-

తా॥ అయితే పరమభాగవతులైన వారి విషయమున విహితా విహితములను గురించి పుష్పాధ్యాయము నందు విచక్షణ కూడదని చెప్పబడినది.

**శ్లో॥ శుభంవాప్య శుభం వాపి - ఫలపుష్పసమన్వితమ్,**
**భక్త్యానివేదయేత్ సర్వం వా శుభం కించి దాప్నుయాత్. 123½**

తా॥ నిషధింపబడినవిగాని, నిషేధింపబడనివిగాని పుష్పములతో శివుని భక్తిశ్రద్ధలతో పూజించినవాడు కష్టములను పొందడు.

**అన్యత్రాపి - ఇతరగ్రంథములందున**

**శ్లో॥ సర్వైః పుష్పైః సదాపూజ్యా విహితా విహితైరపి,**
**కర్తవ్యా సర్వదేవానాం - భక్తియోగోఽత్రకారణమ్. 124½**

తా॥ సర్వదేవతల పూజావిషయమున పుష్పములయొక్క శుభాశుభ యోగ్యతలలో ప్రాధాన్యము లేదు. ప్రతి దినము పూజించుటయే కర్తవ్యము ఎందుచేత - ననగా నచట భక్తియోగమే ప్రధానము.

శ్లో॥ యానికంటక కీర్ణాని - యానివోపహతానివ
రాత్రి పర్యుషితానీహ - దూరతః పరివర్జయేత్. 125½

తా॥ ముండ్లతో కూడిన వానిని, రేకులూడిన వానిని, సువాసన పోయిన వానిని రాత్రి నుండి తెల్లవారువరకు నిలువ యుంచినవానిని శివార్చనకుపయోగించరాదు.

*వ॥ అథోపహతాని గౌతమీయే -*

తా॥ పిమ్మట "ఉపహతాని" శబ్దార్థ వివరణమును గురించి గౌతమీయము నందు ఈ క్రింది విధముగా చెప్పబడినది.

*వ॥ ఆసనగత మవనీగత మంతర్జల ధౌతముగ్ర గంధంచ -*

తా॥ ఆసనముల క్రిందపడినవి, నేలరాలినవి, చెమట బిందువులచే తడిసినవి, ఘాటైన వాసన గలవి.

శ్లో॥ స్నాత్వాయచ్చ త్రోటిత మభివాదన కర్మ కర్తృకరలీనమ్,
సర్వమిదం సర్వేషాం దేవానామ ప్రియం కుసుమమ్.

తా॥ స్నానముచేసి నమస్కార భంగిమలో మూయబడిన దోసిలిలో నలిగిన పూలు ఏ దేవతలకును ఎట్టి సందర్భములందును పూజల కర్హములు కావు.

## పుష్పమాలాయామ్ - పుష్పమాలయను గ్రంథమునందు

శ్లో॥ అంతర్జల క్షాళిత మాసన స్థం, స్వయం విశీర్ణంభువి సంవిలీనమ్,
ఏతాని పుష్పాణి సమస్తదేవా పూజా విధావాహుర కర్మకాణి. 126½

తా॥ చెమట బిందువులచే తడిసినవి, ప్రమాదవశమున మర్మస్థానముపై పడినవి, తమంతటతాము రెక్కలూడి, నేలపై రాలి ధూళిపాలైనవి యగు పుష్పములు ఏ దేవతా పూజయందును వినియోగింపకూడదు.

హారితః హారీతుడను మహాకవి యభిప్రాయమేమనగా--

శ్లో॥ స్నానం కృత్వాతు యేకే చిత్పుష్పం చిన్వంతి వైద్విజాః,
దేవతాస్తన్న గృహ్ణంతి భస్మీ భవతి కాష్ఠవత్. 127

తా॥ స్నానము చేసిన వెంటనే నీరుగారుచున్న శరీరముతో ఏ బ్రాహ్మణుడైనను పుష్ప . నర్చన కొరకై కోసినచో అట్టి పూలనే దేవతలును స్వీకరించరు. అట్టివారు అగ్ని . ర దహింపబడునట్లు పాపముచే దహింపబడుదురు.

శ్లో॥ ఉగ్ర గంధమ గంధంచ త్రయ క్రీతంచ విష్ఫలమ్,
దేవే పరి ధృతం మ్లానం వార్జయేత్తు కదాచన. 128

తా॥ తీక్ష్ణమైన వాసనగలవి - వాసన లేనివి వెలయిచ్చి కొన్నవి అర్చనకు పనికిరావు. ఒకదేవునిపై నుంచి నట్టివి వాడి పోయినవి ఎప్పుడును పూజ కుపయోగించరాదు.

శ్లో॥ మలినం భూమి సంస్పృష్టం - కృమికేశాది దూషితమ్,
పర్యూషితాని పుష్పాణి వర్జయేదేవ తార్చనే. 129

తా॥ మలినమైనవి, నేలపైరాలినవి, పురుగులు వెంట్రుకలు మొదలైనవానిచే దూషితమైనవి క్రిందటి దినము కోయబడి వాడిపోయినవి దేవతార్చనకు వాడకూడదు.

శ్లో॥ ముకులై ర్నార్చయే ద్దేవం - తధాఛిద్రైస్తు ఖండితైః,
స్వయం వికాసితైః పుష్పైః స్వయం పతతి తంభువి. 130

తా॥ మొగ్గలును అటులే, తునిగినవి, రెక్కలు రంధ్రములు పడినవి యగు పూలను పూజకుపయోగింపగూడదు.

శ్లో॥ వాసోభిః సంవృతైర్నీతైశ్చాంగ స్పృష్టైస్త థైవచ. 131
త్రిపత్రా న్యన్య నకుసుమై ర్నార్చయేత్తుక దాచన. 131½

తా॥ చెట్టునుండి రాల్చబడినవి - వస్త్రములో మూటగట్టి తేబడినవి పాదములు మున్నగు అవయవ స్పర్శ తగిలినవి, మూడు రేకులు గూడ లేనటువంటి వగు పూవులు శివపూజకెప్పుడును పనికిరావు.

వ॥ త్రిపత్రేతి - అనుక్త పుష్పపరమ్ - త్రిపత్రేతి - అనగా కనీసము మూడురెక్కలైన గల పూవులని భావము. స్వయం వికాసి తైరితి కృత్రిమ వికాసితైః - స్వయం వికాసిత మనగా మొగ్గలను తాముగా ఎదిగి వికసింపనీయక కృత్రిమ విధానమున వికసింపజేసినవని భావము. అంగస్పృష్టై రితి పాదాది స్పృష్టై రిత్యర్థః- అంగ స్పర్శమనగా పాదములు మొదలైనవానికి తగిలినవని యర్థము.

అధ పుష్ప విశేషాణాం భూగతాది దోషా భావ మాహ గౌతమీయే

తా॥ పిమ్మట భూమిపైన పడిన వాటిని గురించిన వివరణ గురించి గౌతమీయము నందిట్లు వ్రాయబడెను.

శ్లో॥ భూగతం వర్జయే త్పుష్పం శేఫాలి వకులం వినా,
కలికాభి స్తధా త్యాజ్యా వినాచంపక పద్మకైః. 132

తా॥ పావిలి మరియు పొగడపూలు తక్క తక్కనవి నేలపై రాలినపుడు విడువ వలెను. అటులే సంపెంగ, తామర తక్కిన జాతి మొగ్గలను కూడ విడువ వలెను. అనగా నవి మొగ్గలైనను పనికి వచ్చును. కాని ఇతరము పనికిరావనుట.

**శ్లో|| బిల్వస్య ఖదిరస్యైవ - తథా ధాత్రీ దలస్యవ,**
**తమాలస్యవ పత్రస్య ఛిన్న భిన్నం నదుష్యతి.** 133

తా|| మారేడు, చండ్ర, ఆరె చెట్లయొక్క దళములు, తమాల పత్రములు (చీకటిమ్రాను, ఆకుపత్రి) ఇవి రంధ్రములు పడినను పూజకర్హములే.

**శ్లో|| తులస్య గస్త్య బిల్వానాం నాస్తిపర్యుషితాత్మతా-** 134

తా|| తులసి, అవిసె, మారెడు దళములు ముందు దినమున కోయబడినవైనను పూజకుపయోగములే యగును.

**శ్లో|| వర్జ్యం పర్యుషితం పుష్పం - వర్జ్యం పర్యుషితం జలమ్,**
**అవర్జ్యం జాహ్నవీతోయ మవర్జ్యం తులసీదళమ్.** 135

తా|| క్రిందటి దినమున కోసిన పూవులుగాని, క్రిందటి దినమున తెచ్చిన నీరుగాని పూజకు పనికిరావు. అయితే గంగాజలము తులసీదళములు మాత్రము ముందు దినమునాటివైనను వర్జనీయములు కావు.

**శ్లో|| తులసీ సర్వదాశుద్ధా తథాబిల్వ దళానిచ.** 135½

తా|| తులసి మరియు బిల్వ దళములు సర్వదా శుద్ధమైనవి.

*వా|| సర్వదేతి పంచదివస పర్యంత మిత్యర్థః,*
*పంచదినానంతరం పర్యు షిత శ్రవణాత్ తథా.*

తా|| సర్వదాయనగా అయిదు రోజులవరకు అని అర్థము. అయిదు దినముల పిమ్మట నవి యయోగ్యములగునని పెద్దలు చెప్పగా వింటిమి.

**శ్లో|| జలజానాంచ పుష్పాణాం బిల్వపత్రస్య చైవహి.**
**ఏషాం పర్యుషితాశంకా - కార్యా పంచ దినోర్ధ్వతః.** 136½

తా|| నీటి మడుగున పుట్టిన పుష్పములను, బిల్వపత్రములను, అయిదు దినముల తర్వాత అయోగ్యములుగా భావింపవచ్చును.

*వ|| బుకపుష్పేతు సప్తరాత్రా నంతరం నిర్మాల్యత్వాపత్తిః*

తా|| పొగడ పూవుల కేడు దినముల తర్వాత నిర్మాల్యత్వము కలుగును. అనగా నంతవరకవి పూజకర్హమగునని చెప్పబడినవి.

## శివధర్మ సంగ్రహే

శివ ధర్మ సంగ్రహమునందు చెప్పబడిన విషయమేమనగా -

**శ్లో॥ సప్తరాత్రం నివేద్యస్తు బకోరుద్రాయ ధీమతా,**
**దినేదినేతు దాతవ్యం శోచయిత్వా పునః పునః.** 137

**శ్లో॥ సప్త రాత్రి మతిక్రమ్య నిర్మాల్యత్వం పవద్యతే** 138

**తా॥** బుద్ధిమంతులైనవారు పొగడ పువ్వులను ఏడు దినములవరకు నిలువ యుంచుకొని వానిని దిన దినము పరిశీలించుచు పూజించవచ్చును. ఏడు రాత్రు లతిక్రమించిన పిమ్మట వానికి నిర్మాల్యత్వము వచ్చును. అనగా ఆ పైన నిలువ యుంచినవి పూజకర్హములు కావు.

హారీతః హారీతుడను మహాముని యభిప్రాయమేమనగా--

**శ్లో॥ తిష్ఠేదినత్రయం శుష్కం పద్మమామల కంతధా**
**దినైకం కరవీరాణి యోగ్యానిచ తపోధనే** 139

**తా॥** ఓ తపోధనురాలా! ఎండిపోయినప్పటికిని తామర మరియు ఉసిరికపూలు మూడు దినములవరకు అర్చన కర్హములే యగును. గన్నేరు పూదండతో ఒక దినము మాత్రమే పూజింపవలెను. అనగా నిన్నటి గన్నేరు లీనాటికి పనికిరావు.

*వ॥ పర్యుషితే ష్వపి మాలాకారగృహస్థి తేషు నదోషః ఇతిశివాగమః*

**తా॥** ఒక దినము ముందుగా త్రెంచబడినప్పటికిని అవి దండలు కట్టువాని యింటి యందున్న ఎడల దోషముగాదు. అవి అర్చనకు యోగ్యములే యగును. అనగా నవి మాలారూపము ధరించినపుడొక దినము ముందటి పైనను దోషము కాదని యర్థము.

**ఇతి శ్రీ పుష్ప చింతామణౌ ప్రథమః ప్రకాశః**

ఇది పుష్ప చింతామణి యందు ప్రథమ ప్రకాశము.

## అథ ద్వితీయ ప్రకాశః

అథవిష్ణోః – నరసింహ పురాణే – ఇపుడిక విష్ణువును గురించి - నరసింహ పురాణము.

**శ్లో॥ తపశ్శీల గుణోపేత పాత్రేవేదస్యపారగే**
**దత్వాదశ సువర్ణాని యత్ఫలం లభతేనరః**
**తత్ఫలం లభతే మర్త్యో హరేః కుసుమదోనరః.** 1

తా॥ తపస్సు, శీలము, సద్గుణములు గలిగి వేదపారంగతుడైన పాత్రునికి పది సువర్ణ ముద్రికలు దానము చేసిన ఎడల ఎంతటి ఫలము గలుగునో భగవంతుడైన శ్రీహరికి పుష్పము లర్పించుటవలన మానవులకంతటి ఫలము కలుగును.

**శ్లో॥ మల్లికా మాలతీజాతీ కేతకీలోధ్ర చంపకైః**
**పున్నాగ నాగ వకులైః పద్మై రుత్పల జాతిభిః** 2

**శ్లో॥ ఏతైరన్యైశ్చ కుసుమైః ప్రశస్తైరచ్యుతం నరః**
**అర్చయేద్దశ స్వర్ణస్య ప్రత్యేకం ఫలమాప్నుయాత్.** 3

తా॥ మల్లె – సన్నజాజి, జాజి, మొగిలి, లొద్దుగ, సంపెంగ, పొన్న, సురపొన్న, నాగకేసర, పొగడ, తామర, కలువలు మొదలైనవి మరియు నింకను ఇతరమైన ప్రశస్త పుష్పములతో శ్రీ మహావిష్ణువును పూజించిన ఒక్కొక్కటి సత్పాత్రునకు పది బంగారు నాణెములు దానము చేసిన ఫలము నిచ్చును.

**శ్లో॥ ఏకేన కరవీరేణ సితేనాప్యసితేనవా**
**హరివాహర మభ్యర్చ్య నపునస్తన యోభవేత్.** 4

తా॥ తెల్లని లేదా నల్లని ఒక గన్నేరు పూవుతో విష్ణువునుగాని, శివునిగాని యర్చించిన వానికి పునర్జన్మ యుండదు.

## విష్ణుపురాణే

విష్ణుపురాణ మందీవిధముగా చెప్పబడినది.

**శ్లో॥ మాలతీ మల్లికాచైవ యూధికా చాతి ముక్తకః.** 5

**శ్లో॥ పాటలాకర వీరంచ – జయాపావంతి రేవచ**
**కుబ్జ కస్తగర శ్చైవ కర్ణికారః కురంటకః.** 6

శ్లో॥ చంపకోవాతకః కుందో బాణోవర్బర మల్లికా
అశోకస్తిలకశ్చంపస్త దాచైవాట రూషకః. 7

శ్లో॥ శమీపుష్ప ప్రకారాస్తు శుభాః కేశవ పూజనే
తాని పుష్పాణి దేయాని విష్ణవే ప్రభవిష్ణవే. 8

తా॥ తెల్లని సన్నజాజి, మల్లె, అడవిమొల్ల, పూలగురివెంద, కలిగొట్టు, గన్నేరు, దేవకాంచనము, తులసి, గొజ్జగి (గులాబి), గ్రంధితగరము, రేల, పచ్చగోరంట, సంపెంగ, దింటెన, నల్లగోరెంట, గగ్గెర, మల్లె, అశోక, మొగిలి, ఎర్రదేవకాంచనము, నాగకేసరము, అడ్డసరము మరియు జమ్మి మున్నగు పుష్పములు కేశవార్చనకు శుభప్రదమైనవి. కావున అట్టి పుష్పములను సర్వేశ్వరుడగు విష్ణుమూర్తికి సమర్పించ దగును.

### అథపుష్ప విశేషాణాం ఫలాని నరసింహ పురాణే

పిదప నరసింహ పురాణమునందు విశేష పుష్పార్చనవలన గలుగు ఫల మీ విధముగా చెప్పబడినది.

శ్లో॥ ద్రోణ పుష్పే తథైకస్మిన్ మాధవాయ నివేదితే
దత్వాదశ సువర్ణానాం యత్ఫలం తదవాప్నుయాత్. 9

తా॥ ఒక తుమ్మి పువ్వును మాధవునకు సమర్పించినవాడు పది బంగారు నాణెములను దానము చేసిన ఫలము పొందును.

శ్లో॥ ఏవం పుష్ప విశేషేణ ఫలం తదధి కంనృప
జ్ఞేయం పుష్పాంత రస్యాపి యథాస్యాత్తన్ని బోధమే. 10

తా॥ ఓ రాజా! పుష్పములలోగల భేదములను విశేషపుష్పములయొక్క అర్చనము వలన కలుగు అధిక ఫలమును తెలిపినట్లుగనే ఇతర పుష్పములను గురించిన ఫలితములను గూడ తెలిపెదను, గ్రహించుము.

శ్లో॥ ద్రోణ పుష్ప సహస్రేభ్యః ఖదిరంతు విశిష్యతే
ఖదిపుష్ప సహస్రేభ్యః శమీపుష్పం విశిష్యతే. 11

శ్లో॥ శమీపుష్ప సహస్రేభ్యో - బిల్వపత్రం విశిష్యతే
బిల్వపత్ర సహస్రేభ్యో - బక పుష్పం విశిష్యతే. 12

శ్లో॥ బకపుష్ప సహస్రాద్ధి - నంద్యావర్తం విశిష్యతే
ద్యావర్త సహస్రాద్ధి - కరవీరం విశిష్యతే. 13

శ్లో|| కరవీర సహస్రాద్ధి - చంపకంతు విశిష్యతే
చంపక స్యపుష్పశతా - దశోకం పుష్పముత్తమమ్. 14

తా|| వేయి తుమ్మి పూలకంటె ఒక చంద్ర పూవు, వేయి చంద్రపూవులకంటే ఒక జమ్మిపూవు, వేయి జమ్మిపూలకంటె ఒక మారేడుదళం, వేయి మారెడు దళాలకంటె ఒక అవిసెపూవు, వేయి అవిసెపూలకంటె ఒక నందివర్ధనం వేయి నందివర్ధన పూలకంటే ఒక గన్నేరుపూవు, వేయి గన్నేరుపూల కంటే ఒక సంపెంగ, నూరు సంపెంగల కంటె ఒక అశోక పుష్పము విష్ణువర్చనయందుత్తరోత్తరము శ్రేష్ఠమైన వగును.

శ్లో|| అశోకపుష్ప సహస్రాత్ - సేవంతీ పుష్పముత్తమమ్
సేవంతీ పుష్ప సహస్రాత్ - కుబ్జకం పుష్పముత్తమమ్. 15

శ్లో|| కుబ్జకస్య సహస్రాద్ధి - మాలతీ పుష్పముత్తమమ్
మాలతీ పుష్ప సహస్రాత్ - త్రిసంధ్యా పుష్పముత్తమమ్. 16

శ్లో|| త్రిసంధ్యా రక్త సహస్రాత్ - త్రిసంధ్యా శ్వేతముత్తమమ్
త్రిసంధ్యా శ్వేత సహస్రాత్ - కుందపుష్పం విశిష్యతే. 17

శ్లో|| కుందపుష్ప సహస్రాద్ధి - శతపత్రం విశిష్యతే
శతపత్ర సహస్రాద్ధి - మల్లికా పుష్పముత్తమమ్. 18

శ్లో|| మల్లికా పుష్ప సహస్రాత్ - జాతీపుష్పం విశిష్యతే
సర్వాసాం పుష్ప జాతీనాం - జాతీపుష్పం మహోత్తమమ్. 19

తా|| వేయి అశోక పుష్పాలకంటె ఒక తెల్లగులాబి, వేయి తెల్లగులాబీల కంటె ఒకపచ్చగోరింట, వేయి పచ్చ గోరింటలకంటె ఒక తెల్లసి సన్నజాజి, వేయి సన్నజాజుల కంటె ఒక త్రిసంధ్య (ఒక మందార భేదము) (బహుశః మూడుదొంతరది కావచ్చును). వేయి ఎర్రని త్రిసంధ్యలకంటె ఒక తెల్లని త్రిసంధ్య - వేయి త్రిసంధ్యల కంటె ఒక కుందము (వసంతకాలపు మల్లె) వేయి వసంత మల్లిలకంటె ఒక పద్మము - వేయి తామరలకంటె ఒక మల్లెపూవు, వేయి మల్లెలకంటె ఒక జాజిపూవు విశిష్ట మైనవి. పూలజాతులన్నిటియందును జాజి పువ్వు మిగుల శ్రేష్ఠమైనది.

శ్లో|| జాతిపుష్ప సహస్రేణ యస్సేన్మాలా సుశోభనమ్
విష్ణవే విధివద్భక్త్యాతస్య పుణ్యం ఫలం శృణు, 20

తా|| వేయి జాజి పూలతో అందముగా మాలను రచించి ఆ మాలికను భక్తి శ్రద్ధలతో విష్ణువు నర్చించువాడు పొందు ఫలమును వినుము.

శ్లో॥ కల్పకోటి సహస్రాణి కల్పకోటి శతానిచ
వసేద్విష్ణు పురేధీమాన్ విష్ణుతుల్య పరాక్రమః. 21

తా॥ విష్ణువునకు జాజిమాల నర్పించు బుద్ధిమంతుడు కల్పకోటి సహస్రములలో కల్పకోటి శతములవరకు అనగా ననంతకోటి కల్పములవరకు విష్ణువునకు సమానమైన పరాక్రమము కలవాడై వైకుంఠమునందు వసించును.

శ్లో॥ శేషాణాం పుష్పజాతీనాం యత్ఫలం విధిదేశితమ్
తత్ఫలస్యాను సారేణ - విష్ణులోకే మహీయతే. 22

తా॥ మిగిలిన పుష్పజాతులతో నర్పించిన కలుగు ఫలమెట్టిదో తెలుపుచున్నాను. ఆయా ఫలానుసారముగా వారు విష్ణులోకమును పొందుదురు.

*వ॥ విధివదితి పూర్వోక్త లక్షణ యుక్తా మాలేత్యర్థః*

తా॥ విధివత్ అనగా పైన చెప్పబడిన పుష్పమాల యని యర్థము.

శ్లో॥ పత్రాణ్యపిచ పుణ్యాని హరి ప్రీతిక రాణిచ
ప్రవక్ష్యామి నృపశ్రేష్ఠ శృణుష్వ వదతోమమ 23

తా॥ ఓ రాజచంద్రా! శ్రీహరికి ప్రీతిపాత్రమైనవియు, మరియు పుణ్యప్రదమైనవియు అగు పత్రములను గురించి నేను చెప్పెదను శ్రద్ధతో వినుము.

శ్లో॥ అపామార్గస్య పత్రాద్ధి భృంగరాజం విశిష్యతే
తస్మాచ్చ ఖదిరం శ్రేష్ఠం శమీపత్రం విశిష్యతే. 24

శ్లో॥ దుర్వాపత్రం తతః శ్రేష్ఠం తతోఒపి కుశపత్రకమ్
తస్మాద్దమనకం శ్రేష్ఠం తతో బిల్వస్య పత్రకమ్. 25

శ్లో॥ బిల్వపత్రాదపి హరేస్తు లసీపత్రముత్తమమ్
ఏతేషాంతు యధాలబ్ధైః పత్రైశ్చైవార్చయేద్ధరిమ్. 26

శ్లో॥ సర్వపాప వినిర్ముక్తో విష్ణులోకే మహీయతే 26½

తా॥ ఉత్తరేణి అకు పుణ్యప్రదము. దానికంటె భృంగరాజము (గుంటగలగర) దానికంటె ఖదిర (చంద్ర) ఖదిర కంటె జమ్మి - దానికంటె దూర్వా (గరిక) గరిక కంటె దర్భ దానికంటె దవనము, దవనము కంటె మారెడు, బిల్వము కంటె శ్రీహరికి తులసీ పత్రము ప్రియమైనది. కావున పైన పేర్కొనిన వానిలో లభించినంత వరకు తులసీపత్రములతో శ్రీహరిని యీ లోకమున పూజించినవారు సర్వపాప విముక్తులై వైకుంఠమును పొందును.

*గౌతమీయే - గౌతమీయము నందిటుల చెప్పబడినది.*

**శ్లో॥ కమలేకర వీరేద్వే - తులస్యో జాతికేతకీ**
**నాగకేసర పావంతీ - కల్హారం చంపకోత్పలే** 27

**శ్లో॥ నంద్యావర్తంచ యూథీచ మల్లికానవ మల్లికా**
**కుందమందారకే చైవ సౌగంధిక సుకేసరే** 28

**శ్లో॥ కరంజాశోక సర్వాని బిల్వంచ మునిపుష్పకమ్**
**పత్రమామలకం చైవ కర్ణికారం పలాశకమ్.** 29

**శ్లో॥ ఏతాన్యన్యాని పుష్పాణి యథాలాభం నివేదయేత్** 30

తా॥ రెండురకములైన తామరలు మరియు గన్నెరులు, తులసి, బొడ్డుమల్లి, మొగిలి, నాగకేసరము, పావంతి (బోడతరము), కలువ, సంపెంగ, నల్ల కలువ, నంద్యావర్తము, అడవిమల్లె, వసంతమల్లె, తెల్ల అడవిమల్లె, దాసాని, నీలికలువ, కుంకుమపూవు, కానుగ, అశోక, సాల, బిల్వ, అగిసె, ఉసిరిక, రేల, మోదుగ పత్రములు మరియు ఇతరమైన వానిలో లభించిన పుష్పములను విష్ణువునకు పూజయందు నివేదింపవచ్చును.

**శ్లో॥ సురభీణిచ సర్వాణి, స్థలజాన్యం బుజానిచ**
**ఏతానివర పుష్పాణి - దేయాని ప్రభవిష్ణవే** 31

తా॥ మెట్టతామర మరియు నీటి తామర ఇంకను సువాసనగల ఇతరపుష్పములను లభించిన వాని యన్నిటితో విష్ణువు నర్చించవచ్చును.

*వామనపురాణే బలింప్రతి ప్రహ్లాద వాక్యమ్--వామన పురాణమునందు బలిచక్రవర్తి నుద్దేశించి ప్రహ్లాదుడు చెప్పిన మాట.*

**శ్లో॥ తాన్యేవచ ప్రశస్తాని - కుసుమాని మహాసుర**
**తానిస్యుర్వర్ణ యుక్తాని రసగంధ యుతానిచ.** 32

తా॥ ఓ దానవేంద్రా! ఏయే పూలు రంగు, రూపము, రసము, గంధము గలిగి యుండునో అవన్నియు పూజకు ప్రశస్తములే యగును.

**శ్లో॥ జాతీశతాద్యాపు మనః కుందం చారు పుటస్తదా,**
**బాణంచ చంపకాశోకం - కరవీరం చయూథికా** 33

**శ్లో॥ పారిభద్రం పాటలాచ - వకుళంగిరి శాలినీ**
**తిలకం జంబువనజం - పీతకం తగరస్త్వపి.** 34

శ్లో॥ ఏతానిహి ప్రశస్తాని కుసుమాన్యచ్యుతార్చనే. 34½

తా॥ నూరు జాతి పూలకంటెను చక్కని రెక్కలుగల ఒక కుందపుష్పము శ్రేష్టమైనది. బాణము, (నల్లపూల గోరింట), సంపంగ, అశోక, గన్నేరు, అడవిమల్లె, పారిజాతము, సురపొన్న, పొగడ, తెల్ల దింటెన, ఉమ్మెంత, తెల్లదాసాని, కుంకుమపూవు, గ్రంధి తగరము యొక్క పూవులన్నియు అచ్యుతుని పూజకు శ్రేష్టమైనవి.

### స్కందోక్త వైష్ణవా మృతే -

*కుమారస్వామిచే చెప్పబడిన వైష్ణవామృత మను గ్రంథమునందలివి--*

శ్లో॥ మాలతీ తులసీ పద్మం - కేతకీ ముని పుష్పకమ్
యో౽ర్చయంతి జగన్నాధం - తేగచ్ఛంతి హరేఃపదమ్. 35

తా॥ తెల్లని సన్నజాజి, తులసి, తామర, మొగిలి, అవిసె పూలతో జగన్నాథుని యెవరర్చింతురో అట్టివారు విష్ణుపదమును పొందుదురు.

శ్లో॥ త్రింశద్వర్ష సహస్రాణి - త్రింశద్వర్ష శతానిచ
ప్రీతో భవతి దైత్యారిః కదంబ కుసుమార్చితః 36

తా॥ కడిమిపూలతో పూజింపబడిన శ్రీమహావిష్ణువు సంతుష్టుడై అర్చించిన భక్తునకు అనేక వేల సంవత్సరములవరకు స్వర్గ సుఖములను ప్రసాదించును.

శ్లో॥ యధా పద్మాలయం ప్రాప్య - ప్రీతి భవతి మాధవః
కదంబ కుసుమం దృష్ట్వా - తథా ప్రీణాతి కేశవః. 37

తా॥ పద్మమాలలచే నలంకరింపబడిన ఆలయ మందు శ్రీమహావిష్ణు వెటుల సంతోషించునో యటులే కడిమి పూలతో పూజింపబడినను సంతోషించును.

శ్లో॥ సకృత్ కదంబ పుష్పైణ హేలయా హరిరర్చితః
సప్తజన్మాని దేవర్షే తస్య లక్ష్మీః నదూరగా 38

తా॥ ఓ దేవర్షీ! కదంబ పుష్పమును ధరించుటయే కేశవునకు మిక్కిలి సంతోషకరము. వినోదముగానైన కడిమి పూలచేత శ్రీమహావిష్ణువును ఒక్కసారైనా అలవోకగా పూజించినచో అట్టి భక్తునకు ఏడు జన్మలవరకు సిరిసంపదలంటిపెట్టుకొని యుండును.

శ్లో॥ కదంబపుష్ప నికరం యః కరోతి శిరోపరి 39
కేశవస్య మహాప్రాజ్ఞో గోసహస్ర ఫలం లభేత్. 39½

తా॥ కడిమిపూలతో కేశవుని శిరస్సుపై రాశిగా అలంకరించిన జ్ఞానికి వేయి గోవులను దానము చేసిన ఫలము గలుగును.

తథా – అన్యే

**శ్లో॥ మాలతీ మాలయా విష్ణుః పూజితో యేనకార్తికే**
**కపిలా శత దానస్య లభతే ఫల ముత్తమమ్.** 40½

తా॥ కార్తిక మాసమున సన్నజాజులతో విష్ణువును పూజించినవారికి నూరు కపిల గోవులను దానముజేసిన యుత్తమ ఫలము లభించును.

**శ్లో॥ మల్లికా కుసుమైర్దేవం వసంతేగరుడ ధ్వజమ్**
**యోఽర్చయేత్పరయా భక్త్యా – దహేత్ పాపం త్రిధార్జితమ్** 41½

తా॥ వసంతర్తువునందు విష్ణుమూర్తిని మల్లికా కుసుమములతో భక్తి, శ్రద్ధలతో నర్చించిన వారికి మనోవాక్కాయ కర్మలచే ప్రాప్తించిన పాపము దహించి పోవును.

**శ్లో॥ దమనేనాపి దేవేశం సంప్రాప్య మధు మాధవమ్**
**కపిలా శత దానస్య అర్చన్నా లభతే ఫలమ్.** 42½

తా॥ మధుమాసము నందు దమనముతో నైనను మాధవుని పూజించిన నూరు కపిల గోవులను దానము చేసిన గలుగు ఫలము లభించును.

**శ్లో॥ కేతకీయేన పత్రేణ – పూజితో గరుడ ధ్వజః**
**సమాః సహస్రం సుప్రీతో వరాన్నచ్ఛత్యసేతకః** 43½

తా॥ విష్ణుమూర్తిని ఒక మొగిలిరేకుతో పూజించినను అది సహస్ర దానమునకు సమానమగు ప్రీతి యతనికొసగును.

**శ్లో॥ మునిపుష్పకృతాం మాలాం – యేఽర్చయంతి జనార్దనమ్**
**దేవేంద్రోపి మునిశ్రేష్ఠ కరోతికర సంపుటమ్.** 44½

తా॥ ఓ దేవేంద్రా! అవిసె పూలతో హారము గూర్చి జనార్ధనుని అర్చించిన వానికి దేవేంద్రుడైనను అంజలి ఘటించి నమస్కరించును.

**శ్లో॥ యః పునః పాటలా పుష్పైర్య సంతే గరుడ ధ్వజమ్,**
**అర్చయేత్ పరయాభక్త్యా – ముక్తి యోగీ భవేద్ధిసః.** 45½

తా॥ వసంత ఋతువునందు పురిపొన్న పూలతో విష్ణువును మరిమరి భక్తిశ్రద్ధలతో పూజించినవాడు ముక్తుడగు యోగియగును.

**శ్లో॥ బహులాశోక కుసుమైర్యేఽర్చయంతి జగత్పతిమ్**
**విశోకాస్తే భవిష్యంతి - యావచ్చంద్ర దివాకరౌ** 46½

తా॥ విష్ణువును పుష్కలముగా నశోక పుష్పములతో పూజించినవాడు సూర్య చంద్రులుండు పర్యంతము శోకరహితుడుగా నుండును.

**శ్లో॥ యేఽర్చయంతి జలాధ్యక్షం కరవీరైః సితాసితైః**
**చతుర్యుగాణి విప్రేంద్ర ప్రీతో భవతి మాధవః.** 47½

తా॥ ఓ బ్రాహ్మణ శ్రేష్ఠా! ఎవడు తెల్లని మరియు నల్లని గన్నేరు పూలతో జలాధ్యక్షుని - వరుణుని అర్చించునో అట్టివాడు చతుర్యుగపర్యంతము విష్ణువునకు ప్రీతుడుగా నుండును.

**శ్లో॥ మంజర్యా సహకారస్య - కేశవోపరి సర్వదా**
**యేఽర్చయంతి మహాభాగా - గోకోటి ఫలభాగినః** 48½

తా॥ మామిడి పూతను సర్వదా విష్ణువుయొక్క శిరస్సున నుంచుతు పూజించునట్టి పుణ్యాత్ములు కోటి గోవులను దానము చేసిన ఫలమును పొందుదురు.

**శ్లో॥ దూర్వాంకురం హరేర్యస్తు పూజాకాలే ప్రయచ్ఛతి**
**పూజాఫలం శతగుణం - సమ్యగాప్నోతి మానవః.** 49½

తా॥ ఎవడు విష్ణుమూర్తి పూజా సమయమున లేతగరికను వినియోగించునో వానికి నూరు రెట్లు అధికముగా పూజా ఫలము లభించును.

**శ్లో॥ శమీపత్రైస్తు యోదేవం పూజయత్యు సురద్విషమ్,**
**యమమార్గం మహాఘోరం నిస్తీర్ణం తేన నారద.** 50½

తా॥ ఓ నారదా! జమ్మి పత్రిని సమర్పించి దానవ వైరియగు విష్ణువు నెవడు పూజించునో అట్టివాడు మహాఘోరమైన యముని మార్గమును సులభముగా దాటగలడు.

**శ్లో॥ వర్షాకాలేతు దేవేశం కుసుమైశ్చంపకోద్భవైః**
**యోఽర్చయంతి నతేమర్త్యాః సంసారేన పునర్భవాః.** 51½

తా॥ వర్షాకాలమునందు విష్ణువును చంపకపుష్పములతో పూజించినట్టి మానవునికి పునర్జన్మ యుండదు.

**శ్లో॥ కుంభి పుష్పేణ దేవర్షే యేఽర్చయంతి జనార్దనమ్**
**సువర్ణ ఫలదానస్య లభంతే తత్ఫలం మునే.** 52½

తా॥ ఓ నారదా! కుంభి (కాయఫలం) కలిగొట్టు పుష్పములతో జనార్ధనునినెవరు పూజింతురో వారు సువర్ణ దానము చేసిన ఫలమును పొందుదురు.

శ్లో॥ సువర్ణ కేతకీ పుష్పం - యచ్ఛంతివ జనార్ధనే
కోటి జన్మార్జితం పాపం - దహతే గరుడధ్వజః. 53½

తా॥ బంగారు రంగుగల మొగిలి పూవులతో జనార్ధనుని పూజించిన వాని యొక్క కోటి జన్మముల నుండి యార్జించిన పాపమును గరుడధ్వజుడు దహించి వేయును.

శ్లో॥ కుంకుమారుణ పద్మాభ్యాం గంధాఢ్యాం శతపత్రికామ్
యోదదాతి జగన్నాథే - శ్వేత ద్వీపేవ సేచ్చిరమ్. 54½

తా॥ కుంకుమ వర్ణ విశిష్టమైన మరియు అరుణవర్ణ విశిష్టమైన సుగంధ భరితమైన తామరలతో జగన్నాథుని పూజించినచో శ్వేతద్వీపము నందు చిరకాలము నివసింతురు.

శ్లో॥ యత్ఫలం సర్వపుష్పేషు - పుష్పపత్రేషు నారద
తులసీదళ మాత్రేణ - ప్రాప్యతేసే శవార్చనాత్. 55½

తా॥ నారదా! సమస్తమైన పుష్పములతో లేదా పుష్పదళములతో పూజించుటవలన ఎట్టి ఫలము లభించునో అట్టి ఫలము కేవలము తులసీదళముతో కేశవుని పూజించుట వలన లభించును.

శ్లో॥ దృష్టా స్పృష్టా తథాధ్యాతా కీర్తితాన మితాస్తుతా
రోపితా సించితా నిత్యం పూజితా తులసీ శుభా. 56½

తా॥ నిత్యము తులసిని దర్శించిన, స్పృశించిన, ధ్యానించిన, కీర్తించిన లేదా అమితముగా స్తుతించిన - ఇంటిలో మొక్కనాటినా నీరు పోసినా లేదా పూజించినా అతి శుభములనిచ్చును.

శ్లో॥ రోపితా తులసీ యావత్ - కురితే మూల విస్తరమ్
తావద్యుగసహస్రాణి తనోతి సుకృతంమునే 57½

తా॥ ఓ మునివరా! నాటిన తులసిమొక్క వేరు భూమిలో వ్యాపించి యుండు నంత పర్యంతము సహస్రయుగముల వరకు పుణ్యము నిచ్చును.

శ్లో॥ రోపితా తులసీ పుంభిర్వర్ధతే వసుధా తలే 58
కులంతే షాంతు యే జాతా యే భవిష్యంతియే గతాః
కల్పాయుత శతం సాగ్రం తేవసంతి హరేర్గృహే 59

తా॥ ఏ పురుషునివలన తులసి మొక్క భూతలమునందు నాటబడునో వాని వంశమునందు పుట్టినవాడును, మరణించిన వాడును హరి మందిర మందనంత కాలము నివసింతురు.

### అథనిషిద్ధాని గౌతమీయే

పిదప నిషిద్ధములను గురించి గౌతమీయము నందిటుల చెప్పబడినది.

శ్లో॥ వర్జ్య చందనం జాతు గృహ్ణీయా ద్రక్త పుష్పకమ్
బిల్వ పత్రై స్తత్ర్వ పూపై ర్నార్చయేద్దేవకీ సుతమ్. 60

తా॥ రక్తచందనము లేదా దాని పుష్పములతోగాని మారెడు దళములు లేదా దాని పుష్పములతో కాని శ్రీ కృష్ణుని అర్చింప గూడదు.

శ్లో॥ శుష్కైస్తునార్చయే ద్విష్ణుం పుష్పైః పత్రైః ఫలైరపి
స్నాత్వానీతైః పర్యుషితై ర్యా చితైః కృష్ణ వర్ణకైః. 61

తా॥ వాడిన పూలతోగాని, వాడిన పత్రితోగాని ఎండిన పండ్లతోగాని విష్ణువు నర్చించగూడదు. స్నానము చేసి తడినీటితో తేబడినవి, వాడినవి, దుర్వాసన గలవి, యాచించినట్టివి నల్లని రంగు గలిగినవి యగు పూలు పూజకు పనికిరావు.

*వ॥ రక్త పుష్ప కైరిత్యనుక్త రక్త పుష్పపరం అన్యథా రక్తకర వీర నిషేధా పత్తేః బిల్వపత్రై రితి గోపాలమూర్తి పరమ్ దేవకీసుత మితి విశేషణ శ్రవణాత్ విష్ణుపూజా యా నరసింహ పురాణే బిల్వ పత్రాభి దానాచ్చ వామన పురాణే.*

తా॥ రక్తపుష్పము లనగా ఇది వరకు చెప్పబడనివని చెప్పుకోవలెను. ఎందుకనగా ఇంతవరకు పూజకర్హమని చెప్పబడిన ఎర్రగన్నేరులను గూడ నిషేధింపవలసి వచ్చును. బిల్వ పత్రముతో దేవకీసుతుడగు కృష్ణుని పూజించగూడదని చెప్పబడినది. నరసింహ పురాణములో విష్ణుపూజా ప్రకరణము నందు బిల్వపత్రము చెప్పబడినది. వామన పురాణమునందు--

శ్లో॥ సురభీణిత దన్యాని వర్జయిత్వా తుకేతకీమ్
ఇతికేతకీ నిషేధాత్ నరసింహం విహాయేతి రత్నాకరః. 61½

తా॥ నరసింహుని సుగంధ పుష్పము లన్నిటితో పూజింపవచ్చును. కాని మొగిలి మాత్రము పనికిరాదని రత్నాకరకారుడు చెప్పెను.

### నిషిద్ధ విహిత మిత్యాచార చింతా మణికారః

ఇది వరకు విహితమైనది నిషిద్ధమని ఆచార చింతామణి కారుని యభిప్రాయము. వస్తు తస్తు కేతకీ నిషేధో నరసింహ స్యైవ – తథాచోక్తం పుష్ప

మాలాయాం. నిజముగా నరసింహునకు మాత్రమే కేతకి నిషిద్ధమని దానియందే చెప్పబడినది.

**పుష్పమాలయందు**

**శ్లో॥ మందార మర్క దత్తూరం శాల్మలీకాంచనారజమ్**
**నిషిద్ధం విష్ణుపూజాయాం పుష్పంసై భీతకం తథా.** 62

**శ్లో॥ నరసింహస్య పూజాయాం నిషిద్ధం కేతకీద్వయం** 63

తా॥ విష్ణుపూజయందు నిషిధింబడినవి మందారము, జిల్లేడు, ఉమ్మెంత, బూరుగ, దేవకాంచనము మరియు తాండ్ర కాని నరసింహుని పూజయందు పైన పేర్కొనిన పూలతోపాటు తెల్లని, పచ్చని అను రెండు రంగుల మొగిలిపూలు గూడ నిషిధింపబడినవి.

**కార్తిక మాహాత్మ్యే**

కార్తిక మాహాత్మ్యమందు --

**శ్లో॥ శిరీషోన్మత్త గిరిజా మల్లికా శాల్మలీభవైః**
**అర్కజైః కర్ణికారైశ్చ - విష్ణుర్నార్చ్యస్తథా క్షతైః.** 64

తా॥ దిరిసెన, ఉమ్మెత్త, కొండిశపాల, బూరుగు జిల్లేడు, కొండగోగు పూవులతో విష్ణువును పూజించగూడదు.

**అథసూర్యస్య - భవిష్యపురాణే**

పిదప సూర్యారాధనను గురించి భవిష్యపురాణమందు--

**శ్లో॥ దశదత్వా సువర్ణానాం నిష్కానాం లభతే ఫలమ్**
**కరవీరే స్వపైకస్మిన్ అర్కాయ వినివేదితే** 65
**లభతే తత్ఫలంవీర - యదాహ భగవాన్ రవిః.**

తా॥ ఓ రాజా! పది బంగారు నాణెములను దానము చేసిన ఎట్టిఫలము కలుగునో అట్టి ఫలము ఒక గన్నేరు పూవునకు చెప్పబడినది. కావునది తనకు సమర్పింపదగునని స్వయముగా సూర్యుడే చెప్పెను.

**శ్లో॥ భక్త్యా పూజయతే యోఽర్కమర్కపుష్పై ప్పమాహితః,**
**తేజసాసోఽర్క సంకాశోప్యర్కేణ సహమోదతే.** 66

తా॥ భక్తియుక్తముగా అర్కపుష్పముతో సూర్యుని పూజించునట్టివారు సూర్యునితో సమానమైన కాంతితో వెలుగుచు సూర్యునితోపాటు అతని లోకమున సంతసింపగలరు.

శ్లో॥ జపాపుష్ప సహస్రేభ్యః పద్మమేకం విశిష్యతే 67
వీర పద్మ సహస్రేభ్యో బుకపుష్పం విశిష్యతే
బుకపుష్ప సహస్రేభ్యః కుశపుష్పం విశిష్యతే 68

కుశపుష్పం సహస్రేభ్యః శమీపుష్పం విశిష్యతే
శమీపుష్ప సహస్రేభ్యః ప్రశస్తం నీలముత్పలమ్. 69

తా॥ వేయి దాసాని పూవులకంటె ఒక తామరపూవు - వేయి తామరల కంటె ఒకపెద్ద పొగడపూవు, వేయి పొగడలకంటె ఒక రెల్లు పూవు, వేయి రెల్లు పూవులకంటె ఒక జమ్మిపూవు, వేయి జమ్మి పూలకంటె ఒక నల్లకలువ విశిష్టమైనవి.

శ్లో॥ నీలోత్పల సహస్రేణ నీలోత్పల శతేనచ
రక్తైశ్చ కరవీరైశ్చ యస్తు పూజయతే రవిమ్. 70

శ్లో॥ కల్పకోటి సహస్రాణి కల్పకోటి శతానిచ
వసేదర్కపురే శ్రీమా వర్కతుల్యః పరాక్రమః 71

తా॥ శతసహస్ర సంఖ్యలలో నల్లకలువ చేతను, ఎర్రగన్నేరు పూలచేతను సూర్యునారాధించిన పుణ్యపురుషుడు, శతసహస్ర కల్పములవరకు సూర్యునితో సమానమైన పరాక్రమము కలిగి సూర్యలోకమున వసించును.

శ్లో॥ కేశకీటవి పన్నానిత్య జీదుప హతానిచ
ముకులైర్నార్చయేద్భాను మపక్వం ననివేదయేత్. 72

తా॥ వెంట్రుకలచే కూడినవి, కీటకములచే ముక్కలైనవి, వాడిపోయి మలినమైనవి, వికసించని మొగ్గలు గాని, పక్వముగాని ఫలములుగాని సూర్యభగవానునకు నివేదింపగూడదు.

శ్లో॥ అలాభే పుష్పజాతీనాం పత్రాణ్యపి నివేదయేత్
పత్రాణా మప్యలాభేతు భక్త్యా భవతి పూజితః 73

తా॥ పుష్పములు లభింపని యెడల పత్రములతో పూజింపవచ్చును. పత్రములు గూడ లభింపని ఎడల భక్తియే పూజాద్రవ్యమగును. అనగా భక్తితో పూజించిన చాలునని భావము.

తథా - ఇంకను అటులే--

శ్లో॥ మల్లికా మాలతీచైవ - దూర్వాశోకాతి ముక్తకః
పాటలా కరవీరంచ జయా పాపన్తి రేవన. 74

**శ్లో॥ కుబ్జ కస్తగరం చైవ కర్ణికారః కురంటకః**
**చంపకో బాలకః కుందో బాణో వర్బర మల్లికా.** 75

**శ్లో॥ అశోకస్తిలకో లోధ్ర - స్తథా చైవాట రూషకః**
**శతపత్రాణి చాన్యాని - వకులశ్చ విశేషతః.** 76

తా॥ మల్లె, మాలతి, గరిక, అశోక, మాధవి, పాటల గన్నేరు, జయంతి, తులసి మున్నగునవి, గులాబి, తగర, కర్ణికార, పచ్చ గోరింట, సంపెంగ, బాలక, కుంద, నల్లగోరింట, గిరిమల్లిక, అశోక, మరువకము, లొద్దుగ, అడ్డసరము, తామర మరియు ఇతరమైన పుష్పజాతులలో పొగడ ముఖ్యముగా చెప్పదగినవి.

**శ్లో॥ అగస్త్య కింశుకం తద్వత్ పూజాయాం భాస్కరస్యచ**
**బిల్వపత్రం శమీపత్రం పత్రం భృంగరజస్యచ** 77

**శ్లో॥ తమాలపత్రంచ హరేః సదైవ త పనప్రియః**
**తులసీకాల తులసీ తథారక్తంచ చందనమ్.** 78

**కేతకీ పత్ర పుష్పంచ - సద్యస్తుతికరం రవేః.**

తా॥ ఓ తపస్వీ! భాస్కరుని పూజయందు అవిసెపూలు, మోదుగుపూలు, బిల్వ, శమీ, భృంగరాజ, తమాలపత్రములు వినియోగింపదగినవి. విష్ణుతులసి, కృష్ణ తులసి మరియు రక్తచందనము అటులే కేతకిపుష్పము గూడ సూర్యభగవానునికి ప్రియకరములైనవి.

**శ్లో॥ యేషాంనచ నిషేధో ఒస్తిగంధ వర్ణాన్వితానిచ** 79
**తాని పుష్పాణి దేయాని భానవే లోక భానవే.** 79½

తా॥ ఏ పుష్పములయొక్క వర్ణము మరియు గంధము నిషేధింపబడలేదో అట్టి పుష్పములన్నియు లోకములను వెలిగించు సూర్య భగవానునకు నివేదింపవచ్చును.

పుష్పమాలాయామ్ పుష్పమాలయను గ్రంథమునందు--

**శ్లో॥ జాతీ, కుంద, శమీ, కుశేశయ, కుశాశోకంబుకం, కిం శుకం**
**పున్నాగం కరవీర చంపక జపాశేఫాలికా కుబ్జకమ్**
**వాసంతీ శతపత్రకా వివికిలం మందార మర్కాహ్వయం**
**పీతామ్లా తతవాగకేసర వకం పుష్పం రవేః శస్యతే** 80½

తా॥ జాజి, మొల్ల, జమ్మి, తామర, రెల్లు, అశోక, పొగడ, మోదుగ, పున్నాగ, గన్నేరు, సంపెంగ, దాసాని, వావిలి, గులాబి, పూల గురివెంద, పద్మము, మదనమస్తు,

మందారము, జిల్లేడు, పీతామ్లక, పచ్చ అంబాళము, నాగకేసర, పెద్ద పొగడ అను పూలన్నియు సూర్యదేవునకు ప్రశస్తములైనవి.

**శ్లో॥ లోధ్రం కైరవ - ముత్పలంచ - పకలం - పింహాస్యకం పాటలా**
**యూదీ కుంకుమ కర్ణికార తిలకం బాణం కదంబం జయా!**
**కాశం కేసర కేతకీ మరువకం ద్రోణం త్రిసంధ్యాహ్వయం**
**పుష్పం శస్తమిదంచ పూజనవిధౌ సర్వం సహస్రార్చిషః.** 81½

తా॥ లొద్దుగ, కైరవము, కలువ, తామర, దేవకాంచనము, పాటల, అడవిమల్లె, కుంకుమపూవు, కొండగోగు, బొట్టుగు, నల్లగోరింట, కడిమి, నెల్లి, రెల్లు, పొన్న, మొగిలి, మరువకము, తుమ్మి, త్రిసంధ్య, ఈ పూవులన్నియు సహస్ర కిరణుడగు సూర్యునకు పూజావిధియందు ప్రశస్తములు.

*అధకాల విశేషః భవిష్యే - పిమ్మట సమయ విశేషమును గురించి భవిష్య పురాణము నందు--*

**శ్లో॥ ముకులాని కదంబాని రాత్రౌదేయాని భానవే**
**దివాశేషాణి పుష్పాణి - దివారాత్రౌచ మల్లికా.** 82

తా॥ కడిమి మొగ్గలను రాత్రియందు భానున కీయవలెను. ఇతర పుష్పములను పగటియందు, మల్లికా పుష్పమును రేయింబవళ్ళు అనగా ఉభయ సంధ్యలయందు ను సమర్పింపనగును.

*అధనిషిద్ధానితత్రైవ - పిదప నిషిద్ధములను గురించి - భవిష్యపురాణము నందే--*

**శ్లో॥ కృష్ణలోన్మత్తకం కాంచీ - తథా నగిరి కర్ణికా** 83
**నకంటకారికా పుష్పం - తథాన్యం గంధవర్జితమ్**
**నచామ్లా తజ్జైః పుష్పైరర్చనీయోదివాకరః** 84

తా॥ నల్ల ఉమ్మెంత, గురివింద, దింటెన, ఇవి నివేదింపరానివి. ముండ్లు గలవి, వాసనలేనివి, అమ్లపూరితమైనట్టివి యగు ఇతర పుష్పములచేత దివాకరుని పూజింపరాదు.

*యామలే - యామల తంత్రమునందు--*

**శ్లో॥ నాక్షతైరర్చయేద్విష్ణుం, నతులస్యా వినాయకమ్**
**నదూర్వాయా యజేద్దుర్గాం - బిల్వైః తైర్దివా...** 85

తా॥ అక్షతలతో విష్ణువును - తులసితో వినాయకుని గరికతో దుర్గను బిల్వముతో సూర్యుని ఆరాధింపకూడదు.

శాతాతపీయే - శాతాతపీయందు--

శ్లో॥ శివేవివర్జయే త్కుందం, ఉన్మత్తంచ తథాహరేః
వదూర్వయా యజేద్దుర్గాం - సూర్యస్య తగరం తథా. 86

తా॥ శివుని మల్లెపూలతోడను, విష్ణువు నుమ్మెంతతోడను, దుర్గాదేవిని గరికతోడను సూర్యుని నందివర్ధనము (తగరము) తోడను పూజించకూడదు.

శ్లో॥ తగరనిషేధో వన (నగ) తగరీయ విషయే ఇత్యాచార చింతా
మణికారః నిషిద్ధ విహిత మితికేచిత్ - నిషిద్ధ విహిత
విహితం సూర్యే తగరం కంటకారికేతి వచనాత్.

తా॥ తగర నిషేధము వన (నగ) గ్రంధితగర విషయమని ఆచార చింతామణి కారుడు - కొందరు నిషిద్ధమనిరి. కొందరు విహితమనిరి. సూర్యునకు తగరము, కంటకారిక (వాకుడు) నిషిద్ధవిహితమనుమాట కలదు.

## అథగ్రహాణామ్ - భవిష్యే

పిమ్మట నవగ్రహములకు చెప్పబడిన పుష్పాలను గురించి భవిష్యపురాణము నందు--

శ్లో॥ హయారి కుసుమైః సూర్యం, కుముదైశ్చంద్ర మర్చయేత్
పీతి జంతు జపాపుష్పైశ్చంపకేనతు సోమజమ్. 87

శ్లో॥ శతపత్రైర్గురుః పూజ్యో - జాతి పుష్పైస్తు భార్గవః
మల్లికా కుసుమైః పంగుః కుందపుష్పైర్వి ధుంతుదః 88

కేతవో వివిధైః పుష్పైః శాంతికాలేషు సర్వదా 88½

తా॥ సూర్యుని పచ్చగన్నేరులతోను, చంద్రుని కలువతోను, మంగళుని దాసాని పూలతోను, బుధుని సంపెంగతోను, గురువును పద్మముతోను, శుక్రుని జాజితోను, శనిని మల్లికా పుష్పముతోను, రాహువును మొల్లతోను కేతువును వివిధపుష్పములతోను శాంతికర్మలందు పూజింపనగును.

## అథశ్రాద్ధస్య - విష్ణుపురాణే

పిమ్మట శ్రాద్ధములకు - విష్ణుపురాణమందు--

**శ్లో॥ తులసీ శతపత్రంచ, భృంగరాజంచ చంపకమ్**
**తగరం మారుతం చైవ పితౄణాం మోక్షదాయకమ్.** 89½

తా॥ తులసి, తామర, గుంటగలగర, సంపెంగ, గ్రంధితగరము, మారుతము యొక్క పూవులు పితృదేవతలకు మోక్షదాయకములు--

*పుష్పమాలాయామ్ - పుష్పమాలాతంత్రమునందు-- పరాంతిక*

**శ్లో॥ మాధవీ - తగర - కుంద - కుబ్జకం**
**యూధికా - జలజ - చంప - కోత్పలమ్**
**కైరవంచ శతపత్రికాతథా**
**శ్రాద్ధ కర్మణి శుభం తులస్యతి** 90½

తా॥ పూలగురివింద గ్రంధితగరము, మల్లి, గులాబి, అడవిమొల్ల, తామర, సంపెంగ, కలువ, కైరవం (నీలకమలం) శతపత్రికా (తెల్లతామర) వీనిపూలన్నియు శ్రాద్ధకర్మలందు తులసివలె శుభప్రదములు.

*అధనిషిద్ధాని - తత్రైవ-- పిదప నిషిద్ధములు - దానియందే- ఇంద్రవజ్ర*

**శ్లో॥ ఉక్తేతరంలోహిత మప్రశస్తం మందారమర్కోద్భవ భాంతికేవ**
**శుక్లేతరంగంధ విహీనముగ్ర గంధంచ పుష్పం నహితం పితృభ్యః** 91½

తా॥ పైన చెప్పబడినవికాక ఎర్రనివి, అప్రశస్తములు, మందారము, అర్కపుష్పములవంటివి, తెలుపు వర్ణములేనివి, సువాసన లేనివి, ఘాటైన వాసనగలవి పితరులకు ప్రియమైనవిగావు.

**ఇతి శ్రీపుష్ప చింతామణౌ ద్వితీయప్రకాశః**
ఇది శ్రీ పుష్పచింతామణియందు ద్వితీయ ప్రకాశము సమాప్తము.

## అథ తృతీయః ప్రకాశః

అథ దుర్గాయాః - దేవీపురాణే--

పిదప దుర్గారాధనను గురించి - దేవీపురాణమందు--

శ్లో॥ పుష్పైరరణ్య సంభూతైః పత్రైర్వాగిరి సంభవైః
అపర్యుషితనిశ్ఛిద్రైః ప్రోక్షితైర్జంతు వర్జితైః. 1
ఆత్మా రామోద్భవైర్వాపి - భక్త్యా సంపూజయేచ్ఛివామ్

తా॥ అడవులందు లేదా కొండలయందు పూచిన పూవులతోగాని, లభించిన పత్రితోగాని, అప్పుడే తాజాగా కోయబడినవి, రంధ్రములు లేనివి, జంతువులచే నెంగిలి చేయబడనివి, నీటితో చిలుకరించ బడనివి, తమయొక్క ఉద్యానములందు పూచినవి యగు పూలతో భక్తిశ్రద్ధలతో దేవిని పూజించవలెను.

శ్లో॥ ఋతుకాలోద్భవైః పుష్పైః మల్లికాజాతి కుబ్జకైః 2

శ్లో॥ సితకైరవ నీలైశ్చ - తథాపద్మైశ్చ పాండురైః
కింశుకైస్తగరైశ్చైవ అకురుంటక చంపకైః. 3

శ్లో॥ వకులైశ్చైవ మందారైః - కుంద్గపుష్పై టిరీటకైః
కరవీరార్క పుష్పైశ్చ. శైశపైశ్చా పరాజితైః 4

శ్లో॥ సితరక్తై స్తథా పీతైః కృష్ణైశ్చైవ చతుర్విధైః
దత్తూరకాతి ముక్తైశ్చ బంధూకాగస్త్య సంభవైః
దమనైస్సింధు వారైశ్చ సురభీమరువక్రైస్తథా. 5

శ్లో॥ లతాభిర్వృహ్మ వృక్షైష్చ - దూర్వాయా అంకురైస్తదా
మంజరీభిః కుశానాంచ - బిల్వపత్రైః సుశోభనైః 6

ధాన్యానాం పర్వపత్రైశ్చ - పుష్పైశ్చైవ ప్రపూజయేత్. 7

తా॥ సంవత్సరములు నందాయా ఋతువులలో పూచిన మల్లె, జాజి, గొజ్జగి, తెలుపు, నలుపు, ఎరుపు మరియు పసుపు అను నాలుగు రంగులయొక్క తామరలు, మోదుగ- గ్రంధితగరము, పచ్చగోరింట, సంపెంగ, పొగడ, మందారము, కుందము, టిరీటకము (లొద్దుగు), గన్నేరు, జిల్లేడు, శైశప, అపరాజిత (విష్ణుకాంత), తెలుపు

ఎరుపు పసుపు మరియు నలుపులను నాలుగు రంగుల ఉత్తూరములు పూల గురివెంద - దాసాని, అవిసె, దవనము, వావిలి, మరువకము, బ్రహ్మవృక్షముయొక్క తీగలు, లేతగరిక, రెల్లు పూలగుత్తులు, దర్భపూలగుత్తులు, మారెడు దళములు అన్ని ధాన్యములయొక్క పూలతోను, ఆకులతోను దేవిని పూజించవచ్చును.

**శ్లో॥ అలాభేనతు పుష్పాణాం పత్రాణ్యపివి వేదయేత్**
**పత్రాణా మప్య లాభేతు ఫలాన్యపి నివేదయేత్** 8

**శ్లో॥ ఫలానామప్య లాభేతు - తృణ గుల్మౌష ధైరపి**
**ఓషధీనామలాభేతు - భక్త్యా భవతి పూజనమ్.** 9

తా॥ పుష్పములు లభింపనిచో పైని పేర్కొనిన వృక్షములయొక్క పత్రిని సమర్పించవచ్చును. పత్రములు లభింపనిచో ఫలములైనను నివేదింపవచ్చును. అవిగూడ లభించనిచో తృణములయొక్క గుల్మములు పొదలయొక్క ఔషధులు సస్యములయొక్క పూవులైనను పత్రియైనను నివేదింపవచ్చును. అవిగూడ లభింపనిచో భక్తియొక్కటియే పూజాద్రవ్యమగును.

భవిష్యపురాణే - భవిష్యపురాణమునందు--

**శ్లో॥ సురభీణిచ సర్వాణి స్థలజాన్యంబుజానిచ**
**గృహ్ణామి శిరసానిత్యం యోమే భక్త్యా ప్రయచ్ఛతి** 10

తా॥ నేలపై పుట్టినవిగాని, నీటిలో పుట్టినవిగాని, సుగంధము గలిగినయెడల వానిని తలపై ధరించగలను గాని అవిభక్తితో సమర్పించినవై యుండవలెను.

అథ పుష్ప విశేషాణాం ఫలాని - పిమ్మట విశిష్ట పుష్పములయొక్క ఫలములను గురించి--

**శ్లో॥ మల్లికా ముత్పలం పద్మం శమీ పున్నాగ చంపకమ్**
**అశోకం కర్ణికారంచ ద్రోణ పుష్పం విశేషతః** 11

**కరవీరం జపాపుష్పం కుంకుమం నాగకేసరమ్**
**యఃప్రయచ్ఛతి పుణ్యార్థం - పుష్పాణ్యా న్యావిభారత** 12

**చండికాయై నరశ్రేష్ఠ శ్రద్ధా భక్తి సమన్వితః**
**సకామానఖిలాన్ ప్రాప్య దుర్గాయానుచరో భవేత్.** 13

తా॥ ఓ భారతా! మల్లిక, కలువ, తామర, జమ్మి, పున్నాగ, సంపెంగ, అశోక, రేల, తుమ్మిపూలు దుర్గాపూజకు విశేషమైనవి. గన్నేరు, దాసాని, కుంకుమ పూవు,

మరాఠిమొగ్గ ఇంకను ఇతర పుష్పములు ఎవడు పుణ్యమును కోరి శ్రద్ధ మరియు భక్తిగలవాడై చండికకు నివేదించునో వాడు సమస్తమైన కోరికలను పొంది దుర్గాదేవి యొక్క అనుచరుడగును.

తథా – అట్లే

**శ్లో॥ పున్నాగశ్చంపకః కుందో యూధికానవ మల్లికా,**
**తగరార్జున మల్లీచ బృహతీ శతపత్రికా.** 14

**శ్లో॥ తథాకుముద కల్హార బిల్వపాటల మాలతీ**
**జపావిచికిలాశోక రక్తనీలోత్పలానిచ** 15

**శ్లో॥ దమనో మరుపత్రంచ శత పుణ్యావివర్ధయే** 15½

తా॥ విరజాజి, సంపెంగ, మల్లె, అడవిమల్లె, నవమల్లిక, గ్రంధి తగరము, తెల్లమద్ది, జాజి, ములుక, తామర, కలువ, తెల్ల తామర, మారెడు, కలిగొట్టు, మాలతి, దాసాని, విచికిల ఒక జాతిమల్లె అశోక, ఎర్రకలువ, నల్లకలువ, దవనము, మరువము ఇవన్నియు పుణ్యమును నూరురెట్లుగా వృద్ధిపరచును.

తథా – అట్లే.

**శ్లో॥ సుగంధిభిస్సు పుష్పైస్తు పూజయే ద్యస్తు చండికామ్,**
**ముక్తిభిర్మాలయావాపి సోఽశ్వమేధ ఫలం లభేత్.** 16½

తా॥ సుగంధ పుష్పములతో విడిగా గాని మాలలు కట్టిగాని చండికాదేవిని పూజించిన ఎడల అశ్వమేధ యాగము చేసిన ఫలము లభించును.

*మాల లక్షణ మాహ – మహాకాల సంహితాయామ్– మాలా లక్షణము – మహాకాల సంహితలో ఇటుల చెప్పబడినది.*

**శ్లో॥ ఏకజాతీయ కైర్పుష్పై ర్భిన్న జాతీయకైరపి**
**మాలాతీ ద్వైకవర్ణాస్యాత్ భిన్న వర్ణాపి వాప్రియే** 17
**సాపునస్త్రి విధా జ్ఞేయా పరిణాహవశేనతు** 18

తా॥ ఓ ప్రియురాలా! ఏకజాతికి చెందినవికాని భిన్నజాతికి చెందినట్టివిగాని లేదా ఏకవర్ణమునకు లేదా భిన్న వర్ణములకు చెందినవిగాని యగు పుష్పములతో కట్టిన మాలలు మూడు విధములుగా నుండునని ఎరుగుము.

**శ్లో॥ పతేద్హృదయ పర్యంతం యామాలా మోదశాలినీ**
**రైక్షికాసా పరిజ్ఞేయా సర్వావరతయాస్థితా** 19

**శ్లో॥ అధోవలంబినీ నాభేః కౌను మీయా ప్రగుచ్యతే,**
**సాధారణీచ సరిజ్ఞేయా మధ్యమాపూర్వతో ఒధికా 20**

తా॥ హృదయ పర్యంతము పడిన పూలదండ అన్నిటికంటె చిన్నదిగా నుండినను ఆనందదాయకమైనది. దానిని రైక్షికమందురు. నాభికన్న క్రిందికి పడినట్టి పూదండకు సాధారణియనియు మధ్యమనియు పేరు. అది పైన చెప్పిన దానికంటెను శ్రేష్ఠమైనది. ఈ రైక్షిక వికృతియే ''రైక'' కావచ్చును.

**శ్లో॥ ఆగుల్ఫ ప్రంసినీయాతు, పాదపద్మే పరిస్థితా**
**వనమాలేతి విఖ్యాతా సర్వాభ్య ప్రగ్భ్య ఉత్తమా 21**

తా॥ చీలమండలనుండి పాదపద్మములపై వ్రేలాడు పూదండను వనమాల యందురు. అది అన్ని పూదండలకంటెను ఉత్తమమైనది. వనమాల ఇదివరకే చెప్పబడినది.

*వ॥ కశ్చిద్విశేషో ఒత్రాపి - తమపి వ్యాహరామితే*

తా॥ కొందరు దానికంటెను విశేషమైనది యున్నట్లు చెప్పుదురు. అది కూడ చెప్పెదను.

**శ్లో॥ కరవీరైర్జపాపుష్పై ర్వకులైర్దమనైరపి**
**నీలోత్పలైః సరసిజైః లవంగైర్నాగకేసరైః 22**

**శ్లో॥ జాతీభిర్మాలతీభిశ్చ మల్లికా చంపకాదిభిః**
**రచితాయా భవేయుస్తాః స్రజః పరమశోభనాః 23**

**మాలాభ్యో ఒనాభ్య ఏతాస్తు దేవ్యాః ప్రీతి ప్రదాయకాః 24**

తా॥ గన్నేరు, దాసాని, పొగడ, దమనం, నల్లకలువ, తామర, లవంగ, నాగకేసరము, జాజి, మాలతి, మల్లిక, సంపెంగ, మున్నగు వానిని గూర్చి యల్లిన దండలు పరమ శోభాప్రదములు. ఇతరమైన హారములకంటె రొమ్మువరకు వ్రేలాడవేయబడిన యీదండలే దేవికి మిక్కిలి ప్రియములు.

**శ్లో॥ అతో ఒన్యేషు ప్రసూనేషు తిష్ఠత్సు వరవర్ణిని,**
**అమీభిః కుసుమైస్తాసాం గ్రథనేయత్న మాచరేత్ 25**

తా॥ ఓ పార్వతీ! పై దండలుగాని ఇతరమగు విడిపూలనుగాని సేకరించి దండలు కట్టుటకు ప్రయత్నించుము.

**విశేష వ్యాఖ్య** - దండలు కట్టుట అరువది నాలుగు కళలలో ఒకటి.

అథపుష్ప విశేష మాలా ఫలాని భవిష్యపురాణే--ఇమ్మట పుష్పవిశేషములైన దండల ఫలములు భవిష్య పురాణమున యిట్లుల చెప్పబడినవి--

**శ్లో॥ వకపుష్పస్రజోభిస్తు పూజయే ద్యస్తుచండికామ్**
**వాజపేయస్య యజ్ఞస్య ఫలంవిందలు మానవః** 26

తా॥ పొగడ పువ్వుల హారముతో చండికాదేవిని పూజించిన నరుడు వాజపేయ యాగము నాదరించిన ఫలమును పొందును.

ద్రోణ పుష్పస్య - తత్రైవ - అదే విధముగా తుమ్మి పూవులను గురించి దానియందే

**శ్లో॥ ద్రోణ పుష్పస్ర జోభిస్తు పూజయేద్యస్తు చండికామ్**
**రాజసూయఫలం ప్రాప్య - శక్రలోకే మహీయతే.** 27

తా॥ తుమ్మిపూల దండతో చండికాదేవిని పూజించువాడు రాజసూయ యాగము చేసిన ఫలము గలిగి ఇంద్రలోకమును పొందును.

శమీపుష్పస్య - జమ్మి పూవుయొక్క ఫలము--

**శ్లో॥ శమీపుష్పస్ర జోభిస్తు అర్యాంసంపూజ్య శ్రద్ధయా.**
**గోసహస్ర ఫలంప్రాప్య - విష్ణులకే మహీయతే.** 28

తా॥ జమ్మి పూలదండతో ఆర్యాదేవిని పూజించినవాడు సహస్ర గోదాన ఫలము లభించి విష్ణులోకమును పొందును.

కుశపుష్పస్య - రెల్లు పూవుయొక్క ఫలము--

**శ్లో॥ పూజయిత్వాతు రాజేంద్ర - శ్రద్ధయావిధివన్నృపః**
**కుశపుష్పస్ర జోభిస్తు - పితృలోకే మహీయతే** 29

తా॥ రాజేంద్రా! రెల్లుపూల దండతో దుర్గాదేవిని పూజించినవాడు పితృలోకమును పొందును.

బిల్వపత్ర మాలాద్వయస్య - రెండు మారెడు దండలయొక్క ఫలము.

**శ్లో॥ మాలాద్వయేన సంపూజ్య దుర్గాదేవీం నరాధిప**
**బిల్వ వృక్షస్య పత్రాణాం రాజసూయ ఫలం లభేత్.** 30

తా॥ ఓ రాజేంద్రా! మారేడు దళములతో అల్లబడిన రెండు దండలతో దేవిని పూజించిన యెడల రాజసూయ యాగము చేసిన ఫలము లభించును.

తథా - మరియు

**శ్లో॥ నీలోత్పల స్రజోభిస్తు పూజయేద్యస్తు చండికామ్**
**వాజపేయ ఫలం ప్రాప్య - రుద్రలోకే మహీయతే.** 31

తా॥ నల్ల కలువ దండతో చండికాదేవిని పూజించిన వానికి వాజపేయ యాగము చేసిన ఫలము లభించి యతడు రుద్రలోకమును పొందును.

తథా - మరియు

**శ్లో॥ నీలోత్ప సహస్రేణ యోమాలాం సంప్రయచ్ఛతి**
**చండికాయై నరశ్రేష్ఠ తస్య పుణ్య ఫలం శృణు.** 32

తా॥ ఓ రాజా! వేయి నల్లకలువలతో దండను గూర్చి దుర్గాదేవి పూజించినచో గలుగు పుణ్యఫలమును వినుము.

**శ్లో॥ వర్షకోటి సహస్రాణి వర్షకోటి శతానిచ**
**దుర్గాయానుచరో భూత్వా రుద్రలోకే సమోదతే.** 33

తా॥ అతడు లక్షల కోట్ల సంవత్సరములవరకు దుర్గాదేవి యనుచరుడై రుద్రలోకమున సుఖించును.

*కాలికా పురాణే - యింకను కాలికా పురాణము నందిటుల చెప్పబడినది.*

**శ్లో॥ బిల్వపత్రై రఖండైర్యః సకృద్దేవీం ప్రపూజయేత్**
**సగోలక్ష ఫలం ప్రాప్య - దుర్గాయాను చరో భవేత్.** 34

తా॥ ముక్కలు చేయబడని మారేడు దళములతో భక్తి కొలది దేవిని పూజించిన వానికి లక్ష గోవులను దానము చేసినఫలము లభించి దుర్గాదేవి యనుచరుడగును.

అన్యత్రాపి - మరియు ఇతరములందు--

**శ్లో॥ సర్వతో బిల్వపత్రంతు దేవ్యాః ప్రీతికరం పరమ్** 34½

తా॥ అన్నిటికంటెను దేవికి బిల్వపత్రములపైననే ప్రీతియెక్కువ.

అథ ప్రతిమాస పుష్పార్చన విధానమ్ - దేవీపురాణే - ఇక ప్రతి మాసమునందు చేయవలసిన పుష్పార్చనా విధానము దేవీ పురాణము నుండి--

**శ్లో॥ వైశాఖీ మాసి కర్తవ్యా - పూజాపాటలయా సదా**
**సర్వాన్ కామాన వాప్నోతి జ్యేష్ఠే పద్మార్చనైః సదా.** 35

తా॥ వైశాఖ మాసమున నెల్లపుడు పాటల (కలిగొట్టు) పూవులతో దేవిని పూజించ వలెను. జ్యేష్ఠమున నెల్లపుడు తామరలతో పూజించిన వానికి సమస్తమైన కోరికలు సిద్ధించును.

**శ్లో॥ ఆషాఢే బిల్వ కహ్లారైః విహితం లభతే ఫలమ్** 36

తా॥ ఆషాఢ మాసమున మారెడు దళములతో కలువలతో దేవిని అర్చించవలెను.

**శ్లో॥ వనమాలికయా పూజాన భోమాపి మహాఫలా,**
**కదంబైశ్చంపకై రేవం నభస్యే సర్వకామదా.** 37

తా॥ శ్రావణ మాసమున వనమాలతో పూజించిన మహాఫలము గలుగును. భాద్రపదమున కడిమి మరియు సంపెంగలతోను పూజించిన ఎడల అన్ని కోరికలు తీరును.

**శ్లో॥ పూజా పంకజ మాలల్యా ఈషేఽభ్యుదయ దాయినీ**
**శతపత్రక యాపూజా కార్తికే సర్వకామికే.** 38

తా॥ ఆశ్వయుజమున తామర దండలతో పూజించిన ఎడల అభ్యుదయమును ప్రసాదించును. కార్తికమున కమలములచే పూజించిన అన్ని కోరికలు తీరును.

**శ్లో॥ మార్గే నీలోత్పలైః పూజాకార్యా పౌష్యేతు కుబ్జకైః**
**మాఘేతు కుందకుసుమైః, ర్మరువ కేనతు ఫాల్గుణే.** 39

తా॥ మార్గశిరమున నల్లకలువల చేతను - పుష్యమాసమున గొబ్బంగులచేతను, మాఘ మాసమున మొల్లపూలచేతను, ఫాల్గుణమున మరువకము (పెద్ద పొగడ) చేతను దేవిని పూజించవలెను.

**శ్లో॥ శతపత్రైస్తదా చైత్రేయః కుర్యాత్ సురసత్తమ,**
**లభతే సర్వ విజ్ఞానం సర్వదాన ఫలం లభేత్.** 40

తా॥ ఓ ఇంద్రా! చైత్రమాసమున నెల్లపుడు తామరలతో పూజించినవానికి సమస్తమైన విజ్ఞానము మరియు సర్వదానముల ఫలము లభించును.

*అథకాలః - భవిష్యపురాణే-- పిమ్మట పూజించవలసిన సమయమును గురించి భవిష్యపురాణమున--*

**శ్లో॥ కదంబైరర్చయే ద్రాత్రౌ మల్లికా ముభయోస్తదా,**
**దివాశేషాణి పుష్పాణి యథాలాభం ప్రపూజయేత్** 41

తా॥ రాత్రివేళ కడిమి పూలచేతను - ఉభయ సంధ్యలందు మల్లికల చేతను మిగిలిన వానితో పగటికాలమందును పూజించవలెను.

*అథనిషిద్ధాని - మత్స్యసూక్తే-- పిమ్మట నిషిద్ధములైన వానిని గురించి మత్స్యసూక్తమునందు--*

**శ్లో॥ మహాలక్ష్మ్యాస్తు తులసీ ఝింటికా కాంచనం తథా**
**వదూర్వయాయ కేద్దుర్గాం కమలైః కమలాం వహా.** 42

తా॥ మహాలక్ష్మిని తులసి, గోరింట, దేవకాంచనము మరియు గరికతోను పూజింపరాదు.

*శతాతపీయే - శతాతపీయమునందు--*

**శ్లో॥ శివేవివర్జయే త్కుంద మున్మత్తంచ తథాహరేః**
**దేవీనాం చార్క మందారౌ సూర్యస్య తగరం తథా.** 43

తా॥ శివుని మల్లెపూలతోడను - విష్ణువును దత్తూరముతోడను, దేవిని జిల్లేడు మరియు మందారముతోడను, సూర్యుని గ్రంధి తగరముతోడను పూజింపరాదు.

I *మందారారౌ ఇతి నిషేధో దుర్గే తరదేవీ పరమిత్యాచార చింతామణౌ.*

II *వా॥ అత్ర దుర్గేతర దేవ్యః సతీసావిత్ర్యాదయః వకులశ్చైవ మందారైరితి వక్ష్యమాణా సితాపూజన ప్రకరణేఽపి.*

తా॥ మందారము, జిల్లేడు దుర్గాదేవికి తప్ప ఇతర దేవతల పూజయందు నిషిద్ధములని ఆచార చింతామణి చెప్పుచున్నది.

ఇచట దుర్గేతర దేవతలనగా సతీసావిత్రి మున్నగువారు. పొగడ మందార పుష్పములు కాలికాదేవి పూజా ప్రకరణము నందును చెప్పబడియున్నవి.

III *చందనం చార్క కుసుమం దద్యాత్ శ్వేతా పరాజితా ఇతి నీలతంత్రే*

*వా॥* చందనము జిల్లేడు పూలు మరియు తెల్లదింటెన సమర్పించవలెనని నీలతంత్రమున చెప్పబడినది.

VI *నక్షత్ర విద్యాయా మర్చన దర్శనాజ్యాచ్చ*
*నక్షత్ర విద్యయందు అర్చనము కనిపించుచున్నది.*

V *వకులైశ్చైవ మందారైరితి మహాకాల సంహితాయామ్*
*పొగడ మరియు మందారమును గురించి మహాకాల సంహితయందు--*

IV *అసితా పూజాయాం దర్శనాచ్చ--*
*అసితా పూజయందును కనిపించుచున్నది.*

*దేవీ పురాణే -- దేవీ పురాణమునందు--*

**శ్లో॥ ముకులైర్నార్చయేద్దేవీ మపక్వం ననివేదయేత్**
**ఫలంచ కృమివిద్ధంచ - కాలాపక్వ మపిత్యజేత్.** 44

తా॥ దేవిని మొగ్గలతో పూజించరాదు. పక్వముగాని ఫలములు, పురుగులచే కొరుకబడినవి మరియు అకాలమున పక్వమైనవి అనగా ఎండదెబ్బకు మొదలైన వాని కనుట. అటువంటివి నివేదించరాదు.

**శ్లో॥ ఫలం క్వథితం విద్ధంచ, యత్నాత్ పక్వ మపిత్యజేత్**
**కీటకీశాది విద్ధాని, శీర్ణపర్యు షితానిచ. 45**

తా॥ ముక్కినవిగాని ప్రయత్న పూర్వకముగా అనగా ఊదర మొదలైన వానిచే మాగబెట్టినవిగాని నివేదించరాదు. మరియు పురుగులచే వెంట్రుకలచే కొరుకబడినవి, వడలిపోయినవి, పాచినవి--

వా॥ కాలపక్వం - భిన్నకాలపక్వం - అకాల జాత ఫలమిత్యర్థః

తా॥ అకాల పక్వమనగా వయసుగాని కాలమున పండినవి. భిన్న కాలపక్వమనగా ఋతువుకాని ఋతువున పండినవి అని తాత్పర్యము.

పుష్పాధ్యాయే - పుష్పాధ్యాయమునందు--

**శ్లో॥ సర్వైః పుష్పైః సదా పూజ్యా విహితా విహితైరపి**
**కర్తవ్యా సర్వదేవానాం భక్తియోగో౽త్రకారణమ్. 46½**

తా॥ అన్నికాలములందును అన్ని పూవులచేతను అందరు దేవతలను పూజించవచ్చును. పూజకు భక్తియొక్కటే ముఖ్య కారణము.

కించ - మరేమగనా-

**శ్లో॥ దేవీపూజా సదాకార్యా జలజైః స్థల జైరపి**
**నిషిద్ధైర్వి హితైర్వాపి భక్తియోగో౽త్ర కారణమ్. 47½**

ఇతి రాఘవ భట్టః

తా॥ నీటియందు పుట్టిన పూలుగాని నేలయందు పుట్టిన పూలుగాని విహితములైనవిగాని నిషిద్ధములైనవిగాని వానితో నిర్విమర్శనముగా దేవిని ఎల్లప్పుడు పూజింపవచ్చును. భక్తియొక్కటియే పూజకు ముఖ్యమని రాఘవభట్టు మతము.

**ఇతి శ్రీ పుష్పచింతామణౌ తృతీయ ప్రకాశః**

ఇట్లు శ్రీ పుష్ప చింతామణి యందు తృతీయ ప్రకాశము సమాప్తము.

# అథ చతుర్థ ప్రకాశః

*అథ భగవత్యాః సింహాసన విద్యాయాః తత్రోక్త పుష్ప విధానం లిఖ్యతే.*

తా॥ తరువాత పూజ్యురాలైన సింహాసన విద్యాదేవి తంత్రములో చెప్పబడిన పుష్ప విధానము వ్రాయబడుచున్నది.

తత్రాదౌ పశ్చిమామ్నాయే – తథా చోక్తమ్ –
అందు మొదట పశ్చిమామ్నాయమున ఇట్లు చెప్పబడినది.

మంథాన భైరవే – మేదినీ కూర్మ ప్రస్తారే ––
మంథాన భైరవమున మేదినీ కూర్మ ప్రస్తారమునందు–

శ్రీ భైరవ ఉవాచ – భైరవుడిట్లు చెప్పెను.

**శ్లో॥ అథాతః సంప్రవక్ష్యామి ద్రవ్యాణాం నిర్ణయం స్ఫుటమ్**
**పుష్పాణాంచ సురేశాని – క్రమ సంభార లక్షణమ్** 1

తా॥ ఇక నిపుడు దేవిని పూజించవలసిన క్రమము మరియు అవసరమైన పుష్పములను, ద్రవ్యములను స్పష్టముగా చెప్పుచున్నాను.

**శ్లో॥ జాతీవ పాటలీయూధీ చంపకైః శ్వేత ఉత్పలైః**
**కేతకీ హేమజాతీచ – ముద్గరైః శతపత్రకైః** 2

**శ్లో॥ నీలోత్పలైః తథా బాణీ కరవీరైః కదంబకైః**
**బంధూక పద్మకుందా ఖ్యైః శాలి పుష్పైశ్చ పాటలైః** 3

**శ్లో॥ కుసుంభైః కింశుకైః పుష్పైః పున్నాగైర్నాగకేసరైః**
**వకులై స్తగరైశ్చా న్యైర్వ చకుందాఖ్య సంభవైః** 4

**శ్లో॥ కాశసర్జో ధ్భవైర్దేవి త్రిసంధ్యైః – కర్ణికారకైః**
**రక్తోత్పలైర్మ హాపుష్పై స్తథా న్యైశ్చారుగంధిభిః** 5

తా॥ ఓ దేవీ! మల్లె, కలిగొట్టు, అడవిమల్లె, సంపెంగ, తెల్లతామర, మొగిలి, బంగారు మల్లె, ముద్గరము (గడ్డిపూలు), పద్మము, నల్లకలువ, నల్లగోరింట, గన్నేరు, కదంబము, దాసాని, తామర, పెద్దమల్లె, శాలి, వరిసెన్ను, కలిగొట్టు, కుసుమ, మోదుగు, పున్నాగ, నాగకేసర, పొగడ, గ్రంధితగరము, వచ, వస, కుందము, రెల్లు,

దేవదారు, మధ్యాహ్నపు మల్లె, రేల, ఎర్రతామర, మహాపుష్పము మొదలైన పరిమళము గలవి పూజకు తగినవి.

**శ్లో॥ భుక్తి ముక్తి ప్రదా జాతీ చంపకై స్తంభనే హితమ్**
**ఉచ్చాటే కేతకీ యూధీ శ్వేత ముత్పల మాయుధమ్.** 6

తా॥ ఓదేవీ! జాజిపూవు భుక్తి ముక్తినిచ్చును. చంపకము స్తంభనమునకు, మొగిలి, మొల్ల, తెల్లకలువ ఉచ్చాటనకు ఆయుధముగా పనికి వచ్చును.

**శ్లో॥ లాభార్థే హేమజాతీచ - బాణీచ బలవర్ధనీ**
**శ్వేతపాటలి కాదేవి - దదాతి చసుమహద్యశః** 7

తా॥ బంగారుమల్లె లాభము, నల్లగోరింట బలవర్ధనము నిచ్చును. తెల్ల కలిగొట్టు గొప్పదైన కీర్తిని ఇచ్చును.

**శ్లో॥ శాంతి పుష్టి కరంపద్మం - శతపత్రం సుపుత్రదమ్**
**బంధూకం వశ్యదం ప్రోక్తం - తథాకర రక్తాశ్వ మారకమ్.** 8

తా॥ పద్మము శాంతిని పుష్టిని, కమలము సుపుత్రులను, దాసాని మరియు రక్తగన్నేరు వశీకరణ మిచ్చునని చెప్పబడినవి.

**శ్లో॥ సౌభాగ్యం శాలి పుష్పైశ్చ - ముద్గరం సుఖదాయకమ్.**
**కదంబం వకులం కుందం వచకుందో౽ ఘనాశనః** 9

తా॥ శాలి (వరివెన్ను) సౌభాగ్యమును, ముద్గరము సుఖమును, కదిమి, పొగడ మొల్ల, వస, కుందము అను పూవులు పాపనాశము జేయును.

**శ్లో॥ కుసుంభకేం శుకే దేవి వశ్యతా కృష్టి కారకే**
**మహాలక్ష్మీ ప్రదే పుష్పే - పున్నాగం నాగకేసరమ్.** 10

తా॥ ఓ దేవీ! కుసుమ వశీకరణము, మోదుగ ఆకర్షణము నిచ్చును. పొన్న, నాగకేసరములు మహాలక్ష్మీ ప్రదములు.

**శ్లో॥ రక్తముత్పలకం వశ్యే - నీల కృష్ణంచ మారణే,**
**త్రిసంధ్యా సంభవైః పుష్పైః శత్రూణాం చ భయావహమ్.** 11

తా॥ ఓ దేవీ! ఎర్రకలువ వశీకరణమునందు, నీలమైన, నల్లనైన కలువలు మారణమందు, త్రిసంధ్యా (మందార) పుష్పము శత్రువునకు భయము కలిగించుటందుపయోగింపనగును.

**శ్లో॥ దమనం తులసీభద్రే సర్వపాప క్షయంకరమ్**
**సింధూరీ వశ్య కృత్ ప్రోక్తా సదా కర్షణ మారకా.** 12

తా॥ ఓ భద్రా! దమనము తులసి సమస్తమైన పాపములను నశింప జేయును. సింధూరి (అరెపూవు) వశ్యము, ఆకర్షణము మరియు మారణముల కెల్లప్పు డుపయోగించవచ్చును.

శ్లో॥ త్రిసంధ్యా సంభవైః పుష్పైః క్రమంయోఽభ్యర్చయేత్సదా
తస్య విఘ్నా నజాయేత సత్యమే తన్న సంశయః 13

తా॥ త్రిసంధ్యా పుష్పములతో ఎవరు క్రమపద్ధతితో నెల్లప్పుడు పూజించునో అట్టివానికి విఘ్నములు కలుగవు. ఇది సత్యము. ఇందుకు సంశయము లేదు.

అథనిషిద్ధాని – తథా – ఇక నిషిద్ధములను గురించి – మరియు

శ్లో॥ బిల్వ పత్రైర్మ హాహానిః పుత్రశోక కులక్షయమ్
మారుతం మృత్యుదం భద్రే శోక సంతాపకారకమ్ 14

తా॥ ఓ దేవీ! బిల్వపత్రముతో పూజించిన మహా హాని, పుత్రనాశము మరియు కుల క్షయము కలుగును. మారుత పుష్పము మృత్యువును మరియు శోకసంతాపముల నిచ్చునదిగా నున్నది.

శ్లో॥ ఉన్మత్తేన కులోత్సాదం శర్వరీచ శ్రియోఽపహా
మలినందుఃఖదం ప్రోక్తం కృమియుక్తం మహద్భయం 15

తా॥ ఉమ్మెత్తతో పూజించిన కులక్షయము, పసుపు పువ్వు లక్ష్మిని హరించును. మలిన పుష్పములతో పూజించిన దుఃఖమునిచ్చును. పురుగులతో కూడినవి గొప్ప భయమును కలిగించును.

శ్లో॥ శంకితాకేశ సంయుక్తం – బంధు హానిం కరోతి తత్
తస్మాద్దేవి ప్రయత్నేన – శుభైః పుష్పైః ప్రపూజయేత్ 16

తా॥ కేశములతో కూడినవి, సంశయము కలిగి నపుడట్టి వానితో పూజించిన బంధుహాని కలుగును. కావున ఓ దేవీ! ప్రయత్నపూర్వకముగా శ్రేష్ఠమైన పూవులతోనే పూజించవలెను.

అథోత్తరామ్నాయస్య మహాకాల సంహితాయామ్ –
తదుపరి ఉత్తరామ్నాయము యొక్క మహాకాల సంహితయందు--

శ్లో॥ శిరీషైః కర్ణికారైశ్చ చంపకైః కోవిదారకైః
వకులై శ్చైవ మందారైః కుందపుష్పైః కురంటకైః 17

శ్లో॥ లతాభిర్వృక్ష వృక్షస్య మృదు దూర్వాంకురైరపి
కాంచనా రైర శోకైశ్చ – పున్నాగైః కేతకీ దళైః 18

శ్లో॥ శేఫాలికాభి ర్యూథీభిర్జాతీభిర్మల్లికైరపి
శతపత్రైర్మల్లి కాభిరమ్లా నైర్బంధు జీవకైః 19

శ్లో॥ ఝింటీ భిశ్చ జపాపుష్పైః - కరవీరైశ్చ కిం శుకైః
పారిజాతైః పాటలైశ్చ పద్మైర్నీ లోత్పలైరపి 20

శ్లో॥ మాధవీ భిర్మరు వకైర పరాజిత యా అపి
అశనైశ్చ కదంబైశ్చ ద్రోణ పుష్పైః సకేసరైః 21

శ్లో॥ అర్చయేత్ కుసుమై రేతైర్దేవీం సాధక సత్తమః

తా॥ సాధకశ్రేష్ఠులు దేవిని దిరిసెన - కొండగోగు - సంపెంగ - కాంచన - పొగడ - మందారము - మొల్ల - గోరంట - బ్రహ్మవృక్షపు తీగలు - లేతగరిక - దేవకాంచనము - అశోకము - పొన్నలు మొగలి రేకులు-వావిలి-అడవి మొల్ల-మల్లె-దవనము-తామర -గోరంట, దాసాని, గన్నేరు, మోదుగు, పారిజాతము, పాటల, తామర, నల్లకలువ, పూలగురివెంద, మరువకము-అపరాజిత-అశనము-పచ్చనిమద్ది-కడిమి, తుమ్మి అను ఈ కేసరములతో కూడిన ఈ పుష్పములతో పూజించవలెను.

తధా - మరియు అటులే -

శ్లో॥ బిల్వపత్రం యథా ప్రీతి కరం దేవ్యా వరాననే 22
నతథాన్యత్ కించిదస్తి పుష్పేషు ప్రీతి కారకమ్

శ్లో॥ అ తోయత్నేన దాతవ్యం బిల్వపత్రంత్రిపత్రయుక్ 23

తా॥ ఓ వరాననా! దేవికి మారేడు దళమెంత ప్రీతికరమైనదో అంతటిది పుష్పము లందేదియును లేదు. అందువలన ప్రయత్నించి మూడు ఆకులుగల బిల్వదళములను దేవికి సమర్పించవలెను.

అధనైమిత్తికే తథా - ఇకనై మిత్తిక కర్మలందు -

నైమిత్తిక మనగా కాలవిశేషము మరియు కామ్య విశేషముతో చేయబడునవని భావము - ఇంతవరకు పైన చెప్పినవన్నీ నిత్యకర్మలు - అనగా విధిగా చేయవలసినవి.

శ్లో॥ ప్రాచుర్యం వకులా నాంహి - వైశాఖీ మాసికారయేత్.
నాగకేసర పుష్పాణాం జ్యేష్ఠ అధిక్యమాచరేత్ 24

శ్లో॥ ఆషాఢేతు ప్రకర్తవ్యః కరవీరస్య సంచయః
చంపకోత్పల పద్మానాం భూ యస్త్వం నభసేష్యతే 25

శ్లో॥ బాహుల్యం లోధ్ర పుష్పస్య మాసి భాద్ర పదే చరేత్
భూయిష్ఠ ధావిధా తస్యా బంధూ కస్యా శ్వినే తథా 26

శ్లో॥ అగస్త్య కుసుమా వాంహి భూరితా కార్తికే చరేత్
అధిక్యం బిల్వపత్రాణాం మార్గ శీర్షే సమాచరేత్ 27

శ్లో॥ పౌష్యే దూర్వాం కురాణాంహి - సందోహో ఒతిఫలప్రదః
కుందస్తోమో మాఘ మాసి-సర్వకల్యాణ కారకః 28

శ్లో॥ ఫాల్గునే మాధవీ పుష్పం సర్వసిద్ధి విధాయకమ్
చైత్రేఒశోకస్య కలికా కలిదోష వినాశినీ 29

తా॥ వైశాఖమున పొగడ ప్రాచుర్యముగా నుండును. కావున వానితో పూజించ వలెను. జ్యేష్ఠమున నాగకేసర, పుష్పములధికము ఆషాడమున గన్నేరు పూలను సంగ్రహించవలెను. శ్రావణమున పద్మములకంటె సంపెంగలకు ప్రాముఖ్యము. భాద్రపదమున లొద్దుగ నెక్కువగా వినియోగించ వలెను. అశ్వయుజమున దాసాని పుష్పములు మిక్కిలి ముఖ్యమైనవి. కార్తీకము నందు అగిసె యితర పుష్పములకంటె నధికముగా లభించును. కాన వానితో పూజించవలెను. మార్గశిరమున బిల్వములధికముగా లభించును. కాన వానిని నియోగించవలెను. పుష్యమాసము నందు గరిక పొదలు అధికముగా లభించును. వానితో పూజించుట మిక్కిలి ఫలదాయకము మాఘమాసికములందు కుందపుష్పములు ఎక్కువగా లభించును. కావున వానితో పూజించుట కల్యాణ ప్రదము. పాల్గుణమున పూలగురివెందతో పూజించుట సర్వ సిద్ధిప్రదాయకము. చైత్రమాసమున అశోకపు మొగ్గల పూజ పాపమును నశింప జేయును.

శ్లో॥ మాలతీ యూధికాచైవ దమనం కర్ణికారకమ్,
కురంటకం కురువక మమ్లానం పాటలా తథా 30

శ్లో॥ వన మాలికార్క పుష్పంచ, తథాచైవాతి ముక్తకః
ఏకాదశై తాని సదా కుసుమాని దరాననే 31

శ్లో॥ దే యాని జగదంబాయై నైర్మి మిత్తికార్చనే 31½

తా॥ ఓ సుందరవదనా! తెల్లని సన్నజాజి యూధికా (అడవిగోరింట), దవనం, రేల, పచ్చపూల గోరింట, కురువకం=(ఎర్రగోరింట)-అమ్లానం=గోరింట, పాటలా=కలిగొట్టు, విరజాజి, జిల్లేడు, మాధవి - అను యీ పదునొకండు పుష్పములు జగదంబకు నైమిత్తికార్చనయం దెల్లపుడు సమర్పించ వచ్చును.

అధకామే - తధాచోక్తం=హా హారావ తంత్రే
తదుపరి కామ్యమునకు - హాహారావ తంత్రమున నీ విధముగా చెప్పబడినది.

**శ్లో॥ మాలతీ కుసుమై ర్దేవి వాగీశత్వ ప్రదాయికా** 32

తా॥ ఓదేవీ! మాలతీ (సన్నజాజి) పుష్పముతో పూజించిన వాగీశత్వము (వాగ్సిద్ధి) కలుగును.

**శ్లో॥ వశగాః స్యుర్మహీ పాలా జాతీ పుష్పైర్న సంశయః**
**మేధాస్యు ర్యూధికాభిశ్చ నృపత్వం నాగకేసరైః** 33

తా॥ జాతీ అనగాచమేలీ పూవులు నిస్సంశయముగా రాజవశీకరణము యూధిక మేధాశక్తిని, నాగకేసరములు రాజత్వమును యిచ్చును.

**శ్లో॥ మాధవీభిర్మ హీ లాభో హేమలాభశ్చ చంపకైః**
**అతిముక్తై ర్బుద్ధి వృద్ధిర్మల్లికా భిర్ధి నాగమః** 34

తా॥ పూలగురివెంద భూలాభమును సంపెంగ బంగారమును, బండి గురివెంద బుద్ధి వృద్ధిని, మల్లె ధనాధిక్యతను కలిగించును.

**శ్లో॥ కుందైః కీర్తి మవాప్నోతి-బంధూకైర్బాంధవ ప్రియః**
**జపాపుష్పైణ రిపవః సంశయం యాంతి తక్షణాత్** 35

తా॥ మొల్లపూవు కీర్తిమత్వమును కలిగించును. బంధూకము బాంధవ ప్రియత్వము చేయును. దాసాని పూలతో పూజించిన యెడల ఆ వెంటనే శత్రువులు సంశయా వస్థలో పడుదురు.

**శ్లో॥ పద్మైరాయు రవాప్నోతి - కుముదైః కవితా భవేత్**
**కదం బై ర్వ్యాధి నాశస్స్యా దమ్లానైర్బుద్ధి భాగ్భవేత్** 36

తా॥ పద్మము వలన ఆయుర్వృద్ధి కలుగును కలువ వలన కవిత్వ మబ్బును. కడిమివలన వ్యాధి నాశము, బ్రహ్మ దండివలన బుద్ధి శాలిత్వము సంభవించును.

**శ్లో॥ జయ ప్రాప్తిర్మరువకైర్గజలాభః కురంటకైః,**
**తథాపరాజితా పుష్పై ర్భవేత్ సర్వాంగ సుందరః** 37

తా॥ మరువము వలన విజయప్రాప్తి, పచ్చగోరింట వలన గజలాభము, అపరాజితా పుష్పముల పూజవలన సర్వాంగ సుందరత్వ మబ్బును.

**శ్లో॥ శేఫాలికా ప్రసూనేన పుత్రలాభః ప్రదృశ్యతే,**
**శోకహాని రశోకేన వకులైః కులమాన్యతా** 38

తా॥ వావిలి వలన పుత్రలాభము, అశోకము వలన దుఃఖరాహిత్యము పొగడవలన వంశగౌరవము కలుగును.

**శ్లో॥ దూర్వయాధన ధాన్యాని - శాల్మల్యాశత్రు వక్ష యాః**
**ద్రోణపుష్పైరన్నలాభో వకపుష్పైర్ధ నాగమః 39**

తా॥ గరికవలన ధన ధాన్య సంపద - బూరుగు పూలవలన శత్రుక్షయము, తుమ్మిపూల వలన అన్నప్రాప్తి, పొగడ వలన ధనాఢ్యత ప్రాప్తించును.

**శ్లో॥ రాజ్యలాభశ్చ పున్నాగైః కర్ణికారై ర్భ హూ న్నతిః**
**దీర్ఘా యుష్యం పటో లేన - తగరైః సర్వమాన్యతా 40**

తా॥ పొన్నవలన రాజ్యలాభము, రేల వలన అధికోన్నతి పొట్ల పూవువలన దీర్ఘాయువు గ్రంధి తగరము వలన సర్వమాన్యత ప్రాప్తించును.

**శ్లో॥ పలాశకుసుమై ర్దేవి బహుగో జా వికారకమ్**
**శిరీష పుష్పైః ప్రమదా జయంత్యాచ జయంశ్రియః 41**

తా॥ ఓదేవీ! మోదుగు పూలు అనేకమైన గోవులను మేకలను కలిగించును. దిరిసెన వలన సుందరమైన యువతి, దేవకాంచనము వలన జయము శ్రేయము లభించును.

**శ్లో॥ కరవీరై ర్మంత్రసిద్ధి ర్బిల్వ పత్రైః పరాగతిమ్**
**సాత్వికాం కామనాయాంతు శితపుష్పంప్రశస్యతే 42**

తా॥ గన్నేరు పూలవలన మంత్రసిద్ధి, మారెడు దళము వలన పరమపదము ప్రాప్తించును. సాత్వికమైన కోరికలకు తెల్లని పూవులు ప్రశస్తమైనవి.

**శ్లో॥ ఉచ్చాటనే వశీకారే ప్రీతయే వైరిణాంజయే,**
**గంధపుష్ప విశేషేణ - కర్తవ్యం లోహితం సదా 43**

తా॥ ఉచ్చాటనము - వశీకరణము, ప్రేమ-శత్రుజయము అనువాని కొరకు పరిమళము గల ఎర్రని పుష్పములను పయోగించవలెను.

**శ్లో॥ మోహనే కామినీ లాభే- పీతమేనా భయం మతమ్,**
**కృత్యాభి చారే ద్వేషేచ-మారణే చాసితం ద్వయమ్ 44**

తా॥ మోహనము స్త్రీ వశీకరణము నందు పసుపు పచ్చనివి శ్రేష్ఠమైనవని యభిప్రాయము. అభిచారము-చేతబడి-పగ-మరణము అను వానికొరకు రెండు విధములైన నల్లని పూవులను వాడవలెను.

**భావ చూడామణౌ-భావచూడామణి యందు**

**శ్లో॥ దత్తే చేత్తు జపాపుష్పే పట్టవస్త్ర ఫలం లభేత్**
**బ్రహ్మ హత్యాధికం పాపం క్షణాన్నశ్యతానిశ్చితమ్** 45

తా॥ దాసాని పూలను దానమిచ్చిన దివ్యవస్త్రదానఫలము కలుగును. మరియు బ్రహ్మహత్యాదిపాపములు క్షణములో నశించును. ఇది నిశ్చయము.

**శ్లో॥ అపరాయాస్తు మాహాత్మ్యం యయావక్తుం నశక్యతె**
**శ్వేతాయాద్వి గుణం పుణ్యం దద్యాత్ కృష్ణా పరా జితా** 46

తా॥ దింటెనయొక్క మాహాత్మ్యము నాకు చెప్పనలవిగాదు. అది తెల్లని దానికంటె నల్లనిది రెండింతల పుణ్యము నిచ్చును.

తధా - అట్లే

**శ్లో॥ అపరాకుంద మధ్యేతు కులస్థానం మనోహరమ్**
**హయారి కుసుమే దేవి-స్వయమస్తిసదాశివః** 47

తా॥ ఓ దేవీ! అపరాజితా మరియు కుందములనడుమ మనోహరమైన కులస్థానమున్నది. గన్నేరు పూవులో సదాశివుడు స్వయముగానుండును.

**శ్లో॥ తన్మధ్యే లఘుమాదాయ పుష్పు మధ్యేతు చందనమ్**
**రక్తకుంకుమ రాగంవా - కృత్వాతత్ర శివాత్మకమ్** 48

తా॥ వాని నడుమ అనగా పైని పేర్కొనిన వాని నడుమ పిక్కచెట్టు పూవునుంచి దానినడుమ చందనము, లేదా ఎర్రని కుంకుమతో శివుని ఆవాహన చేసి పూజించవలెను.

**శ్లో॥ యోజయే చ్ఛివ శక్త్యోశ్చ ఐక్యం సంభావయ ద్ధియా**
**క్షణం విచింత్య తత్రైవ సంచింత్యా పరమేశ్వరీ** 49

**శ్లో॥ యజేత దేవ కుండోత్థం ద్రవ్యం పరమదుర్లభమ్.**
**అమృతాధికం జ్ఞేయమే తత్-ద్రవ్యం తుసాధకైః.** 50

తా॥ సాధకుడు తన బుద్ధితో శివశక్తుల నైక్యము జేసి తనబుద్ధితో క్షణకాలము సంభావించి పరమేశ్వరుని సంస్మరించుచు ఆ ద్రవ్యమును హోమకుండమునందు వ్రేల్చవలెను. అది పరమదుర్లభమై అమృతముతో సమానమైనది.

**అధ నిషిద్ధాని మహాకాలసంహితాయామ్ తదుపరి నిషిద్ధములు మహాకాల సంహిత యందు యిట్లు చెప్పబడినవి.**

**శ్లో॥ తులసీఖిర పామార్తైర త్తూరై సింధు వార్తైః**
**అర్కపత్రైర్వా పకైశ్చ నైవదేవీం ప్రపూజయేత్** 51

తా॥ తులసి - ఉత్తరేణి - ఉమ్మెంత - వావిలి - జిల్లేడు - అడ్డసరము వీనితో దేవిని పూజించ కూడదు.

దేవీ మిత్యసితే త్యర్థః- తత్ప్రకరణోక్త త్వాత్ - అధ దక్షిణ కాల్యాః కాలీ తంత్రే - దేవియనగా కాళియని ఆ ప్రకరణమున చెప్పబడినది. మరియు దక్షిణకాళికా దేవికి కాలీ తంత్రమునందు-

**శ్లో॥ నానోపహార వలిభిర్నామ పుష్పై ర్మనోరమైః**
**అపామార్గ దలైః పుష్పైః- తులసీ వర్జితైః శుభైః** 52

పూజనీయా సదాభక్త్యా నృణాం శీఘ్రఫలాప్తయే-

తా॥ శీఘ్రఫలమును కోరువారు నానావిధములైన పుష్పహారములతో దేవిని పూజించవలెనుకాని ఉత్తరేణి, తులసిని మాత్రము దేవీపూజయందు వర్జించవలెను.

తథా - అట్లే-

**శ్లో॥ సుగంధైః శ్వేతతాహి త్యైః కుసుమై రర్చయే చ్ఛు భైః** 53

**శ్లో॥ బిల్వైర్మరువ కాద్యైశ్చ తులసీ వర్జితైః శుభైః**
**ద్రోణపుష్పైర్విశేషేణ వజ్ర పుష్పైణ మిశ్రితైః** 54

తా॥ దేవిపూజకు పరిమళముగల తెల్లని మరియు ఎర్రనివి శుభప్రదములు. మారేడు, మరువము, తుమ్మి మరియు నూవు పూవులతో పూజించవలెను. కాని తులసిని మాత్రము విసర్జించవలెను.

**ముండమాలా తంత్రే- ముండమాలా తంత్రమునందు**

**శ్లో॥ పుష్పాణ్యా పితథా దద్యా ద్రక్త కృష్ణసితానివ**
**శ్వేత పుష్పం జపాపుష్పం కరవీరం తథా ప్రియే** 55

**శ్లో॥ తగరం మాలతీ జాతి సేవంతీ యూధికా తథా**
**దత్తూరా శోక వకులం శ్వేతా కృష్ణా పరాజితా** 56

**శ్లో॥ వకపుష్పం బిల్వపత్రం చంపకం నాగకేసరమ్**
**మల్లికా ఝింటికా కాంచీ రక్తం యత్పురి కీర్తితమ్** 57

తా॥ ఓ ప్రియులారా! పుష్పములందుఎఱుపు, నలుపు, తెలుపు నీలము రంగులు [illegible]యు దాసాని, గన్నేరు, గ్రంధి తగరము [illegible] తి, జాజి, చేమంతి, అడవి

మొల్ల, ఉమ్మెంత అశోకము, పొగడ, తెల్లని మరియు నల్లని దింటెన, పొగడ మారేడు దళము, సంపెంగ నాగకేసరము, మల్లె, ఝింటిక, రక్తకాంతి=ఎర్రకాంచన నారము పూజకు ప్రశస్తములైనవి.

శ్లో॥ అర్కపుష్పం కోకనదం వర్వరంవప్రియం సదా
అష్టమ్యాంచ విశేషేణ-తుష్టా భవతి కాలికా 58

తా॥ ఓ ప్రియురాలా! అష్టమినాడు కాలికాదేవిని జిల్లేడు -ఎర్ర తామర - గగ్గెరపత్తి పూవులతో పూజించిన మిక్కిలి తుష్టురాలగును.

శ్లో॥ పద్మ పుష్పై ణరక్తేన - సంతుష్టా సర్వదేవతా
కృష్ణావాయదివాశుక్లా - కాలికా వరదా భవేత్ 59

తా॥ ఎర్రని తామరతో సర్వదేవతలును సంతృప్తి పొందుదురు. తెల్లని లేదా నల్లని తామరతో పూజించిన యెడల కాలికా దేవి కోరిన వరము లిచ్చును.

శ్లో॥ శ్మశాన దత్తూరేణైవ తుష్టా ధూమావతీ పరా
వన్యపుష్పైశ్చ వివిధై స్తుష్టా భవతి సర్వదా 60

శ్లో॥ అమలక్యాస్తు పత్రేణ - తుష్టా భవతి పార్వతీ 61½

తా॥ ధూమావతీ దేవి శ్మశానములో పూచిన ఉమ్మెంత తోను, అడవిలోని వివిధమైన పూవులతోను పూజించిన మిక్కిలి తుష్టురాలగును. ఉసిరిక పత్రితో పార్వతీదేవి తుష్టురాలగును. శక్తియామలే -శక్తియామలమునందు-

శ్లో॥ సావిత్రీంచ భవానీంచ దుర్గాదేవీం సరస్వతీమ్
యోఽర్చయేత్ తులసీ పత్రైః సర్వకామస్తు సిధ్యతి

తా॥ సావిత్రి, భవాని, దుర్గా, సరస్వతులను తులసీ దళములతో పూజించు వారికి సర్వకామ్యములు సులభముగా సిద్ధించును.

అధనీల సరస్వత్యాః - తథా-దోక్తం నీల తంత్రే మరియు నీలతంత్రము నందు నీలసరస్వతిచేత ఇట్లు చెప్పబడినది.

శ్లో॥ అష్టమ్యాంచ చతుర్దశ్యాం పూజయేచ్చ యథావిధి 62

శ్లో॥ ఆజ్ఞాసిద్ధి మావాప్నోతి జపాపుష్పంచ వకొవరి-
చందనంచార్క కుసుమం దద్యాత్ శ్వేతాపరాజితా 63

తా॥ అష్టమిచతుర్దశీ తిథులందు దాసాని, గగ్గెర, చందనము, జిల్లేడు, తెల్లదింటెన పూలతో యథావిధిగా పూజించిన వారికి ఆజ్ఞాసిద్ధి ప్రాప్తించును.

**శ్లో॥ బంధూక మాలయాతుష్యేత్ తథాభాగ ప్రదానవత్**
**అర్ఘ్యందద్యాత్ ప్రయత్నేన - నిత్యపూజాసు సర్వదా** 64

తా॥ దేవి మంకెన పూలతో పూజించిన యెడల మేకను బలియిచ్చినంత తృప్తిచెందును. దేవికి నిత్యపూజ యందెపుడును అర్ఘ్య మీయవలెను.

మత్స్యసూక్తే-మత్స్య సూక్తమునందు

**శ్లో॥ పుష్పంశ్రేష్ఠం రక్తకోకం - బంధూకం శత పత్రకమ్**
**వర్వర ద్వితీయంచైవ కర్ణికార ద్వయంతథా** 65

తా॥ ఎర్రకలువ, దాసాని-తామర రెండు రకములైన గగ్గెర-మరియు రెండు విధములైన కొండగోగు దేవిపూజకు శ్రేష్ఠమైనవి.

**శ్లో॥ వకమందార చూతాని కరవీరంచ శస్యతే**
**సంధికాత్రి తయంజాతి క్షామపుష్పం జయంతికా** 66

**శ్లో॥ బిల్వపత్రం కురువకం - మునిపుష్పం చకేసరమ్**
**వాసంతీ ద్వితయం చైవ - కాశపుష్పం మరూవకమ్** 67

**శ్లో॥ దమనంచ లవంగంచ - యూథీశేఫా లికా తథా**
**సుగంధి శ్వేత తాహి త్రైః కుసుమైర ర్చయే త్కులైః** 68

తా॥ పొగడ-మందార-మామిడి-గన్నేరు-త్రిసంధ్య-జాజి-క్షే మః=(నల్లకచోరము)-జయంతి=(దేవకాంచనము) మారెడు దళము-ఎర్రగోరింట, అవిసె-కేసరి. రెండువిధములైన గురివెంద-రెల్లు. మరువము దవనము- దరువము- లవంగము- అడవి మొల్ల- వావిలి మరియు పరిమళముగల తెల్లని ఎర్రని పూవులతో (కులమును) పూజించ వలెను.

కులైరితి గురుగమ్యమ్ - కులము అనునది గురువుచే ఎరుగ దగినది. అథనిషిద్ధాని త్రిశక్తి రత్నే-పిదపనిషిద్ధములు త్రిశక్తి రత్నము నుండి

**శ్లో॥ తులసీమాలతీ వర్జ్యం - పుష్పం దద్యాత్ప్రసన్నధీః-**

తా॥ ప్రసన్నచిత్తుడైన సాధకుడు దేవికితులసి మాలతీ పుష్పములు వర్జించి యితర పుష్పములతో పూజించవలెను.

కుల చూడామణ్యామపి - కులచూడామణి యను గ్రంథమునందు

**శ్లో॥ వర్జయే న్మాలతీ పుష్పం వర్జయే త్తులసీ దళమ్** 69

తా॥ దేవికి మాలతీపుష్పము-తులసీ దళము వర్జించ వలెనని చెప్పబడినది.

అధోర్ధ్వామ్నాయే-వామకేశ్వర తంత్రే- మరియు - ఊర్ధ్వామ్నాయము - వామకేశ్వరతంత్రము అను గ్రంథములందు-

**శ్లో॥ మందారం పారిజాతాంచ - వశ్య సౌభాగ్య దాయకమ్**
**పీతజాతీ సర్వకామం - విశేషేస్తంభనేహితమ్** 70

తా॥ మందార పారిజాతములు వశీకరణ సౌభాగ్య దాయకములు. పచ్చని జాజి సమస్తమైన కోరికలందును విశేషించి స్తంభనము నందును హితమైనది.

**శ్లో॥ ఖర్జూర పుష్పం జాతీచ - కుందంశ్రీ వృద్ధి దాయకమ్**
**బంధూకం మోక్ష సౌభాగ్యం- జపాచత్రి పురాప్రియా** 71

తా॥ ఖర్జూరపు పూవు - సన్నజాజి - వసంతమల్లె శ్రీవృద్ధి దాయకము. మంకెన మోక్షమును త్రిపురాదేవికి ప్రియమైన దాసాని సౌభాగ్యమును ప్రసాదించును.

**శ్లో॥ ఉత్పలం ధన వృద్ధించ - పద్మం పోష్టికమేవచ**
**పున్నాగం సర్వసంపత్తిం - బభ్రూకం ధనహానికమ్** 72

తా॥ కలువ ధన సమృద్ధిని, పద్మము పుష్టిని, పొన్న సర్వసంపదలను కలుగ జేయును. బభ్రూక పుష్పము ధనహానిని చేయును.

**శ్లో॥ కల్హారోల్లా సవృద్ధించ - కేతకించ విసర్జయేత్**
**ముహూశ్చవిష్ఫలం జ్ఞేయం - మల్లికా దుఃఖ దాయికా** 73

తా॥ కలువ ఉల్లాసమును వృద్ధి పరచును. మొగిలిని విడువవలెను. అది నిష్ఫలము. మల్లె దుఃఖమును కలిగించును.

**శ్లో॥ చంపకః పుత్రకామస్తు త్రిసంధ్యాదుఃఖ మోక్షకా**
**ద్రోణాత్ మోక్ష మవాప్నోతి - సేవంతీ సర్వసిద్ధిదా** 74

తా॥ సంపెంగపుత్రుల నిచ్చును, త్రిసంధ్య దుఃఖములను తొలగించును. తుమ్మి మోక్షమును పొందించును. చామంతి అన్నికోరికలు సిద్ధింప జేయును.

**శ్లో॥ శేఫాలికా జయకరీ కర్ణికా వృద్ధిదాయికా**
**కుముదం ప్రీతిదం చైవ- ధనదంతు సుదర్శనమ్** 75

తా॥ వావిలి జయకారకము. కొండగోగు వృద్ధినిచ్చును. కలువ ప్రీతిని కలిగించును. సుదర్శనము (దూయతీగ) ధనమునిచ్చును.

**శ్లో॥ కురుంటం సిద్ధి సౌభాగ్యం పీలద్రవ్యంతు హానికమ్**
**దమనం సర్వ సంపత్తిః బిల్వపత్రం పరాప్రియమ్** 76

తా॥ గోరింట సిద్ధిని మరియు సౌభాగ్యము నిచ్చును. నల్లదింటెన నల్లవావిలి ద్రవ్యహానిని చేయును. దమనముసర్వసంపద లిచ్చును. మారేడు పరమప్రీతిని గల్గించును.

**శ్లో॥ నిర్గంధో త్కట గంధేతు – వర్జయే చ్చక్ర పూజనే**
**కృష్ణా పరాజితా మృత్యుః పూతమాలీత దైవవ** 77

తా॥ పరిమళములేనివి మరియు ఉగ్రగంధము గలవి చక్రపూజకు పనికిరావు. నల్ల దింటెన మృత్యువును కలిగించును. పూతమాలి గూడ అట్టిదేయగును.

**శ్లో॥ మల్లికానామ సంజ్ఞాయా – దుఃఖదామృత్యుదాసదా**
**అధి వ్యాధి ప్రదా చైవ – కేశయుక్తం చ హానిదమ్** 78

తా॥ మల్లికా అనుపేరు గలది ఎల్లప్పుడును దుఃఖమును మృత్యువును కలుగ జేయును. వెంట్రుకలతో కూడిన పూలు మానసిక వ్యాధులు కలుగ జేయును.

**శ్లో॥ క్రిమియుక్తం మహాభీతి – రాజదండ మహాద్భయమ్**
**ఇత్యేతత్ పుష్పమాహాత్మ్యం జ్ఞాత్వాశ్రీత్రిపురాంయజేత్** 79

తా॥ పురుగులతో కూడినవి గొప్పభీతిని రాజదండమును మరియు మహాభయమును కలిగించును. మరణా శంక భయము – తదన్య – ఈ విధముగా త్రిపురా దేవి పూజయందు వినియోగించు పుష్పఫలము లెరుగ వలెను.

జ్ఞానార్ణవే – జ్ఞానార్ణవ మను గ్రంథమునందు–

**శ్లో॥ జపా పుష్పైర్మ హేశాని పూర్వవత్ పూజయేచ్ఛివామ్**
**మాస మాత్రేణ హంత్యేవ – పాతకం శత జన్మకమ్** 80

తా॥ మొదట చెప్పినట్లు ఎవడు పార్వతిని జపా పుష్పములతో పూజించునో వాడొక నెలలోనే నూరు జన్మల యొక్క పాపములను హతము చేసికొనును.

**శ్లో॥ సౌభాగ్యవాగ్ భవేన్మంత్రీ– త్రిపురాయాః ప్రసాదతః**
**శ్వేత పుష్పై ర్మహేశాని మహ ద్భిః పూజయేన్నరః** 81

తా॥ ఓ ప్రియురాలా! తెల్లని పూవులతో ఒక మాసము మాత్రము పూజించిన నరుడు త్రిపురాదేవి యనుగ్రహము వలన మంత్రి యగును.

**శ్లో॥ నాశయేత్ పాతకం సర్వం త్రింశజ్జన్మ భవం ప్రియే**
**మాసమాత్రేణ సకలం మోక్షం తస్యకరే స్థితమ్** 82

తా॥ ఓ ప్రియురాలా! అతడు అనగా తెల్లని పూలతో దేవిని పూజించువానికి మాసమాత్రమున ముప్పది జన్మముల పాపములు మొత్తము నశించి మోక్షమతనికి హస్తగతమై యుండును.

శ్లో॥ బంధూక కుసుమం దేవి మాసమాత్రం ప్రపూజయేత్
త్రిలోకం వశగంతస్య సర్వపాపం దహేత్ బుధః 83

తా॥ ఒకనెలదినముల మాత్రము దేవిని మంకెనపూలతో పూజించినపండితునికి సర్వ పాపములు దహించి పోవును. మూడు లోకము లతని వశమగును.

శ్లో॥ బిల్వ పత్రైశ్చ జలజైః - పత్ర్యైశ్చ పరిపూజయేత్
పూర్వవత్ పరమేశాని - మాసమాత్రం ప్రసన్నధీః 84

తా॥ పైని చెప్పినట్లు పార్వతిని మాసమాత్రము మారేడు దళములతో తామరలతో ప్రసన్న బుద్ధితో పూజించవలెను.

శ్లో॥ సమృద్ధిమాన్ భవేన్మంత్రీ - సర్వపాపం హరేత్సదా
మల్లికా మాలతీ జాతి - జాతీకుందైశ్చ శతపత్రైః 85

తా॥ అట్లు పూజించువాడు సర్వపాపములు హరింపబడి, సంవృద్ధి గలవాడై మంత్రియగును. మరియు మల్లె, మాలతి - జాజి - కుందము - తామర మరియు

శ్లో॥ శ్వేతోత్పల సుశీతైశ్చ - పూజయేత్ మాసమాత్రతః
కులాచార క్రమేణైవ - పాతకం శతజన్మజమ్ 86

తా॥ తెల్లకలువతో కులాచార ప్రకారము నెలదినములు పూజించినవాడు నూరు జన్మముల పాపములు తొలగించుకొనిన వాడగును.

శ్లో॥ బ్రహ్మహత్యాది జనితం నాశయేన్నాత్ర సంశయః
ముక్తస్య కరిదేవి వాచాతీవ సమోభవేత్ 87

తా॥ ఓ దేవీ! అతనికి బ్రహ్మ హత్య వలన గలిగిన పాపము గూడ నశించును. ఇందుకుసంశయములేదు. అతడు వాక్కున బృహస్పతి వంటి వాడగును.

శ్లో॥ అగస్త్య ప్రాణ బంధూక-జపారక్తోత్పలైః ప్రియే-
పూర్వక్రమేణ సంపూజ్య - మాసమేకం ప్రసన్నధీః 88

తా॥ ప్రియురాలా! ప్రసన్న చిత్తముతో పైన చెప్పిన విధమున అవిసె - జీవకము - మంకెన - దాసాని - ఎర్రకలువలతో ఒకనెల పూజించినవాడు -

శ్లో॥ పాతకం నాశయేన్మంత్రీ సాక్షాత్కామ సమోభవేత్
చంపకైర్పాటలై ర్దేవి - వకులైర్నాగ కేసరైః 89

తా॥ పాతకము నశించి సాక్షాత్తుగా మన్మథునితో సమానుడగును. మరియు సంపెంగ - దాసాని - పొగడ - పొన్నగాకేసరములు మరియు -

శ్లో॥ వకులైస్సింధు వారైశ్చ - పూజయేత్ పూర్వ వత్ర్కమాత్
సౌభాగ్యమతులం తస్య - మాసమాత్రేణ జాయతే 90

శ్లో॥ పాపం వినాశయే ద్దేవి యదిజన్మసహస్రకమ్ 90½

తా॥ పొగడ - వావిలితో మొదట చెప్పిన రీతిని పూజించిన వానికి మాసమాత్రమున తులలేని సంపదలు కలుగును. మరియు వేయి జన్మముల పాపములు నశించును.

అథనిషిద్ధాని - తత్రైవ - పిదప నిషిద్ధములు - దానియందే యిటుల చెప్పబడినవి.

శ్లో॥ పుష్పైః పర్యుషితైర్దేవి నార్చయేత్ స్వర్ణకైరపి
నిర్మాల్య భూతైః కుసుమైః రుచ్ఛిష్టైః పరమేశ్వరి 91

తా॥ దేవిని భూమిపై రాలినవి. ఉచ్ఛిష్టమైనవి- క్రిందటి దినమున తెంచినవి పూజలో నివేదించి తీసివేసినవి యగు పూలతో పూజించరాదు.

*వారాహీ తంత్రే - వారాహీ తంత్రమునందు-*

శ్లో॥ పలాశకాశ కుసుమై రర్చనం దూరత స్త్యజేత్ 92

తా॥ మోదుగు- రెల్లుపూలతో పూజించుట దూరముగా విడువవలెను.

శ్లో॥ ధాత్రీతమాల జైః పత్రై స్తులసీ ద్వితయైస్తథా
పూజదాత్ పాతకీ వస్యా దింద్రస్యాపి హరేచ్ఛ్రియమ్ 93

తా॥ ఉసిరిక- తమాలము - తాంబూలపత్రము - రెండు విధములైన తులసి - వీనిపత్రములతో దేవిని పూజించిన పాపి యింద్రుడైనను సంపదలన్నియు కోల్పోవును.

శ్లో॥ త్రిపురా పూజనే వర్జ్యా తులసీ సర్వదా బుధైః
తులసీ ఘ్రాణ మాత్రేణ - క్రుద్ధా భవతి సుందరీ। 94

తా॥ పండితు లెల్లప్పుడును త్రిపురాదేవి పూజయందు తులసిని వర్జించవలెను. తులసి వాసన తాకిన మాత్రమున త్రిపురాదేవి క్రుద్ధురాలగును.

కోలాలపీయే - కోలాలవీయమునందు -

**శ్లో॥ భైరవీ - సుందరీతారా - బ్రహ్మ - విష్ణు - వివస్వతామ్**
**తులసీ వర్జితా పూజా సాపూజా ఽ విఫలాభవేత్** 95

తా॥ భైరవి-సుందరి-తారాదేవి-బ్రహ్మ-విష్ణువు-సూర్యుడు వీరి పూజయందు తులసి నుపయోగించిన అది ఫలప్రద మగును.

అత్రభైరవీ - సుందరీ - తారా ప్రసంగే బ్రహ్మవిష్ణు వివస్వతాం పూజా తులసీ వర్జితా అవిఫల సఫలే త్యర్థః - నతుకేవల బ్రహ్మవిష్ణు వివస్వదాది పూజనే తంత్ర సారకార స్వరసోఽప్యేవమ్- తులసీ నిషేధస్తు దివ్యవీర పరామితి తారాభక్తి సుధార్ణవే - తచ్చింత్యమ్ దివ్య వీరయోగేవ నిషిద్ధ ప్రతిపాదకవచనా భావాత్.

తా॥ఇచట భైరవీ - సుందరీ - తారా ప్రసంగమున బ్రహ్మ విష్ణు వివస్వతుల పూజయందు తులసిని వర్జించిన అవి ఫలమగు ననగా పూజ ఫలించునని యర్థము. కేవలము బ్రహ్మ విష్ణు వివస్వాది పూజయందే కాదు. యే దేవత పూజయందును తులసి నిషేధింప రాదనియే తంత్ర సర్వస్వ కారుని మతము. తారాభక్తి సుధార్ణవ మను గ్రంథమున దివ్యవీర పరులకు దేవీ అర్చన యందు తులసి నిషేధింప బడినది. అది ఆలోచింపదగినది. దివ్య వీరులకు నిషిద్ధ ప్రతిపాదకమైన మాటలేదుగా. అనగా ఏ దేవీ దేవతల పూజయందును తులసికి నిషేధము లేదనియే ఈ గ్రంథకారుని యభిప్రాయము.

**ఇతిపుష్పచింతామణౌ చతుర్థప్రకాశః**

ఇట్లు పుష్పచింతామణి చతుర్థప్రకాశము ముగిసెను.

# ఉద్ధరణ గ్రంథములు

1. ఆచారచింతామణి
2. ఉత్తరామ్నాయము
3. ఊర్ధ్వామ్నాయము
4. కార్తీక మాహాత్మ్యము
5. కాలికా పురాణము
6. కాలీతంత్రము
7. కులచూడామణి
8. కౌలావలీయము
9. గౌతమీయము
10. జ్ఞానామృతము
11. త్రిశక్తిరత్నము
12. దేవీతంత్రము
13. దేవీపురాణము
14. నీలతంత్రము
15. నృసింహపురాణము
16. పశ్చిమామ్నాయము
17. పుష్పాధ్యాయము
18. పుష్పమాల
19. భక్తి సుధార్ణవము
20. భవిష్య పురాణము
21. భావచూడామణి
22. మంధాన భైరవము (ఈభైరవకవిది మంధిన కావచ్చును)
23. మత్స్యసూక్తి
24. మహాకాల సంహిత
25. మహాభారతము
26. ముండకోపనిషత్తు
27. యామల తంత్రము
28. రాక్షసీ శపధము
29. లింగపురాణము
30. వామకేశ్వర తంత్రము
31. వామన పురాణము
32. శక్తియా మిలము
33. శాతాతపీయము
34. శివధర్మము
35. శివపురాణము
36. శివరహస్యము
37. శివాగమము
38. సింహాసనవిద్య
39. హాహారావ తంత్రము

★ ★ ★

# పుష్పవాచకాలు

అటరూషము = అడ్డసరము
అతిముక్తము = బండి గిరివింద
అపరాజితము = విష్ణుకాంత
అపామార్గము = ఉత్తరేణు
అమలకము = ఉసిరి
అర్కము = జిల్లేడు
అశోకము = అశోకము
అశ్వకర్ణము = మద్ది
అక్ష = రుద్రాక్ష చెట్టు-తానికాయచెట్టు
ఉత్పలము = కలువ
ఉదుంబరము = మేడి
ఉన్మత్తము = ఉమ్మెంత
[illegible]గము = వట్టివేరు
[illegible]పుష్ప = అవిసె
[illegible]ంటకారిక = వాకుడు చెట్టు
కపోరము = కర్పూరబెండ
కదంబము = కడిమి
కనకము = ఉమ్మెంత
కపిత్థము = వెలగ
కరంజము = కానుగ
కరవీరము = గన్నేరు
కర్పూరము = కారువసువు - గంధకపోరము - కర్పూరము
కర్ణికారము = కొండగోగు
కాంచనారము = ఎఱ్రదేవకాంచనము
కాంచి = గురివింద తీగె
కాలతులసి = నల్లతులసి
కాష్ఠపాటల = తెల్లకలిగొట్టు
కింకిరాతము = కస్తూరితుమ్మ, ఎఱ్ర గోరింట
కింశుకము = మోదుగు
కుంకుమము = కుంకుమ
కుందము = మొల్ల
కుంభి = తెగడ-కొంకణదేశపు పుష్పవృక్ష విశేషము
కుబ్జము = గొబ్బింగి
కుసుంభము = కుసుమపూవు
కుముదము = కలువ
కేతకి = మొగిలి
కోకనదము = ఎఱ్రకలువ
కోకిలాక్షము = గొలిమిడిచెట్టు
కోవిదారము = ఎఱ్రదేవకాంచనము
ఖదిరము = చండ్ర
గంగాపత్రి = గంగాపతియను తృణవిశేషము
గంధము = చందనము
గిరికర్ణిక = కొండగోగు
చంపకము = సంపెంగ
చోలకము = వెదురుబోడు -
జంబువు = నేరేడు
జయ = జయ మనెడి వృక్ష విశేషము, దాసాని
జయంతి = సోమిందచెట్టు
జాతి = జాజి
జ్యోత్స్నికము = పొట్ల-వెన్నెలతీగ
ఝింటిక = తెల్లగోరింట
టిరీటము = మద్ది
డింభకము = శ్యోనావృక్షము
తగరము = గ్రంథితగరము
తమాలము = కానుగు, చీకటిచెట్టు
తిలకము = బొట్టుగు
త్రి సంధ్య = మూడు దొంతుల మందార
ధత్తూరము = ఉమ్మెంత
దమనము = దవనము
దర్భ = రెల్లు

దూర్వ = గరిక
దేవపత్రి = స్రుక్కయనే గ్రంధ
ద్రోణము = తుమ్మి
ధాతకి = ఆరె
నంద్యావర్తము = గ్రంధి తగరము అనెడి పుష్పవృక్షము
నాగకేసరము = నాగకేసరములు
నింబ = నిమ్మ
నీలోత్పలము = నల్లకలువ
పర్ణి = ముయ్యాకుపొన్న
పటోల = పొట్ల
పాటలము = దాసాని
పావంతి = పచ్చగుంట గలగర
పాలి = బలాలతా
పీతాష్టుక = పచ్చగోరింట
పున్నాగము = సురపొన్న
ఫలిని = గోరింట, శ్లేనాక వృక్షము
ప్రోషితము = ప్రేంఖణము - వర్షకాలపువల్లి
బంధూకము = మంకెన
బభ్రుము = రాస్న-చంచలికూర
బాణము = గోరింట, పెంపలి, ముంజగడ్డి
బిల్వము = మారెడు
బుకము = పొగడ
బృహతి = వాకుడు
భండి = మంజిష్ఠ, దిరిశన
భండిక = దిరిశన
భృంగరాజము = గుంటగలగర
భవము = తీగెనిమ్మ.
బ్రహ్మవృక్షము = మోదుగచెట్టు
మందారము = దాసానిపూవు
మల్లిక = మల్లె
మరువకము = మరువము
మరువము = దవనమువంటి పరిమళతృణ విశేషము
మరూకము = కచోరము
మాలతి = మాలతితీగె
మారుతము = ఉలిమిడిచెట్టు
ముద్గరము = ముద్గర మనియెడి మల్లితీగ
యూధిక = అడవిమొల్ల
రక్తచందనము = ఎర్రచందనము
రుద్రజడ = గగ్గెరపత్తి
రసాలము = తియ్యమామిడి
లవంగము = లవంగతీగ
లోధ్ర = మద్ది
లోహితము = రక్తచందనం
వాసకము = అడ్డసరము
విచికిలము = మల్లె
విజయము = మల్లెభేదము
వ్యాఘ్ర = కానుగ
శంఖము = చప్పిడితీగ
శమి = జమ్మి
శింశుపము = విరిగి
శిఖిని = నెమలిచెట్టు
శిరీషము = దిరిసెన
శుక్లమందారము = తెల్లమందార
శణపుష్పి = జనుము - దాసాని
శ్యామము తుమ్మెత్త, నీలి
సర్జము = ఏపి, మద్ది
సహకారము = మామిడి
సింధువారము = వావిలి
సింధూరి = వావిలి
సింహాస్యకము = అడ్డసరము
సువర్ణకేతః = బంగారు రంగు మొగిలి
హయారి = పచ్చగన్నేరు

* * *